ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ సోమవారం, 20 మే 2024 సంపుటి: 17 సంచిక: 69 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:52 AM , సూర్యాస్తమయం : 06:40 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

4 దశల్లోనే బీజేపీ 270 సీట్లు దాటింది

కాంగ్రెస్‌కి 40 కూడా రావు

కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ధీమా

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం బీహార్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. తొలి

మిగతా 2లో..

యాదాద్రి భక్తులకు డ్రెస్ కోడ్..

జూన్ 1 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం

తెలంగాణలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులకు ఇప్పుడు డ్రెస్ కోడ్ తప్పనిసరి. నరసింహస్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. వివిధ సేవల్లో పాల్గొనే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులు

మిగతా 2లో..

అంక్షల మధ్య భేటీ

నేడు మధ్యాహ్నం కేబినెట్ భేటీ

నిర్దిష్ట షరతులతో చర్చించడానికి ఈసీ ఆమోదం

తక్షణం అమలు చేయాల్సిన అజెండాపైనే చర్చించాలని ఆమోదం

తెలంగాణ కేబినెట్ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) నిర్దిష్ట షరతులతో చర్చించడానికి ఆమోదం తెలిపింది. తెలంగాణ కేబినెట్ సమావేశంలో అత్యవసర అంశాలను మాత్రమే ప్రస్తావించాలని ఈసీ షరతు విధించింది. తక్షణం అమలు చేయాల్సిన అజెండా అంశాలపైనే మంత్రివర్గ సమావేశంలో దృష్టి సారించాలని స్పష్టం చేసింది.

అదనంగా, లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు రైతు రుణమాఫీ అంశాన్ని వాయిదా వేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో.. నేడు తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. సీఈసీ గ్రీన్‌సిగ్నల్‌తో రేపు మధ్యాహ్నం 3 గంటలకు మంత్రివర్గం సమావేశం జరగనుంది. కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి.. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మధ్యంతర నివేదికపై ఈ భేటీలో చర్చించనున్నారు. నివేదికలోని సిఫారసులు, తదుపరి కార్యాచరణపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది కేబినెట్. అలాగే.. ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై సమీక్షించనుంది. వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపైనా మంత్రివర్గంలో చర్చ జరగనుంది. రాష్ట్ర ఆదాయం పెంచుకునే దిశగా వనరుల సమీకరణ, ఆదాయ పెంపు ప్రత్యామ్నాయాలపై చర్చించే ఛాన్స్ ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే.. జూన్ నుంచి కొత్త విద్యా సంవత్సరం అమలవుతున్న నేపథ్యంలో.. స్కూల్, కాలేజీల ప్రారంభానికి ముందే అవసరమైన సన్నాహక చర్యలపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది కేబినెట్. పాఠ్య పుస్తకాలు, విద్యార్థుల యూనిఫామ్‌ల పంపిణీ తదితర అంశాలపై చర్చించనుంది.

పంజాబ్ పై సన్‌రైజర్స్ విజయం..

రెండో స్థానానికి హైదరాబాద్

ఐపీఎల్ 2024లో భాగంగా.. పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించింది. 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. 214 పరుగుల లక్ష్యాన్ని 19.1 ఓవర్లలోనే పూర్తి చేసింది. హైదరాబాద్ బ్యాటర్లలో అభిషేక్ శర్మ షేక్ ఆడించాడు. 28 బంతుల్లో 66 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్ లో 6 సిక్సులు, 5 ఫోర్లు ఉన్నాయి. ఆ తర్వాత.. క్లాసెన్ (42) పరుగులు చేశాడు. ఆ తర్వాత నితీష్ కుమార్ రెడ్డి (37), రాహుల్ త్రిపాఠి (33) పరుగులతో రాణించారు. షాబాజ్ అహ్మద్ (3), అబ్దుల్ సమద్ (11వి), సన్వీర్ సింగ్ (6) పరుగులు చేసి విజయాన్ని అందించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్ దీప్ సింగ్, హర్షల్ పటేల్ తలో 2 వికెట్లు సంపాదించారు. ఆ తర్వాత.. హర్ ప్రీత్ బ్రార్, శశాంక్ సింగ్ తలో వికెట్ తీశారు.

ముప్పు ముంగిట కడెం ప్రాజెక్ట్..

పాతకథ పునరావృతం కావడం పక్కా

వరద ఉప్పెనలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతోంది కడెం

వరుస సంఘటనలు జరుగుతున్నా మరమ్మత్తులకు నోచుకోలేని వైనం

హైదరాబాద్,మే19:
గత రెండేళ్లుగా నిధుల లేమితో కొట్టామిట్టాడుతూ, మరమ్మత్తులకు నోచుకోలేక వరదల్లో మునుగుతూ తేలుతూ ప్రయాణం సాగించింది కడెం ప్రాజెక్ట్. ఈసారి మాత్రం అలాంటి పరిస్థితులను బలంగా ఎదుర్కుంటానంటోంది. తెలంగాణలో కొత్త ప్రభుత్వం రాకతో సమయానికి నిధులు విడుదలవడంతో పాత కష్టాలకు చెక్ పెట్టి మరమ్మత్తులతో కొత్త హంగులద్దుకుంటోంది కడెం ప్రాజెక్ట్. అయితే మరమ్మత్తు పనులు నత్తనడకన సాగుతున్నాయి. వర్షకాలం ప్రారంభకంటే ముందే మరమత్తులు పూర్తి కాకుంటే మళ్లీ పాతకథ పునరావృతం కావడం పక్కా అన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మరి ఈసారైన జులై టెన్షన్.. కడెం ప్రాజెక్ట్ గట్టెక్కగలుగుతుందా..? తొలి వరద ముప్పును ఈసారి తట్టుకోగలుతుందా. ప్రస్తుత కడెం పరిస్థితేంటి.? కడెం ప్రాజెక్ట్.. నిర్మల్ జిల్లా పెద్దూరు మండలంలో కడెం నదిపై నిర్మితమైన పురాతన ప్రాజెక్ట్. 1949లో 9 గేట్లతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టగా పదేళ్ల పాటు అత్యధిక కాలం నిర్మాణమై.. 1958లో వినియోగం లోకి వచ్చింది. అయితే వినియోగంలోకి వచ్చిన ఏడాదిలోనే డిజైన్ డిశ్చార్జిని మించి వరద ప్రాజెక్ట్ ను ముంచెత్తడటంతో ఉన్న 9 గేట్లకు

మిగతా 2లో..

కడెం ప్రాజెక్ట్‌ను వానకాలం టెన్షన్ వెంటాడుతోంది. జులై మాసం వచ్చిదంటేనే చాలు తొలకరి పలకరించింది మొదలు.. రెండు రోజుల వానలకే నిండుకుండలా మారి ముచ్చటగా మూడో వర్షానికి వరద ఉప్పెనలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతోంది కడెం. వరుసగా రెండేళ్లు వరద కష్టాలను ఎదుర్కొన్న కడెం ముచ్చటగా మూడవసారి వరదలను తట్టుకునేందుకు సిద్ధమవుతోంది.

దేశంలో నేడు ఐదో దశ పోలింగ్..

సర్వం సిద్ధం చేసిన ఎన్నికల అధికారులు

దేశంలో నేడు లోక్‌సభ ఎన్నికల ఐదవ దశ పోలింగ్ జరుగనుంది. అందుకోసం ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎనిమిది రాష్ట్రాల్లోని 49 స్థానాలకు ఓటింగ్ జరుగనుంది. ఉత్తరప్రదేశ్‌లోని 14, మహారాష్ట్రలోని 13 స్థానాల్లో అత్యధికంగా ఓటింగ్ జరుగుతోంది. ఒడిశాలో 5, బీహార్‌లో 5, జార□ండ్‌లో 3, జమ్మూకశ్మీర్‌లో ఒకటి, లడఖ్‌లో ఒక స్థానానికి పోలింగ్ జరుగుతోంది. కాగా.. ఐదో దశలో పలువురు ప్రముఖ రాజకీయ నేతల భవిష్యత్ ఓటర్ల చేతిలో ఉంది. ఐదో దశంలో పోటీ చేసే

మిగతా 12లో..

ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ క్రాష్

గాలిస్తున్న సహాయక బృందాలు

ఇరాన్ దేశ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ కాన్వాయ్ లోని ఓ హెలికాప్టర్ అనుమానాస్పద స్థితిలో కుప్పకూలినట్లు తెలుస్తోంది. రాజధాని టెహ్రాన్ కు 600 కిలో మీటర్ల దూరంలో ఉన్న తూర్పు అజర్ బైజాన్ ప్రావిన్స్ లోని జోల్ఫా నగరంలో సమీపంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అక్కడి అధికారిక మీడియా వెల్లడించినట్లు సమాచారం. ఆ సమయంలో ఇరాన్ అధ్యక్షుడు రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ తోపాటు కాన్వాయ్ లో ఇంకో రెండు హెలికాప్టర్లు ఉన్నట్లు పేర్కొన్నదని, ఘటనా స్థలికి చేరుకునేందుకు సహాయక బృందాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని, అయితే, ప్రస్తుతం అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ పరిస్థితి ఎలా ఉందనే విషయంపై

మిగతా 2లో..

సోనియా గాంధీ రాయ్‌బరేలిని వదిలేశారు

కొడుకు కోసం ఓట్లు అడుగుతున్నారు
కుటుంబ ఆధారిత పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలి
ప్రధాని నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు

సోనియాగాంధీ టార్గెట్‌గా ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. రాయ్‌బరేలీని వదిలేసి, తన కొడుకు రాహుల్ గాంధీ కోసం సోనియాగాంధీ ఓట్లు అడుగుతున్నారని అన్నారు. కుటుంబ ఆధారిత పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

మిగతా 2లో..

తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షం..

ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం

నగరంలో చెరువులను తలపిస్తున్న రోడ్లు

వికారాబాద్ జిల్లాలో పిడుగుపాటుకు గురై ముగ్గురు మృతి

అండమాన్ ను తాకిన నైరుతి రుతుపవనాలు

తెలంగాణలో భారీ వర్షం కురుస్తోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీగా వర్షం కురుస్తోంది. ఈ క్రమంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. హైదరాబాద్ నగరంలో కూడా భారీగా వర్షం కురుస్తోంది. బేగంపేట, నాంపల్లి, చిలకలగూడ, సికింద్రాబాద్, సుచిత్ర, జీడిమెట్ల, కొంపల్లి, మెహిదీపట్నం, ఉప్పల్, ఎల్బీనగర్ తోపాటు పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. భారీగా వర్షపు నీరు రోడ్లపైకి చేరడంతో పలు జంక్షన్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామైనట్లు సమాచారం. వరద నీరు భారీగా రోడ్లపైకి చేరడంతో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కబెడుతున్నారు. పిడుగుపడి ముగ్గురు మృతిచెందినట్లు తెలుస్తోంది. వికారాబాద్ జిల్లా యాలాల మండల పరిధిలో ముగ్గురు పిడుగుపాటుకు గురై మృత్యువాత పడినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ ఓ చల్లని కబురు చెప్పిన విషయం తెలిసిందే. మే 22న బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని,

మిగతా 2లో..

వడ్లకు రూ.500ల బోనస్ ఇవ్వాల్సిందే

కల్లాల వద్ద రైతుల కష్టాలు సర్కార్ కు పట్టవా?
తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లను ఎందుకు కొనడం లేదు?
బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

కల్లాల వద్ద రైతుల కష్టాలు సర్కార్ కు పట్టవా? అన్ని రకాల వడ్లకు రూ.500ల బోనస్ ఇవ్వాల్సిందే అన్నారు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్. ఇవాళ ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. అందులో.. కాంగ్రెస్

మిగతా 12లో..

నాణ్యతకు తిలోదకాలు..

రెస్టారెంట్లలో అపరిశుభ్రంగా తయారి పదార్థాలు
గడువు ముగిసిన పాలతో వంటకాలు
లక్డీకపూల్ లో వెలుగు చుసిన వైనం

వివిధ రకాల రుచికరమైన వంటలకు హైదరాబాద్ పెట్టింది పేరు. హైదరాబాద్ బిర్యాని గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలాంటి.. ఈ నేపథ్యంలోనే.. ఎన్నో ప్రముఖ వంటశాలలు నగరంలో వెలుస్తున్నాయి. అయితే.. రానురాను వాటిలో నాణ్యత తగ్గిపోవడం శోచనీయం. అయితే.. ఈ క్రమంలోనే.. తెలంగాణ ఫుడ్ సేఫ్టీ విభాగానికి చెందిన టాస్క్‌ఫోర్స్ బృందం శనివారం లక్డీకాపూల్ ప్రాంతంలోని తినుబండారాలను

మిగతా 2లో..

నింగిలోకి మొదటి భారతీయ అంతరిక్ష యాత్రికుడు

అంతరిక్షంలోకి వెళ్లే తొలి తెలుగు వ్యక్తిగా గోపిచంద్ తోటకూర రికార్డు సృష్టించారు. 'బ్లూ ఆరిజిన్' సంస్థ చేపట్టిన 'న్యూ షెపర్డ్' ప్రాజెక్టులో టూరిస్ట్‌గా వెళ్లారు. 1984లో రాకేశ్ శర్మ అంతరిక్షయానం చేసిన విషయం తెలిసిందే. కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్, రాజా చారి, శిరీష బండ్ల వీరంతా భారత మూలాలున్న అమెరికా పౌరులు. భారత తొలి స్పేస్ టూరిస్ట్‌గా తాజాగా గోపీచంద్ చరిత్ర సృష్టించారు. ప్రస్తుతం ఆయన అమెరికాలో ఉంటున్నప్పటికీ.. భారత పాస్‌పోర్టు కలిగి ఉన్నారు. అమెజాన్ వ్యవస్థాపకుడు, బిలియనీర్ జెఫ్ బెజోస్‌కు చెందిన అంతరిక్ష సంస్థే బ్లూ ఆరిజిన్. ఈ కంపెనీ ఇప్పటికే న్యూ షెపర్డ్ మిషన్ పేరిట అంతరిక్ష యాత్రలకు శ్రీకారం చుట్టింది. బ్లూ ఆరిజిన్

మిగతా 12లో..

సంపాదకీయం

రాజకీయాలకూ ఓ హద్దు ఉండాల్సిందే !

జకీయాల్లో అధికారమే అంతిమ లక్ష్యంగా రాజకీయ పార్టీలు అన్నీ పని చేస్తున్నాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. విభిన్నంగా ఎదిగిన బిజెపి కూడా ఇప్పుడు అధికారమే లక్ష్యంగా పనిచేస్తోంది. అన్నా హజారే మద్దతులో అవినీతి వ్యతిరేకతే అంశంగా రాజకీయాల్లో అడుగు పెట్టిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ కూడా తన మూలాలను మరచిపోయారు. అవినీతి కాంగ్రెస్ అంటూ విమర్శించిన కేజ్రీవాల్ ఇప్పుడు అదే కూటమి లో చేరిపోవడమే గాకుండా...ఇండియా కూటమి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. అంతేకాదు లిక్కర్ కేసులో జైలుకు వెళ్లారు. కేజ్రీవాల్ చర్యలను ఇప్పుడు సామాజికవేత్త అన్నాహజారే కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అవినీతికి అంటకాగే వారిని పాలన నుంచి దూరం పెట్టాలని పిలుపు నిచ్చారు. అయినా కేజ్రీవాల్ తన పద్ధతిని మార్చుకోలేదు. తన సిద్ధాంతానికి విరుద్ధంగా అవినీతి పార్టీలతో జతకట్టారు. ఆయన సిఎం కావడానికి ఉపయోగపడ్డ అవినీతి రహిత విధానాలను పక్కన పెట్టారు. మోడీని ఢీకొట్టాలి..ప్రధాని పదవిని చేపట్టాలన్న దుర్మార్గపు ఆలోచనతో అవినీతి ఊబిలో ఇరుక్కుపోయారు. లిక్కర్ కేసులో పీకల్లోతు కూరుకుపోయి..తీహార్ జైలుకు వెళ్లారు. అంతకుముందు ఇడి విచారణను కూడా ధిక్కరించారు. అయితే మోడీ ఎప్పటినుంచో కేజ్రీవాల్‌ను బొక్కలేయడానికి చూస్తున్నారు. ఎక్కడ దొరుకుతారా అని చూస్తున్నారు. ఇక లిక్కర్ కేసులో దొరకడం ఆలస్యం ఇడిని ప్రయోగించి బొక్కలో వేయించారు. ఎన్నికల్లో ఎక్కడా ప్రచారం చేయకుండా పోయిన తరుణంలో సుప్రీం దయతో కేజ్రీవాల్ బయటకు వచ్చారు. జూన్ 1న తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా పూర్వ నేపథ్యం. ఇప్పుడు తాజాగా కొన్ని ఘటనలు చోటుచేసు కున్నాయి. కేజ్రీవాల్ జైలు నుంచి వచ్చాక ..ఓ కామెంట్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇక తాను జూన్1న తిరిగి జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని ప్రకటించారు. దీనిని తాజాగా ఇడి కూడా సుప్రీంలో సవాల్ చేసింది. అయితే ఈ వ్యాఖ్యలను పట్టించుకోబోమని కూడా సుప్రీం తేల్చింది. తాము అన్నీ ఆలోచించే బెయిల్ ఇచ్చామని చెప్పింది. ఇదే విషయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. ఒకప్పుడు గుజరాత్‌లో మంత్రిగా ఉన్న వ్యక్తి మోడీతో కలసి దేశంలో ఇప్పుడు చక్రం తిప్పుతున్నారు. హోంమంత్రిగా ఉన్న అమిత్ షా కేజ్రీవాల్ విషయంలో చేసిన వ్యాఖ్యలను సుప్రీం కూడా తప్పుపట్టేలా వ్యాఖ్యలు చేసింది. అధికారం, పార్టీ బలం చూసుకొని షా అదుపు లేకుండా మాట్లాడడం విస్మయానికి గురిచేస్తోంది. కేంద్రంలో బాధ్యత గల పదవిలో ఉంటూ దేశ ప్రధానికి కుడి భుజంగా పేరున్న అమిత్ షా ఏకంగా సుప్రీం కోర్టు ఆదేశాలు, తీర్పునే ప్రశ్నించే విధంగా మాట్లాడడం పట్ల న్యాయరంగ నిపుణులు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలపై అమిత్ షా అడ్డగోలుగా వ్యాఖ్యలు చేయడం ఆయన అధికార అహానికి నిదర్శనంగా ఉందనే వ్యాఖ్యలూ వెల్లువెత్తుతున్నాయి. మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు వచ్చే నెల ఒకటో తేదీ వరకు పలు రకాల షరతులతో న్యాయమూర్తులు ఈ బెయిల్ మంజూరు చేశారు. అయితే, సుప్రీంకోర్టు కేజీవ్రాల్ ని ప్రత్యేకంగా చూసిందని అమిత్ షా వ్యాఖ్యానించడం ఆశ్చర్యానికి గురిచేసింది. దేశానికి హోంశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న నాయకుడు సుప్రీం ఆదేశాలను తప్పుపట్టే విధంగా మాట్లాడడం సమంజసం కాదనే అభిప్రాయాలు వస్తున్నాయి. ఢిల్లీ మద్యం కేసులో కొన్ని నెలలుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, తెర వెనుక రాజకీయ ఎత్తుగడలు దేశ ప్రజలకు తెలియని విషయం కాదని న్యాయ, రాజకీయ రంగ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల సమయంలో కేజీవ్రాల్‌కు బెయిలు రావడంపై అమిత్ షాకు మింగుడు పడడం లేదనీ, అందుకే ఆయన అసహనాన్ని సుప్రీం కోర్టు తీర్పు పై వెళ్లగక్కుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఆప్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక అమిత్ షా సహనం కోల్పోయి మాట్లాడడం కేవలం అధికార అండతో బెదిరించడమే అనే విమర్శలూ వస్తున్నాయి. రాజకీయ నాయకులు ఇలా కోర్టు అనుమతులు, ఆదేశాలు, తీర్పుల వ్యవహారాల్లో జోక్యం చేసుకొని న్యాయవ్యవస్థను చులకన పరిచే విధంగా మాట్లాడితే సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందనే వాదనలు తెరపైకి వస్తున్నాయి. అయితే ..ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన విషయంలో తామేమీ ప్రత్యేక మినహాయింపు ఇవ్వలేదని సుప్రీంకోర్టు పేర్కొంది. 'ఎవరికీ ఎలాంటి మినహాయింపు ఇవ్వలేదు. ఏది న్యాయసమ్మతమని భావించామో దానిని మేం మా తీర్పులో స్పష్టం చేశాం' అని తెలిపింది. తాత్కాలిక బెయిల్ అంశంలో కేజీవ్రాల్‌కు కోర్టు ప్రత్యేక ట్రీట్‌మెంట్ ఇచ్చిందని దేశంలో పలువురు భావిస్తున్నారంటూ కేంద్ర హోంమంత్రి, బీజేపీ కీలకనేత అమిత్‌షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ విధంగా స్పందించింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో ఈడీ తనను అరెస్టు చేయటాన్ని సవాల్ చేస్తూ కేజీవ్రాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దింపకర్‌దత్తాలతో ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేజీవ్రాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అమిత్‌షా పేరు ప్రస్తావించకుండా ఆయన చేసిన వ్యాఖ్యలను ఉదహరించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. తాము ఆ అంశంలోకి వెళ్లదల్చుకోలేదని చెబుతూనే, ఎవరికీ ఎలాంటి మినహాయింపు ఉండబోదని తెలిపింది. అయితే, తీర్పుపై విమర్శనాత్మక విశ్లేషణను తాము స్వాగతిస్తామని ధర్మాసనం పేర్కొనటం విశేషం. సుప్రీం కేజీవ్రాల్‌కు క్లీన్ చిట్ ఇవ్వలేదు. కేవలం తాత్కాలిక బెయిల్ మాత్రమే ఇచ్చింది. అదికూడా కేసులో ఉన్న మెరిట్స్‌ను పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకుంది. దీనిపై రాజకీయాలు ఎలా ఉన్నా సుప్రీం నిర్ణయాన్ని తప్పుపట్టరాదు. అది అమిత్ షా కావచ్చు..మరెవరైనా కావచ్చు...ఇది గమనించాలి.

సోనియా గాంధీ రాయ్‌బరేలిని వదిలేశారు

మొదటిపేజీ తరువాయి..

సూచించారు. జంషెడ్‌పూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. సోనియా గాంధీ ప్రచారానికి వెళ్లి, తన కొడుకును వారికి అప్పగిస్తున్నానని చెబుతున్నారని, రాయ్‌బరేలీలో ఎక్కువ కాలం పార్టీ తరుపున పనిచేసిన ఒక్క కార్యకర్త కనిపించలేదా..? అని ప్రధాని ప్రశ్నించారు. సోనియా గాంధీ కోవిడ్ తర్వాత ఒక్కసారి కూడా తన నియోజకవర్గాన్ని సందర్శించలేదని, ఇప్పుడు తన కొడుకు కోసం ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. వారు రాయ్‌బరేలీని కుటుంబ ఆస్తిగా భావిస్తున్నారని మండిపడ్డారు. శనివారం రాయ్‌బరేలీలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న సోనియాగాంధీ, తన కుమారుడు(రాహుల్ గాంధీ)ని రాయ్‌బరేలీ ప్రజలకు అప్పగిస్తున్నానని, అతడు మిమ్మల్ని నిరాశపరచడని ఆమె అన్నారు.మరోవైపు రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్న రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ యువరాజు వయనాడ్ నుంచి రాయ్‌బరేలీకి పారిపోయాడని, ఇది తన తల్లి సీటు అని అందరికీ చెబుతూ తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. "8 ఏళ్ల పిల్లాడు చదువుకోవడానికి బడికి వెళ్లినప్పుడు కూడా తన నాన్న చదివిన బడి అయినప్పటికీ ఇది మా నాన్న బడి అని చెప్పడని, కాంగ్రెస్ పార్లమెంట్ స్థానాన్ని తన పూర్వీకుల ఆస్తిగా భావిస్తోంది. జార□ండ్ అలాంటి కుటుంబ ఆధారిత పార్టీల నుంచి రక్షించబడింది"అని ప్రధాని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా 5వ విడతలో ఉత్తర్ ప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీలకు మే 20న ఎన్నికలు జరగబోతున్నాయి. గతంలో కాంగ్రెస్ కంచుకోటలుగా ఉన్న ఈ స్థానాలను మళ్లీ దక్కించుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. 2019 ఎన్నికల్లో అమేథీలో కేంద్రమంత్రి స్మృతీ ఇరానీ చేతిలో ఓడిపోయారు. 2004 నుంచి రాయ్‌బరేలీకి ఎంపీగా ఉన్న సోనియా గాంధీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో ఈ స్థానం నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తున్నారు.

ముప్పు ముంగిట్ట కడెం ప్రాజెక్ట్..

మొదటిపేజీ తరువాయి..

అదనంగా మరో 9 గేట్లు అమర్చాలన్న ఆనాటి నిపుణుల సూచించారు. దీంతో 18 గేట్లతో నిర్మాణం పూర్తి చేసుకుని 1969లో పూర్తిస్థాయిలో సాగుకు అందుబాటులోకి వచ్చింది కడెం ప్రాజెక్ట్. అయితే 2022 లో భారీగా పోటెత్తిన వరదతో ప్రమాదంలో పడింది. జూలై 13

న వచ్చిన వరదలతో ఎక్కడ కొట్టుకు పోతుందో అన్న భయాన్ని కలిగించింది. ప్రాజెక్టు డిశ్చార్జ్ సామర్థ్యం 3 లక్షల క్యూసెక్కులు ఉండగా.. ఏకంగా 6 లక్షల క్యూసెక్కుల వరద ముంచెత్తడంతో ప్రాజెక్ట్ ప్రమాదపు టంచుల్లోకి చేరింది. ప్రకృతి పుణ్యాన ఏదోలా బయటపడింది. అయితే ప్రాజెక్ట్ ను కాపాడాల్సిన అధికారులు చేతులెత్తేయడం.. గత ప్రభుత్వం మరమ్మత్తులకు నిధులు విడుదల చేయకపోవడంతో వరుసగా రెండవ సారి కూడా ప్రమాదంలో పడింది. ఈ నేపథ్యంలో 65 ఏళ్లు దాటిన కడెం ప్రాజెక్టు భద్రమా..? కాదా? అనే అంశంపై అధ్యయనం చేసేందుకు రంగంలోకి దిగింది కేంద్ర డ్యాం సేఫ్టీ నిపుణుల కమిటీ. కడెం ప్రాజెక్టు ప్రధాన స్పిల్ వేను పునర్నిర్మించాలని సూచించింది. డ్యాం 18 వరదగేట్లను, కాలువ పరిస్థితులను, ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో, గేట్ల కౌంటర్ వెయిట్లు, రూఫ్స్, అదనపు స్పిల్‌వే సామర్థ్యం, గేట్ల విడుదల రూపకల్పన, లోడ్ డిశ్చార్జ్ లను క్షుణ్ణంగా పరిశీలించిన కమిటి కొత్త స్పిల్‌వే నిర్మాణం పక్కా చేపట్టాలని సూచించింది. అయితే ప్రభుత్వం మారడం తో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కడెం ప్రాజెక్ట్ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. గత రెండేళ్ల అనుభవాల దృష్ట్యా ప్రాజెక్టు 18 గేట్లను ఏకకాలంలో ఎత్తడానికి వీలుగా 5 గేట్లలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ప్రాజెక్ట్ డెడ్ స్టోరేజ్ కు చేరడంతో వేసవి కాలం సాగు కు క్రాప్ హాలీడే ప్రకటించి మరమ్మత్తులు చేపట్టింది. ప్రాజెక్టు పరివాహక ప్రాంతం అంతా దట్టమైన అడవుల్లో ఉండటంతో.. ఎగువన మూడు ప్రాంతాల్లో రెయిన్ గేజ్ స్టేషన్లు ఏర్పాటు చేసి, వాటిని ప్రాజెక్టు వద్ద ఉన్న స్కాడా కేంద్రానికి అనుసంధానం చేసింది ప్రాజెక్ట్ అదికార యంత్రాంగం. వరద సమాచారం అందుకోగానే గేట్లను ఏకకాలంలో తెరిచేందుకు సిద్ధంగా 18 గేట్ల మరమ్మత్తులను వేగవంతం చేసింది. అయితే కడెం ప్రాజెక్ట్ కు అదిపెద్ద సమస్య విద్యుత్ వ్యవస్థ. కడెం ప్రాజెక్టు నిర్మించి 60 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఆనాటీ విద్యుత్ వ్యవస్థతోనే నెట్టుకొస్తోంది ప్రాజెక్ట్ యంత్రాంగం. గతంలో వైరింగ్ వ్యవస్థ పని చేయక పలుమార్లు గేట్లు ఎత్తలేని పరిస్థితి నెలకొంది. బ్రిటిష్ కాలం నాటి వైరింగ్, ప్యానెల్ బోర్డ్స్, లైటింగ్ వ్యవస్థలతో తరచూ ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రాజెక్ట్ సిబ్బంది చెపుతోంది. వాటి స్థానాల్లో కొత్త వైరింగ్, ప్యానెల్ బోర్డ్స్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు సిబ్బంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 18 వరద గేట్లు ఉండగా, వీటిని అపరేట్ చేసేందుకు 450 కిలోవాట్ సామర్థ్యం ఉన్న ట్రాన్స్ఫార్మర్ కావాలి.. కానీ ప్రాజెక్ట్ కి 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్ మాత్రమే ఉండటం.. అది కూడా గ్రామానికి లింకు ఉండడంతో తరచూ కరెంట్ సమస్య తలెత్తుతోంది. దీంతో విద్యుత్ వ్యవస్థ పై ప్రత్యేకంగా అదికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు నిపుణులు. తాజాగా రేవంత్ సర్కార్ కడెం ప్రాజెక్ట్ ను వరదల నుండి కాపాడుకుందేకు.. వరదలకు దెబ్బతిన్న ప్రాజెక్ట్ మరమ్మతులకు రూ.5.46 కోట్ల నిధులు విడుదల చేసింది. అయితే పనులు దక్కించుకున్న కంపెనీ మాత్రం మందకొడిగా పనులు సాగిస్తుండటం మరోసారి వానకాలం కష్టాలను మోసుకొచ్చేలా కనిపిస్తోంది. అయితే ప్రాజెక్ట్ పై ఉన్న 18 గేట్లలో 9 ఇండియన్ గేట్లలో ఏడు ఇండియన్ గేట్లకు రూలర్స్ అమర్చారు.. మరో రెండు గేట్లకు అమర్చాల్సి ఉంది. మొత్తం 18 వరద గేట్లలో ఇప్పటి వరకు 11 వరద గేట్లకు రబ్బర్ సీల్స్ అమర్చారు. 9 జర్మనీ గేట్లలో 7 గేట్లకు గేర్ బాక్సు అమర్చారు. మరో రెండింటికి అమర్చాల్సి ఉంది. మరో రెండు జర్మన్ మోడల్ వరద గేట్లకు కౌంటర్ వెయిట్లు, వైర్ రోప్స్ అమర్చాల్సి ఉంది. 9 జర్మనీ గేట్లలలో 7 గేట్లకు బ్రేక్ లైనర్స్ అమర్చగా.. మరో రెండు గేట్లకు అమర్చాల్సి ఉంది. మరో నాలుగు వరద గేట్లకు కొత్త మోటార్లు బిగించాల్సి ఉంది. వైరింగ్, ప్యానెల్ బోర్డ్స్, స్టార్టర్స్, ఎలక్ట్రికల్ పనులు ఇంకా పూర్తి కాలేదు. దీంతో జూన్ రెండో వారం లోగా ఈ పనులన్నీ పూర్తవుతేనే మరోసారి వరద ముంపు నుండి గెలిచి నిలిచే అవకాశం ఉంది. లేదంటే ముచ్చటగా మూడవసారి కూడా కడెంకు వరద కష్టాలు తప్పవు.. దిగువ ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకు కరువవక తప్పదంటున్నారు నిపుణులు. ప్రస్తుతానికి సివిల్ వర్క్ లో భాగంగా స్పిల్వే పనులు వేగంగా కొనసాగుతుండగా ఎలక్ట్రిక్ పనులు మరింత వేగం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షం..

మొదటిపేజీ తరువాయి..

అది మే 24నాటికి బలపడి వాయుగుండంగా మారుతుందని, కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు సముద్ర మట్టానికి 3.1 కిలో మీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి ఆవరించి ఉంటుందని పేర్కొన్నది. అయితే, ఉపరితల ఆవర్తనం తమిళనాడు ఉత్తర ప్రాంతం వరకు విస్తరించి ఉన్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో మే 23 వరకు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే

అవకాశముందని తెలిపింది. తెలంగాణలో పలు ప్రాంతాల్లో అయితే భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్న విషయం విధితమే.

ఇటు భారత వాతావరణ శాఖ-ఐఎండీ కూడా దేశ ప్రజలకు మరో చల్లని వార్తను చెప్పింది. నికోబార్ దీవుల్లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయని, ఆదివారం అవి మాల్దీవులు, నికోబార్ దీవులు, దక్షిణ అండమాన్ ప్రాంతాలను తాకనున్నాయని పేర్కొన్నది. అదేవిధంగా మే 31 లోగా ఈ నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకుతాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కాగా, శనివారం హైదరాబాద్ లో భారీగా వర్షం కురిసింది. జీహెచ్ఎంసీ పరిధిలో దాదాపు 2 గంటలపాటు భారీ వర్షం కురిసింది. నిజాంపేట్, కండ్లకోయ, గండిమైసమ్మ, శేరిలింగంపల్లి, మియాపూర్, చందానగర్, మేడ్చల్, దుండిగల్, పెద్ద అంబర్ పేట్, నాగోల్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్ నగర్ తోపాటు పలు ప్రాంతాల్లో భారీగా వర్షం కురిసింది. అమీన్ పూర్, ఆర్సీపురం, పటాన్ చెరు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఇటు బోయిన్ పల్లి, మారేడుపల్లి, బేగంపేట, అల్వాల్, చిలకలగూడ, జవహర్ నగర్ తోపాటు పలు ప్రాంతాల్లో భారీగా వర్షం కురిసింది. వరద నీరు భారీగా రోడ్లపైకి వచ్చి చేరింది. నాలాలు పొంగిపొర్లాయి. లోతట్టు ప్రాంతాలన్నీ పూర్తిగా వరద నీరుతో నిండిపోయాయి. కొన్ని చోట్లా రోడ్లు చెరువులను తలపించాయి. ఆ ప్రాంతాల్లో వాహనాలు నీటిలో మునిగిపోయాయి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక కాస్త ఆలస్యమవుతుందన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో భారత వాతావరణశాఖ ఓ కీలక అప్డేట్ ను వెల్లడించింది. బంగాళాఖాతానికి ఈశాన్యాన ఉన్న అండమాన్, నికోబార్ దీవుల్లోని కొన్ని ప్రాంతాలలో నైరుతి రుతుపనాలు మొదటగా తాకుతాయి. ప్రతియేటా మే 18 %-% 20 తేదీల్లో ఈ ప్రక్రియ జరుగుతుందని, ఇప్పుడు కూడా ఆ సమయానికి తగ్గట్టుగానే నైరుతి రుతుపవనాలు కదులుతున్నాయని స్పష్టం అవుతుంది. ఈ రుతుపవనాలు మాల్దీవులు, కొమొరిన్, దక్షిణ బంగాళాఖాతంలో విస్తరించాయి. ప్రీ మాన్ సూన్ సీజన్లో తొలి అల్పపీడనం ఏర్పడనుంది. మే 22 నాటికి నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం కలదు. దక్షిణ చత్తీస్‌గఢ్, తెలంగాణ, రాయలసీమల మీదుగా సగటు సముద్ర మట్టం నకు 3.1 కి.మీ ఎత్తులో ద్రోణి బలహీనపడింది. ఆంధ్రప్రదేశ్, యానాంలో ఆగ్నేయ / నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి. దాంతో పలుచోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురువనున్నాయి. ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం కూడా కలదు.

నాణ్యతకు తిలోదకాలు..

మొదటిపేజీ తరువాయి..



తనిఖీ చేసింది, అపరిశుభ్రతను గుర్తించి, లేబొరేటరీకి పంపడానికి నమూనాలను ఎత్తింది. లడ్డీకపూల్ లోని ' రాయలసీమ రుచులు ' లో తనిఖీల చేసిన అధికారులకు నల్ల ఈగలు ఎక్కువగా సోకిన 20 కిలోల మైదా, పురుగులు సోకిన రెండు కిలోల చింతపండుతో పాటు, గడువు ముగిసిన అమూల్ పాలను గుర్తించారు. తయారీ లైసెన్స్ లేని మొత్తం 168 గోలీ సోడా బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతేగాక, లేబుల్ లేని జీడిపప్పు, రూ.11,000 విలువైన జాపర్ రోటీని కూడా తనిఖీల్లో దొరికింది. అంతేకాకుండా, వంటగది ప్రాంతంలో సరికాని నిల్వ పద్ధతులు, పరిశుభ్రత సమస్యలు కూడా గమనించబడ్డాయి. ఇంతలో, షా ఫౌస్‌లో లేబుల్ చేయని సిద్ధం చేసిన/సెమీ-సిద్ధమైన వస్తువులు నిల్వలో కనుగొనబడ్డాయి. ఫుడ్ హ్యాండ్లర్ల మెడికల్ రికార్డులు కూడా అందుబాటులో లేవు. నీటి స్వచ్ఛత చట్టబద్ధమైన నమూనా ఎత్తివేయబడింది, విశ్లేషణ కోసం ల్యాబ్‌కు పంపబడింది. గత కొన్ని వారాలుగా, టాస్క్ ఫోర్స్ బృందం నగరం అంతటా నాణ్యతా తనిఖీలను నిర్వహిస్తోంది, రోజుకు ఒక ప్రాంతంలోని సంస్థలను కవర్ చేస్తుంది.

4 దశల్లోనే బీజేపీ 270 సీట్లు దాటింది

మొదటిపేజీ తరువాయి..

నాలుగు దశల్లోనే ప్రధాని మోడీ 270 సీట్లను అధిగమించారని, కాంగ్రెస్ రాహుల్ గాంధీకి 40 సీట్లు కూడా రావని అన్నారు. పశ్చిమ చంపారన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడుతూ.. రాహుల్ బాబాకు 40 సీట్లు కూడా రావని, లాలూ ప్రసాద్ యాదవ్‌కి 4 సీట్లు కూడా రావడం లేదని ఆయన అన్నారు. గత 10 ఏళ్లలో అప్పటి కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కన్నా బీహార్‌కి తాము ఎక్కు నిధులు ఇచ్చామని చెప్పారు. సోనియా-మన్మోహన్ సింగ్ ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు లాలూ జీ మంత్రిగా ఉన్నారని, ఆయన బీహార్‌కి ఎంత డబ్బు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2,80,000 కోట్లు ఇస్తే, మోడీ ప్రభుత్వం గత 10 ఏళ్లలో ఏకంగా రూ. 14,80,000 కోట్లు ఇచ్చిందని అమిత్ షా

అన్నారు.అణ్వాయుధ దేశమైన పాకిస్తాన్‌ని మనం గౌరవించాలని మాట్లాడిన కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ వ్యాఖ్యల్ని ప్రస్తావిస్తూ.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ మనదే అని, దాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని అవమానించిన వారే ఇప్పుడు దానితో తిరుగుతున్నారని కాంగ్రెస్‌ని విమర్శించారు. బీహార్‌లోని 40 స్థానాలకు గానూ 2019లో బీజేపీ-జేడీయూ కూటమి ఏకంగా 39 స్థానాలను కైవసం చేసుకుంది. మరోసారి ఈ కూటమి క్లీన్ స్వీప్ చేయాలని అనుకుంటోంది. ఈసారి కాంగ్రెస్-ఆర్జేడీ-వామపక్షాలు మహాకూటమిగా ఏర్పడి బీహార్‌లో పోటీ చేస్తున్నాయి. ఆర్జేడీ 26 స్థానాల్లో, కాంగ్రెస్ 9 స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇక బీజేపీ-జేడీయూ కూటమిలో బీజేపీ 17, జేడీయూ 16 స్థానాల్లో పోటీ చేస్తుండగా, మిత్రపక్షాలైన చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) ఐదు స్థానాల్లో, జితన్ మాంఝీకి చెందిన హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం), రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) ఒక్కో స్థానంలో పోటీ చేయనున్నాయి.

యాదాద్రి భక్తులకు డ్రెస్ కోడ్..

మొదటిపేజీ తరువాయి..

ధరించాలనే నిబంధన జూన్ 1 నుంచి అమల్లోకి రానుంది. కాగా.. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం అనంతరం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునే భక్తుల సంఖ్య

పెరుగుతోంది. ఆలయంలో ఇప్పటికే ఆలయ ఈవోతో పాటు సిబ్బంది కూడా డ్రెస్ కోడ్‌ను పాటిస్తున్నారు. హిందూ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు తీసుకోవాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. నిత్య కల్యాణం, హెూమం, జోడు సేవ, శ్రీసుదర్శన నరసింహ హెూమం, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు తదితర కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ వస్త్రాలు ధరించాలని నిబంధన విధించారు. తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగానే యాదాద్రిలో కూడా భక్తుల వీఐపీ బ్రేక్ దర్శనానికి డ్రెస్ కోడ్ తప్పనిసరి చేసింది. స్వామివారి విరామ దర్శనానికి వచ్చే భక్తులకు ఈ నిబంధన తప్పనిసరిగా వర్తిస్తుందని, అదేవిధంగా సాధారణ ధర్మ దర్శనానికి క్యూ లైన్‌లో వచ్చే భక్తులకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉందని యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భాస్కర్‌రావు తెలిపారు. జూన్ 1 నుంచి ఆలయంలో డ్రెస్ కోడ్ నిబంధనలు కఠినంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఆలయంలో ఆధ్యాత్మికత, భక్తి భావాన్ని పెంపొందించేందుకే ఇలాంటి నిబంధనలు అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు యాదాద్రీశు క్షేత్ర ప్రాధాన్యతను తెలియజేసేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని, బోర్డుపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే వివరాలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఈవో భాస్కర్ రావు తెలిపారు. తెలుగు, హిందీ మరియు ఆంగ్లంలో ఈ ప్రాంతం యొక్క ప్రాముఖ్యత గురించి. జూన్ 1 నుంచి అమలు చేయనున్న సంప్రదాయ వస్త్రధారణకు భక్తులందరూ సహకరించాలని కోరారు.

ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ క్రాష్

మొదటిపేజీ తరువాయి..

ఎటువంటి సమాచారాన్ని వెల్లడించలేదని తెలుస్తోంది. ఇరాన్ దేశ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ కాన్వాయ్ లోని హెలికాప్టర్ అనుమానాస్పద స్థితిలో కుప్పకూలిన విషయం తెలియడంతో ప్రపంచ దేశాలన్నీ కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఎలా ఆ ప్రమాదం చోటు చేసుకుంది%%? ఎక్కడికి వెళ్తుంటే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఇబ్రహీం రైసీ క్షేమంగా ఉన్నారా..? సహాయక బృందాలు ఘటనా స్థలికి చేరుకున్నాయా లేదా ? అని ఆరా తీస్తున్నాయి. అయితే, ఇరాన్ అధ్యక్షుడితోపాటు విదేశాంగ మంత్రి హెూసేన్ అమిరాబ్దోల్లాహియన్, తూర్పు అజర్ బైజాన్ ప్రావిన్స్ గవర్నర్ తోపాటు పలువురు అధికారులు ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై అధికార

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామకృష్ణాపూర్, మే19, (ప్రజాజ్యోతి):-
రామకృష్ణాపూర్ పట్టణంలోని సివి రామన్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1998-99 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొని వారి అనుభవాలు

అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరడంతో సందడి నెలకొంది.సుమారు 150 మంది పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు. ఇందులో భాగంగా సింగరేణి జీవన విధానాన్ని ప్రతిబింబిచేలా రచయిత గురిజాల రవిందర్ రావు రాసిన బొగ్గు రవ్వలు పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గురిజాల రవిందర్ రావు, ప్రధానోపాధ్యాయులు సురేందర్ రావు , ఉప్పలయ్య, చిరంజీవి, రమేష్, 25 మంది ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

రామకృష్ణాపూర్, మే19, (ప్రజాజ్యోతి):-
రామకృష్ణాపూర్ పట్టణంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 1997 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు తమతోటి చిన్ననాటి మిత్రుడు కలవేన సంపత్

కడుపులో పెద్ద పేగు ముడి పడడం వల్లన కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పటల్ లో ఆపరేషన్ నిర్వహించగా కడుపులో ఇన్ఫెక్షన్ వచ్చి యూరిన్ క్లాట్ అవడం వల్లన వ్యక్తి మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు అంత కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. అనంతరం తోటి మిత్రుని ఫొటోకి నివాళులు అర్పించి సంపత్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.వారి కుటుంబానికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో వారి పిల్లల చదువు నిమిత్తం మిత్ర బృందం అండగా ఉంటుందని వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న నాటి స్నేహితుల బృందం తదితరులు పాల్గొన్నారు.

చెరువును దోచేస్తున్నా చర్యలు శూన్యం

- చెరువుల్లో మట్టి తవ్వకాలు చేపట్టి అక్రమ ఇటుక బట్టీల నిర్వహణ
- నిద్రావస్థలో సంబంధిత అధికార యంత్రాంగం

ప్రజాజ్యోతి మే 19(చెన్నూరు)
చెన్నూరు మున్సిపల్ పరిధిలో అక్రమ ఇటుక బట్టీలు నిర్వహిస్తూ సమీప చెరువులో అక్రమంగా తవ్వకాలు చేపట్టి వందలాది ట్రాక్టర్ల మట్టిని తరలిస్తూ

పట్టణానికి చెందిన ఓ వ్యక్తి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నా సంబంధిత అధికారులు మాత్రం మామూలుగానే తీసుకుంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గత కొద్ది రోజులుగా మలవేన కుంట నుండి మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందించినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అవడమే కాకుండా, ఇటుక బట్టీ నిర్వాహకుడి కుమారుడు ఓ ప్రభుత్వ ఉద్యోగి కాగా అధికారులు సైతం వారి తతంగానికి కొమ్ము కాస్తూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. లంబడిపల్లి గ్రామానికి కూతవేటు దూరంలోనే ఇటుక బట్టీలు నిర్వహిస్తుండగా, బట్టీ నిండి వచ్చే పొగ కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఇప్పటికైనా తమ ఆవేదనను అర్థం చేసుకొని ఇటుక బట్టీ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

నిర్మల్ మే 19 (ప్రజా జ్యోతి)
కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ని నిర్మల్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన కుమార్ , జిల్లా కమిటీ సభ్యులు డాకుర్ తిరుపతి , తొడసం శంభు ,పట్టణ నాయకులు డి పోశెట్టి , చందుల సాయికిరణ్ , సంతోష్ ,కనక పవన్ లు పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఆదివారం రోజు నిర్మల్ పట్టణంలో నిర్వహించారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడిగా ,పార్లమెంటుకు సైతం సైకిల్ పై వెళ్ళి సాధారణ జీవితం గడిపి ప్రజల మన్ననలు పొందాడు .భూమి భక్తి విముక్తి కోసం పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేదలకు సాధించిపెట్టిన గొప్ప విప్లవకారుడు అని కొనియాడారు.

ఘణంగా భీమన్న దేవుని పండుగ

గంగాస్నానం కోసం కాలునడక వెళ్లిన కోసురావు గూడ పెద్దలు

సిరికొండ రూరల్ మే 19,(ప్రజా జ్యోతి)
సిరికొండ మండలంలోని మారు మూల గిరిజన గ్రామమైన జాకి

ర్ గూడలో గత కొన్ని రోజులు గా భీమన్న దేవుని పండుగ ఘనంగా జరుపుకుంటున్నారు. సంస్కృతి సాంప్రదాయాలతో అంగరంగ వైభవంగా ఆ పండు గను నిర్వహిస్తున్నారు. ఇందు లో భాగంగా ఆదివారం గంగా స్నానం కోసం ఆదివాసి గిరిజ నులు కాళి నడకన బయలు దేరి వెళ్లారు. సిరికొండ మండ లం లోని జాకీర్ గూడ గ్రామం లో భీమన్న దేవతని ఆదివారం గ్రామం చుట్టూ ఊరేగించి శోభ యాత్ర నిర్వహించి సాయంత్రం మహారాష్ట్ర లో ఉన్న ఉన్కేశ్వర్ కు బయలుదేరారు. అక్కడ గంగాజలం తో భీమన్న దేవుడి కి సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం స్నానం చేయించి, గం గాజలం తో తిరిగి అక్కడి నుం చి మంగళవారం ఉదయం స్వ గ్రామానికి చేరుకుంటారు. అనం తరం పెద్ద ఎత్తున జాకిర్ గూడ లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటారని ఆ గ్రామ కటోడ కొమరం భీమ్రావు తెలిపారు. ఆదివారం జరిగిన శోభయాత్రకు భక్తులు పెద్ద సం ఖ్యలో హాజరయ్యారు. భీమన్న దేవత పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్య క్ర మంలో కటోడ కుమరం సోనే రావు, ఇస్రు, జుగదిరావ్, చిత్రు, తదితరులు పాల్గొన్నారు.

నమ్మించి మోసం చేశారు

గర్భవతిని చేసి గర్భం తీసేసారు
పెళ్లి చేసుకొని వెళ్లగొట్టారు
న్యాయం చేయండి సారు..
ఓ మైనర్ బాలిక ఆవేదన
పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

ఆదిలాబాద్ బ్యూరో మే 19, (ప్రజా జ్యోతి)
మాయ మాటలు చెప్పి నమ్మిం చి మోసం చేశారు. ప్రేమిస్తున్నా నని చెప్పి శారీరకంగా కలిసి గర్భవతిని చేశాడు. ఆపై పెళ్లి చేసుకొని ఇంటి నుంచి వెళ్ళ గొ ట్టాడు. మైనర్ బాలిక అని తెలి సి కూడా శారీరకంగా, బలవం తంగా శారీరకంగా కలిసి గర్భవ తి ని చేసి చికిత్స నిమిత్తం అని ఆసుపత్రి కి తీసుకెళ్ళి బెదిరిం చి, బయపెట్టి గర్భం కూడా తీసి వేయించారు. ఇంటికి తీసుకు వెళ్లి వారం రోజులు ఉంచుకుని వేదింపులకు గురిచేసి వెళ్లగొట్టా రు. దయచేసి తనకు న్యాయం చేయండి అంటూ ఓ అమాయ క గిరిజన మైనర్ బాలిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించింది. న్యా యం చేయాలని ఆ పోలీసుల ను వేడుకుంది. గ్రామస్తులు, బా ధితురాలు తెలిపిన కథనం ప్ర కారం వివరాలు ఇలా ఉన్నా యి. సిరికొండ మండలంలోని లక్ష్మీపూర్ (కె) గ్రామానికి చెంది న ఓ 16 సంవత్సరాల ఆదివా సి గిరిజన మైనర్ బాలికను బ తుకమ్మ పండుగ ఉందంటూ వారి బంధువులు ఉట్నూరు మండలం వల్గట్ పూర్ గ్రామా నికి గత సెప్టెంబర్ మాసంలో తీ సుకెళ్లారు. అయితే గ్రామంలో బతుకమ్మ ఆటలు ఆడుతున్న క్రమం లో ఇంటి పక్కనే ఉన్న మరో బంధువు కుమారుడు పట్టేపు ప్రవీణ్ తో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం ఇరు వురి మధ్య ప్రేమగా మారింది. అయితే ఆ బాలికను పట్టేపు ప్రవీణ్ అందంగా ఉన్నావు, ని న్ను పెళ్లి చేసుకుంటాను అని నమ్మించి మాయ మాటలు చెప్పి మైనర్ బాలిక అని తెలి సి కూడా బలవంతంగా తన బు ట్టలో వేసుకుని పలుసార్లు శారీ రకంగా కలిశాడు. ఆ బాలిక ను పొలం పనులు, ఇతర పనులు చేయించుకుంటూ రెండు నెల లు అక్కడే ఉ ంచుకున్నారు. గత సంవత్సరం నవంబర్ మా సంలో ఆ బాలిక పుట్టినిల్లు అయిన సిరికొండ మండలం లక్ష్మీపూర్ (కే) గ్రామానికి వ చ్చింది. అక్కడ ఆ బాలికను అత్తమ్మ చూసి పొట్ట పెరుగు తుంది ఎందుకు అని గ్రహించి కొన్ని రోజుల తర్వాత ఆసుపత్రి లో చూపించారు. ఆ బాలిక గర్భవతి అని వైద్యులు చెప్ప డంతో ఒక్కసారిగా అవా క్క య్యారు. దీంతో ఏమి చేయ లేక ఆ బాలికకు తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోవడం వల్ల ఎవరు లేక పోవడంతో అనాథ గా అన్న దమ్ములతో కలిసి గ్రా మ పెద్దలను ఆశ్రయించి జరిగి న కథను వివరించారు. దీంతో గ్రామ స్తులు పెద్ద మనుషులు కలిసి పంచాయతీ నిర్వహించి పట్టేపు ప్రవీణ్ ను వారి తల్లి దండ్రులను పిలిపించి జరిగిన సంగతి వివరించారు. ఆ బాలిక కు గర్భవతిని చేసింది తానేన ని, పెళ్లి చేసుకుంటానని పట్టేపు ప్రవీణ్ తో పాటు ఆయన తల్లి దండ్రులు ఒప్పుకున్నారు. దీం తో గత ఫిబ్రవరి మాసంలో 28 వ తేదీన ఇచ్చోడ మండలం మాదాపూర్ గ్రామ సమీపంలో ఉన్న రామాలయం లో పెద్ద మ నుషులందరూ కలిసి ఇరువురి కి పెళ్లి చేశారు. ఆ తర్వాత ఇం టికి వల్గట్ పూర్ తీసుకు వెళ్లి దాదాపు 10 రోజుల వరకు బా గానే చూసుకున్నారు. ఆ తర్వా త వేధింపులకు గురిచేశారు. ప్రవీణ్ తో పాటు కుటుంబ స భ్యులందరు కలిసి తనను వే ధించడం వల్ల మానసికంగా కృంగి పోయి ఆ బాలిక స్వగ్రా మమైన లక్ష్మీపూర్ (కె) గ్రామం పుట్టింటికి వచ్చేసింది. మళ్లీ ఇంటికి వచ్చిన కొన్ని రోజుల తర్వాత ప్రవీణ్ ఆయన కుటుం బ సభ్యులు బాలిక ఇంటికి వచ్చి ఆసుపత్రికి వెళ్దామని ఇ చ్చోడకు తీసుకెళ్లారు.అక్కడి నుండి పలువురు పెద్దలు, ప్రవీ ణ్ కుటుంబ సభ్యులు ఆ బాలి కను నిర్మల్ పట్టణానికి తీసుకు వెళ్లి ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు.

అక్కడ మీ అన్న లను చంపేస్తామని, ఆ బాలిక ను బెదిరించి దాదాపు 5 నెలల గర్భంను బలవంతంగా తీసి వే యించారు. ఆ తర్వాత మళ్లీ పది రోజులు ఇంటి వద్ద ఉంచు కొని వేధింపులు మరింత తీవ్రం చేశారు. దీంతో పుట్టింటికిమళ్ళీ వచ్చి ఆ బాలిక భర్త అత్తవారిం టి వేధింపులను సోదరులకు వివరించింది. ప్రవీణ్ వచ్చిన త ర్వాత మాట్లాడదామని కొన్ని రోజులు అలాగే ఆ బాలిక తన ఇంటి వద్ద ఉండిపోయింది.తన కోసం ఎవరు రాకపోవడం తో ఆ బాలిక తన సోదరులతో కలి సి సిరికొండ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. జరిగిన సంఘటన పూర్తిగా వివ రించి న్యాయం చేయమని పోలీసులను కోరారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి బా లికకు జరిగిన అన్యాయాన్ని ఒక సవాలుగా తీసుకొని జరిగి న కథనంపై పూర్తి విచారణ జరి పారు. నిర్మల్ ఆసుపత్రికి సైతం వెళ్లి అక్కడ అబార్షన్ జరిగిన విషయాన్ని కూడా ఆరాతీశారు. పూర్తి వివరాలు సేకరించిన సిరి కొండ పోలీసులు ఆ బాలికకు న్యాయం చేసేందుకు నడుం బి గించారు. పట్టపు ప్రవీణ్ ను అ దుపులోకి తీసుకొని ఆ బాలిక గర్భ విచ్ఛితికి సహకరించిన వారిపై కేసు నమోదు చేసి ద ర్యాప్తు జరుపుతున్నారు. మైన ర్,అనాథ బాలికకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే వెళ్తే గాని స్పందించని అధికారులు
మార్నింగ్ నడకలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే
ఎమ్మెల్యే ఫోన్ కాల్ తో స్పందించిన అధికారులు
గత రెండు నెలల క్రితమే ప్రజా జ్యోతి కథనం
సమస్యపై ప్రజాప్రతినిధుల స్పందన

గుడ్ మార్నింగ్... హలో అనిల్

నేరడిగొండ మే 19, (ప్రజా జ్యోతి)
గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను స్వ యంగా తెలుసుకొని, వాటిని పరిష్కరించే విధంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గుడ్ మార్నింగ్.. హలో అనిల్ పేరుతో తెల్లవారుజామునే వాకింగ్ చేస్తూ వార్డులలో తిరు గుతూ అందరినీ పలకరిస్తూ గుడ్

అదా మరిచారో అంతే!
ప్రమాదకరంగా కల్వర్టు
నేరడిగొండ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):
మండలంలోని మారుమూల గ్రామమైన ఈస్నూర్ కు వెళ్లే రహదారిపై గల కల్వర్టు పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది,గత ఎనిమిది సంవత్సరాలుగా అనునిత్యం గ్రామస్తులు మండల కేంద్రానికి దూర ప్రాంతాలకు ప్రతిరోజు ఈ రహదారి గుండా వెళ్తుంటారు, కల్వర్టు పూర్తిగా దెబ్బతిని కనీస రోడ్డు మార్గం లేకుండా ప్రజలు నానాపాట్లకు అందులో పడే ప్రమాదం పొంచి ఉంది, ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మార్నింగ్ అంటూ సమ స్యలను స్వయాన చూస్తూ, తె లుసుకుంటూ వాటి పరిష్కా రానికి మార్గాలు పెంచుకు నేం దుకు మార్గాన్ని ఎంచుకున్నా రు. అనేక మంది ప్రజలు వారి సమస్యలను తనను నేరుగా కలిసి చెప్పుకోలేక పోతున్నారు. అంతే కాకుండా ఓట్లు వేశామే కానీ తమ సమస్యలు చెప్పు కుందామంటే ఎమ్మెల్యే దొరక డం లేదనే ప్రశ్న ప్రజలలో ఉత్ప న్నమవుతున్న నేపథ్యంలో ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు చెప్పు కొచ్చారు. ప్రజల సమస్యలే నా సమస్యలుగా భావించి, ప్రజలే నా దేవుళ్ళుగా భావించి వారి వెన్నంటే ఉంటానంటూ ఈ సరి కొత్త కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఆదివారం ఉదయం తె ల్లవారు మూడు కిలోమీటర్లు కాలినడకన బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ నేరడిగొండ మండ లంలోని ఇస్నూర్ (పెద్దగొండ్ గూడ) గ్రామంలో పర్యటించి గ్రామస్తులను కలుసుకొని వారి ని ఆప్యాయంగా పలకరించి, వారితో ప్రత్యేక సమావేశమై గ్రామంలో ఉన్న సమస్యలు అ డిగి తెలుసుకున్నారు. అనం త రం గ్రామంలోని అన్నివార్డుల లో

కలియ తిరిగారు. ఎమ్మెల్యే కేతిరెడ్డిని ఆదర్శంగా తీసుకొని పలు సమస్యలపై గ్రామ స్తుల తో కలిసి చర్చించారు. అప్పటి కప్పుడు అధికారులతో చెర వా ణీ ద్వారా మాట్లాడి వీలైనంత త్వరగా గ్రామస్తుల సమస్యలు తీర్చాలి అని ఆదేశించారు. మా ర్గమధ్యంలో అక్కడక్కడా గత వర్షాలకు పాడై పోయిన బ్రిడ్జిల ను, రహదారిని పరిశీలించి ఎ న్నికల కోడ్ ముగిసిన వెంటనే బ్రిడ్జిల మరమత్తులు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని గ్రా మస్తులు శాలువా తో ఘణంగా సన్మా నించి గ్రామానికి వచ్చినం దుకు కృతజ్ఞతలు తెలిపి సెల్ఫీ దిగారు. ఈ కార్యక్రమంలో ఎ మ్మెల్యేతో పాటు ఎంపీపీ రాథో డ్ సజన్, సర్పంచ్ రమేష్, గంగ సింగ్, సవాయిరాం తది తరు లు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాజ్యోతి.. నార్నూర్:
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మహేందర్ కుమార్,కళాశాల ఇంఛార్జి బాలాజీ కాంబ్లె ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తొలివిడతలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ, బైపిసి, సిఈసి,హెచ్ ఈసిలో సీట్లు ఖాళీగా ఉ న్నాయని ఉన్నాయని తెలిపారు.అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు.అడ్మిషన్ తీసుకొనే విద్యార్థులు బోనాఫైడ్,ఎస్ఎస్ సి షార్ట్ మేమో తో కళాశాలలో హాజరుకావాలని కోరారు.ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత యూనిఫాం, నోట్ బుక్స్,పుస్తకాలు పంపిణీ చేస్తుందని తెలిపారు.ప్రైవేట్ కళాశాల కు ధీటుగా విద్యాబోధన అందిస్తున్నామని కళాశాలలో లైబ్రరీ,ల్యాబ్ తో పాటు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయన్నారు.పదో తరగతి పాసైన విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుండెపోటుతో మాజీ స్కూల్ చైర్మన్ మృతి

నేరడిగొండ మే 19(ప్రజా జ్యోతి): మండలంలోని కూమారి గ్రామానికి చెందిన మాజీ స్కూల్ చైర్మన్ నడికుంటి చిన్నయ్య, ఆదివారం ఉదయం గుండెపోటుకు గురి అయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు జిల్లా రిమ్స్ ఆసుపత్రికి తరలించగా వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ మృతిచెందాడాని నిర్ధారించరని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు, చిన్నయ్య మృతి పట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు, శబరిమాత భక్తులు, సంతాపం వ్యక్తం చేశారు. అయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మాస్టర్ ట్రైనర్ అవార్డు అందుకున్న మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్..

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 19 (ప్రజాజ్యోతి)
విశ్వతేజ కౌన్సిలింగ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని కపిల హోటల్లో రెండు రోజుల వ్యక్తిత్వ వికాసంపై ప్రైవేట్ పాఠశాలల యజమానులకు, ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన వర్క్ షాప్ లో భైంసా

పట్టణానికి చెందిన వాడేకర్ లక్ష్మణ్ విశ్వతేజ మాస్టర్ ట్రైనర్ అవార్డును అందుకున్నారు. ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ మోటివేషన్ స్పీకర్ అవార్డును విశ్వతేజా ఫౌండర్ శ్రీహరి తిరునగరి, ప్రసాద్ రావు సాందీపని గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ కామారెడ్డి చేతుల మీద అందుకున్నారు. ఈ సందర్భంగా వాడేకర్ మాట్లాడుతూ.. ఈ విశ్వతేజ అవార్డు దక్కడం చాలా ఆనందంగా ఉందని, నా వంతుగా సమాజానికి, విద్యార్థులకు సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. విశ్వతేజ కొన్ని సంవత్సరాలు నుంచి విద్యార్థులకు టీచర్లకు అన్ని రకాలుగా ట్రైనింగ్ ఇస్తూ సమాజానికి మంచి సందేశం ఇస్తూ అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేధం శ్రీనివాస్ రెడ్డి, దశరథం రెడ్డి లిడ్ ఇండియా ట్రైనర్, మహిపాల్ స్పీకర్, వాజ్జా మహేందర్, తెలంగాణ, ఆంధ్ర నుంచి వచ్చిన ప్రైవేట్ స్కూల్ యజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

పిఆర్టియు సంఘ బలోపేతమే లక్ష్యం

పిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి పెద్దకాపు సత్యనారాయణ

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 19 (ప్రజాజ్యోతి)
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పరమావధిగా భావించి ,పిఆర్టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా క్రియాశీలంగా వ్యవహరిస్తున్న చక్రాలహరి ప్రసాద్ ను నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పెద్దకాపు సత్యనారాయణను రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతీ సత్యనారాయణ జారీ చేసిన నియామక

పత్రాన్ని ఆదివారం భైంసాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వేతన స్థిరీకరణలో భాగంగా ఈనెల 16వ తేదీ నా వేతన సవరణ సంఘం చైర్మన్ శివశంకర్ను డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని మూడు, నాలుగు కేటగిరిల ఇంటి అద్దె పెంపుకు నివేదించడం జరిగిందన్నారు. ఆటోమెటిక్ అడ్వాన్సును 6 ,12 ,18, 24 బదులుగా 5 ,10 ,15 ,20, 25 గా అమలు పరచాలని కోరడం జరిగిందన్నారు. మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో పద్దు కింద వేతనాలు అందించాలని సూచించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు టైం స్కేలను అమలుపరచాలన్నారు. ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు, హిందీ ,పీఈటి పోస్టులను గ్రేడ్ వన్ గా ఉన్నతీకరించాలని కోరడం జరిగిందన్నారు. గ్రాట్యూటీని 16 లక్షల నుండి 25 లక్షలు గా ఉన్నతీకరించాలని సూచించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ సమస్యల ను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి సంఘం కృషి చేయడం జరుగుతుందన్నారు. పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ దరఖాస్తులు తక్షణమే పరిశీలించి ఉపాధ్యాయుల ఖాతాలలో డబ్బులు జమ చేయాలని చేసిన పోరాటానికి సంబంధిత శాఖ అధికారులు అంగీకరించడం జరిగిందన్నారు. త్వరలోనే డబ్బులు ఉపాధ్యాయుల ఖాతాలో జమవుతా అని ధీమా వ్యక్తపరిచారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శంకర్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బుద్ధోళ్ల చంద్రకాంత్ ,రాష్ట్ర నాయకులు సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదిక్ మందుల పంపిణీ

దేవరకద్ర, మే 19 (ప్రజాజ్యోతి)
డాక్టర్ లావణ్య ఆయుర్వేదిక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మూసాపేట మండల కేంద్రంలో ఆదివారం ముక్తదిర్ బాబా పేషెంట్ కు ఆయుర్వేదిక్ మందులను పంపిణీ చేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. 5 నెలల నుంచి పక్షపాతంతో బాధ పడుతున్న విషయం తెలుసుకొని తమ ట్రస్ట్ ద్వారా గత నెలలో ముక్తదీర్ బాబా కు తమ ట్రస్ట్ ద్వారా ఆయుర్వేదిక్ మందులను

ఇవ్వడం జరిగిందని, ఆయుర్వేదిక్ మందుల ద్వారా బాబు చాలా వరకు కోలుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి రామన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శెట్టి శేఖర్, మూసాపేట ఎంపీటీసీ గోవర్ధన్, జానంపేట ప్రతాపరెడ్డి, గడ్డం మహేందర్, తిరుపతయ్య గౌడ్ ,కండక్టర్ నారాయణ పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నిరంజన్ రెడ్డి

దేవరకద్ర, మే 19 (ప్రజా జ్యోతి)
అడ్డాకుల మండలంలోని బలీద్ పల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్

యాదవ్ ఇటీవల మహబూబ్ నగర్ పట్టణంలోని మల్లికార్జున వైన్స్ యాజమానుల దాడిలో దారుణ హత్యకు గురయ్యారు. ఆదివారం సాయంత్రం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. న్యాయపరంగా పోరాడి నిందితులకు శిక్షపడే విధంగా కృషి చేస్తానని నిరంజన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, దయాకర్, వేణుయాదవ్, సురేష్, మహేశ్వర్ రెడ్డి, నాగేంద్రం యాదవ్, భీమ్ రెడ్డి, శ్రీధర్ యాదవ్, ఆంజనేయులు, శివ, చంద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీరప్పా చౌడేశ్వరి పండుగల మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి

వనపర్తి జిల్లా, మే 19 (ప్రజా జ్యోతి):
పండుగలవల్ల ప్రజలలో భక్తిభావాలు పెరిగి ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి

జిల్లా ఘనపూర్ మండలం లోని మానాజీపేట గ్రామములో ఆదివారం బీరప్ప చౌడేశ్వరి పండుగల మహోత్సవంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. కెసిఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాదాన్యత ఇచ్చి సాగుతాగు నీళ్ళు సమృద్ధిగా అందించినందుకు పల్లెలలో ప్రజల ఆదాయమార్గాలు పెరిగి సుఖసంతోషాలతో పండుగలు జరుపుకుంటున్నారని అది రైతుల పట్ల కెసిఆర్ కి ఉన్న చిత్తశుద్ధి అని ఆయన కొనియాడారు. ఈ సంబురాలను నిర్వహిస్తున్న కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కురుమూర్తి యాదవ్, పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య, జడ్పిటీసీ సామ్యనాయక్, ఎంపీటీసీ నాగన్న యాదవ్, వెంకట్ నారాయణ రెడ్డి, శివన్న, సుక్క కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

భద్రాచల ముత్యాల తలంబ్రాలు అందుకున్న జర్నలిస్టులు

గజ్వేల్,మే,19, (ప్రజాజ్యోతి):
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆదివారం రోజు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ, వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు అద్దాల మందిరం వద్ద వివిధ పత్రిక విలేకరులకు శాలువా కప్పి భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలు మరియు స్వామి వారి శేషవస్త్రాలు అందజేశారు.భద్రాచల ముత్యాల తలంబ్రాలు మాకు అందడం చాలా ఆనందంగా ఉందని పత్రికవిలేకరులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రామకోటి రామరాజు చేస్తున్నటువంటి ధార్మిక సేవా కార్యక్రమాలు మరియు గ్రామ గ్రామాన శ్రీరాముని భక్తిని చాటిచెప్పిన మరో రామదాసు అని కొనియాడారు.

కరాటేలో చిన్నారి చిచ్చర పిడుగు సాన్వి

పదేళ్ల వయస్సు లోనే 27 జాతీయ, అంతర్జాతీయ పథకాలు సాధించిన అలంపల్లి సాన్వి

మహబూబ్ నగర్ మే 19 (ప్రజా జ్యోతి బ్యూరో)
చిన్నారి చిచ్చర పిడుగు కరాటేలో ప్రత్యర్థులపై పంచ్ ల వర్షం

కురిపిస్తు పదేళ్ల వయసులోనే పలు దేశాలలో ప్రతిభ చాటి కరాటేలో 9 ఇంటర్నేషనల్ మెడల్స్, 18 నేషనల్ లెవెల్ మెడల్స్ సాదించి పాశ్చాత్య దేశాలలో భారత దేశ ప్రతిభను చాటింది మహబుబ్ నగర్ పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన 12 ఎండ్ల అలంపల్లి భరణి సంతోష్ కుమార్ గారాలపట్టి అలంపల్లి సాన్వి చంద్ర. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న సాన్వి పదేళ్ల వయసులోనే కరాటే లో దేశ విదేశాల్లో 27 మెడల్స్ సాధించి మన దేశానికి వన్నెతెచ్చింది. కరాటే లో ఐదేళ్ల వయసునుండే మక్కువ చూపడం తో తల్లి తండ్రులు ఆమెకు కరాటే శిక్షణ ఇప్పించారు. చిన్ననాటి నుండే ఆమె కరాటే పై మక్కువ పెంచుకొని బ్లాక్ బెల్ట్ సాధించింది. మాలేషియా, సింగపూర్, బంగ్లాదేశ్ వంటి దేశాలలో జరిగిన పోటీలలో తన ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో 9 మెడల్స్ సాధించడంతోపాటు దేశం లోని వివిధ రాష్ట్రాలలో జరిగిన కరాటే ఛాంపియన్ షిప్ లో 18 మెడల్స్ సాధించి దేశానికి తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతలు తెచ్చింది. తల్లి తండ్రులు ఆలంపల్లి భరణి సంతోష్ కుమార్ ప్రోత్సాహంతో అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ సాధించింది. ఈ సందర్భంగా కరాటే ఛాంపియన్షిప్ పోటీల లో చిన్న వయస్సు లోనే అద్భుత చరిత్ర ను సృష్టించిన చిన్నారిని పలువురు అభినందించారు.

9 అంతర్జాతీయ పథకాల తో పాటు వివిధ రాష్ట్రాలలో జరిగిన కరాటే ఛాంపియన్ షిప్ లో 18 మెడల్స్ సాధించి దేశానికి తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతలు తెచ్చింది. తల్లి తండ్రులు ఆలంపల్లి భరణి సంతోష్ కుమార్ ప్రోత్సాహంతో అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ సాధించింది. ఈ సందర్భంగా శాన్వి తల్లిదండ్రులు అలంపల్లి సంతోష్ కుమార్ భరణి మాట్లాడుతూ తమ కూతురిని భవిష్యత్తులో దేశానికి సేవ చేసే నిమిత్తం ఆర్మీ ఆఫీసర్ గా చూడాలన్న ఆశయంతో సాన్విని ప్రోత్సహిస్తున్నామన్నారు.

కార్యకర్తల సంక్షేమం కోసం భీమా ప్రవేశపెట్టిన మొట్టమొదటి పార్టీ బిఆర్ఎస్

– కార్యకర్తలే నా కుటుంబసభ్యులు, వారి శ్రేయస్సుకు ప్రాదాన్యత
– మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్, మే 19 (ప్రజా జ్యోతి):
వనపర్తి మండలం కాశింనగర్ గ్రామానికి చెందిన బీసం సతీష్ ఇటీవల మరణించారు. సతీష్ గ్రామంలో క్రియాశీల నాయకునిగా ఉండి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారనీ, అతని మరణం పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ ద్వారా వచ్చిన కార్యకర్తల భీమా 2లక్షల రూపాయల చెక్ ఆయన భార్య బీసం భానుప్రియకి అందజేశారు. కుటుంబానికి తాను అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. ఆయన వెంట వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, గొల్లెల పెంపకం దారుల మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, సింగిల్ విండో ప్రెసిడెంట్ రఘు వర్ధన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, నరేష్, దేవర్ల నరసింహ, జాత్రూ నాయక్, సంపత్ కుమార్, శంకర్ బి నాయక్, చాంధాపూర్ కురుమూర్తి, చిట్యాల రాము, గ్రామ నాయకులు రాము, మహేష్, తిరుపతి, మోతిలాల్, గోవిందు, చందు నాయక్, నరసింహ, వెంకటయ్య, నీలేష్, నాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు బిఆర్ఎస్ అండ

–ఎఫ్ డి సి మాజీ చైర్మెన్ ప్రతాపరెడ్డి

మర్కూక్ మే 19(ప్రజాజ్యోతి)
జాతీయ పార్టీలు చేయలేని విధంగా ప్రాంతీయ పార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా అమలు చేయించడం గర్వంగా ఉందని మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మర్కుక్ మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన జుగ్రాజ్ విశాల్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. మరణించిన వ్యక్తికి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రమాద బీమా లో సభ్యత్వం ఉండడం వల్ల ప్రమాద బీమా పథకం కింద మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును వంటేరు ప్రతాప్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకుల తో కలిసి మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతీ కార్యకర్తకు ప్రమాద బీమా వర్తిస్తుందని అన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని, గత

బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని అందులో ఈ ప్రమాద బీమా పథకం ముఖ్యమని గ్రామస్తులతో కార్యకర్తలతో అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మ్యకల కనకయ్య, తాజా మాజీ సర్పంచ్ లు అచ్చం గారి భాస్కర్, గడ్డం ప్రసాద్, బిఆర్ఎస్ సినియర్ నాయకులు మొర్సు కరుణాకర్ రెడ్డి, అజయ్ రెడ్డి, బాపిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వరికొయ్యలు కాల్చొద్దు.. కలియ దున్నాలి

ఏఓ వసంతరావు

జగదేవపూర్, మే 19(ప్రజాజ్యోతి):
వరికొయ్యలు పొలంలో కలియ దున్నితేనే పంటకు మేలు చేస్తాయని పంట దిగుబడి పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వసంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. వరికొయ్యలను కాల్చవద్దని వ్యవసాయ అధికారులు చెబుతున్నప్పటికీ రైతులు పట్టించుకోవడం లేదని, వరి కొయ్యలను కాల్చితే భూసారం తగ్గడంతో పాటు పంట దిగుబడి చాలా గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పంటకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతు మిత్ర పురుగులు నశిస్తాయి. వరికొయ్యలను నేలలో కలియదున్నితే సేంద్రియ కర్బనశాతం పెరిగి దిగుబడులు ఐదు శాతం నుండి పదిశాతం వరకు పెరిగే అవకాశం ఉంది. దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకులుగా అందుబాటులోకి వస్తాయని సూచించారు. ఈ విధంగా చేస్తే రైతులపై ఎరువుల వాడకభారం తగ్గుతుంది. నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం లాంటివి పంటకు మేలు చేస్తాయి. వరి కొయ్యలను భూమిలో కలియ దున్నితే భూమిలో సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయి. జీలుగు, పచ్చి రెట్ట విత్తనాలు వేసి ఏపుగా పెరిగిన తర్వాత కలియదున్నితే భూమి సారవంతంగా మారుతుందని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత

సిద్దిపేట(నంగునూరు)ప్రజాజ్యోతి:
సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని శ్రీ ఎల్లమ్మ ఆలయ

పునఃనిర్మాణానికి రూ.1,21,100 రూపాయల ఆర్థిక సహాయం ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రం లో గ్రామస్తులకు అందజేశారు.

ధర్మ సామాజ్ పార్టీ తొగుట మండల కమిటీ ఎన్నిక

తొగుట మే 19 (ప్రజా జ్యోతి):
ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ఈ ఆదివారం రోజున తోగుట మండలంలో ప్రజాస్వామికంగా ఓటింగ్ పద్ధతిలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోయిని సదన్. సమక్షములో ధర్మ సమాజ్ పార్టీ నూతన మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. ఈ కమిటీ ఏర్పాటుకు సహకరించిన బాధ్యులకు నూతనంగా ఎన్నికైన మండల కమిటీ అధ్యక్షులు: యసరేణి ప్రశాంత్.ప్రధాన కార్యదర్శి: మొత్కురి రాజ్

కుమార్. ఉపాధ్యక్షులు: మదరం మల్లేషం, కోశాధికారి: నరేష్, కార్యదర్శిలుగా: మదారం లింగం. కడిగాళ్ళ సాగర్, సోషల్ మీడియాఇంచార్జీ : తిప్పరంరాజు. కార్యవర్గ సభ్యులు: ఎర్రోళ్ళ కర్ణకర్. గంట రాజు.యాటెల్లి భిక్షపతి బెజుగమ రమేష్. గంట యాదగిరి.బెజుగమా నాంపల్లి. కుమార్.ప్రసాద్ లతో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మాపై నమ్మకం ఉంచి మండల బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధినాయకుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ కు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు ఇంటింటికి ధర్మ సమాజ్ పార్టీ గడపగడపకు ధర్మసమాజ్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తాము. పార్టీ ఆదేశాలను ఎప్పటికప్పుడు పాటిస్తూ అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు .

డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి నీ పరామర్శించిన డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరవి వినయ్ కుమార్

రాయపోల్ మే 19 (ప్రజా జ్యోతి):
డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి వాళ్ళ అమ్మ దాసరి నల్ల పొశవ్వ మరణించిన విషయం తెలుసుకొని డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరవి వినయ్ కుమార్ గుంటూర్ నుండి వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి మనొదైర్యంగా ఉండాలని నల్ల పొశవ్వ అత్మశాంతించాలని కొరారు. సమాజ మార్పుకొసం అంబేద్కర్ మార్గంలో నడిచే కొడుకును సమాజానికి అందించినందుకు అమ్మకు వందనాలు తెలిపారు. సుధాకర్,మహేందర్ ఏగొండ స్వామి లను దైర్యంగా ఉండాలని తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గురువులను గౌరవించిన పూర్వ విద్యార్థులు

జగదేవపూర్, మే 19(ప్రజాజ్యోతి):
జగదేవపూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామం లోనీ ఉన్నత పాట శాలలో 2007-2008 విద్యా సంవత్సరం లో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం తొలి ఆత్మీ య సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు గతంలో పాఠశాలలో చేసిన స్మృతులను,ఉపాధ్యాయులతో వ్యవహరించిన తీరును నెమరు వేసుకుని ఒకరిని ఒకరు ఆప్యాయత అనురాగాల ను పంచుకున్నారు. తదనంతరం. పూర్వ విద్యార్థులు తమ కు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు శాలువాలతో, పూల దండలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేసారు.. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మట్లాడుతూ గతం చాల పాఠాలు నేర్పిందనీ, చదువుకున్న రోజుల్లో ఉపాధ్యాయులు దండన చేసినప్పుడు చాలా కోపంగా ఉండేదని. కానీ ఇప్పుడు అప్పుడు ఉపాధ్యాయులు చేసిన దండన మా భవితరం భగుండాలని చేసినారని అనిపిస్తుందని. ప్రతీ గురువు తన విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండాలని కురుకుంటారని చెప్పు కొచ్చారు. పలువురు గ్రామ

నాయకులు మట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులు గా తీర్చి దిద్దేది కేవలము ఉపాధ్యాయులే అని ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నత మైనదని అన్నారు. ప్రతీ విద్యార్థి విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు న్యాలమడుగు హన్మంతారెడ్డి అప్పటి ప్రధానోపాధ్యాయులు సత్యనారయణ, ఉపాధ్యాయులు, వెంకటేశ్వర్లు అంకం, పి. శ్రీను, రవీందర్ రెడ్డి, మల్లేశం , బాలకృష్ణరెడ్డి,బాపు రెడ్డి, బరిగే నర్సింలు, ఎన్. కవిత, ఏమ్. ధర్గయ్య, బరిగే భిక్షపతి, అటెండర్ బండారి పర్వతాలు విద్యార్థులు, భాస్కర్, ఆంజనేయులు, చంద్ర శేఖర్, ప్రభాకర్, హరిబాబు, మల్లారెడ్డి, రాజిరెడ్డి, ఉపేందర్ , కిషన్,అశోక్,అరుంధతి, కనకలక్ష్మి, కవిత, రాజేశ్వరి, పర్వీణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న ఎల్లమ్మ గుడి స్థలం...

కబ్జాదారుల నుండి కాపాడాలని అధికారులకు గ్రామ ప్రజల విన్నపం..

రఘునాథపల్లి మే 19 (ప్రజాజ్యోతి): రఘునాథపల్లి బస్టాండ్ సమీపంలోగల రేణుక ఎల్లమ్మ గుడి మరియు ఆవరణలో గల స్థలం గ్రామ ప్రజలకు చెందింది గ్రామ ప్రజల మనోభావాలు మరియు భక్తి భావం కలగలుపుకొని రేణుకా ఎల్లమ్మ దేవాలయం ఇక్కడ కొలువైంది . దేవాలయం ఆనుకొని ఉన్న ప్రదేశంలో గ్రామ ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు గ్రామ పంచాయతీ మరియు బాలవికాస సంస్థ ప్రోత్సాహంతో నీటి శుద్ధి యంత్రము (వాటర్ ప్లాంట్) ను ప్రజలందరి సహకారంతో ఏర్పరచుకున్నారు. గుడి, వాటర్ ప్లాంట్ పోను మిగతా స్థలంలో గ్రామ ప్రజలైన నిరుపేద కుటుంబాలు జీవనోపాధి కొరకు తోపుడుబండ్లతో వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కొంతకాలం క్రితం అధికార పార్టీ అండతో అట్టి స్థలాన్ని కబ్జా చేయడానికి కొంతమంది వ్యక్తులు యత్నించారు. గ్రామ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు కబ్జాను అడ్డుకున్నారు. కానీ కంచె చేను మేసిన విధంగా కొంతమంది జీవనోపాధి పేరిట అక్కడ స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని కబ్జా కోరుల సహాయంతో ఆ స్థలాన్ని కాజేయాలని చూస్తున్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం వెలసిన రేణుక ఎల్లమ్మ దేవాలయం జాతీయ రహదారి వెడల్పులో భాగంగా పక్కకు జరగగా జాతీయ రహదారి నిర్వహణ సంస్థ ప్రభుత్వం వారు నష్టపరిహారం కింద సుమారు 39 లక్షల రూపాయలు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం కమిటీ కి డిపాజిట్ చేయడం జరిగింది. గుడి నిర్మాణం అనంతరం పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పండుగ చేసుకోవడం జరిగింది. పండుగ జరిగే సమయంలో గుడి చుట్టూ ఉన్న చిరు వ్యాపారులు ఖాళీ చేసి పండుగ అనంతరం తిరిగి ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీ. కానీ అందుకు విరుద్ధంగా మే 2,3,4 తారీఖులలో జరిగిన పండుగకు స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్న కొంతమంది చిరు వ్యాపారులు కబ్జా కోరుల సహాయంతో ఖాళీ చేయకుండా గ్రామ పండుగకు అంతరాయం కలిగించారు. అదే కాకుండా గుడి కమిటీ సభ్యులకు కోర్టు నుండి నోటీసులు పంపుతూ అసలు ఇక్కడ దేవాలయమే లేదని కొంతమంది వ్యక్తులు ఇక్కడ దేవాలయాన్ని సృష్టించారని నోటీసులలో పేర్కొన్నారు. అసలు ఏ ఆధారంతో వారు ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకొని నోటీసులు పంపుతున్నారు అని ప్రజలు మండిపడుతున్నారు. గతంలో దేవాదాయ శాఖకు సంబంధించిన ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే వేలంవేయగా గ్రామ ప్రజలందరూ అడ్డుకొని వేలాన్ని నిలిపివేసి స్థలాన్ని కాపాడారు. అలాంటిది కబ్జాకోరుల నుండి భూమిని కాపాడుకోలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి దేవాదాయ, గ్రామ రేణుక ఎల్లమ్మ గుడి స్థలాన్ని కబ్జాకోరుల నుండి కాపాడి మతసామరస్యాన్ని కొనసాగించాలని యధావిధిగా పండుగ సమయాలలో ఖాళీ చేస్తూ అనంతరం వారు వ్యాపారం చేసుకోవచ్చని అదేవిధంగా దూప దీప నైవేద్యాలకు వారు కొంత రుసుము చెల్లిస్తూ యదా స్థానాలలో కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

బాల్య మిత్రుడికి ఆర్థిక సహాయం

రేగొండ (ప్రజా జ్యోతి) రేగొండ గ్రామానికి చెందిన సాదనపెల్లి. సమ్మయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా అతని కుమారుడు రాజు కుమార్ యొక్క చిన్ననాటి మిత్రులందరూ కలిసి 13500 రూపాయలు, మరియు 50 కేజీ ల రైస్ అందజేయడం జరిగింది. పేదరికంలో ఉన్న స్నేహితుడు ఆపదలో ఉండగా చేయూత నందించిన చిన్ననాటి మిత్రులను పలువురు అభినందించారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రజల గొంతుకని గెలిపించండి

*** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు**

మొగుళ్లపల్లి,మే ప్రజాజ్యోతి: తెలంగాణ సిద్ధించినప్పటి నుండి ప్రజల పక్షాన నిలబడి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే తీన్మార్ మల్లన్నను ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకుని..తీన్మార్ మల్లన్నకు తమరి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలి పించాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో ప్రజా స్వామ్యం తరపున పోరాడిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న నేడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉప ఎన్నికల్లో నిల వబోతున్నాడన్నారు. ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును తీన్మార్ మల్లన్నకు వేసి ప్రజల పక్షాన మాట్లాడే గొంతుకను శాసనమండలిలో నిలపాలన్నారు. ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ మా త్రమేనని, శాసనమండలిలో సైతం కాంగ్రెస్ గొంతుకలు ఉంటేనే ప్రజ లకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, యువతకు ఇలా అన్ని వర్గాల వా రికి మేలు జరుగుతుందన్నారు. పట్టభద్రులందరూ ఆలోచించాలని..మోసపూరిత మాటలకు మోసపోవద్దని, ప్రశ్నించే గొంతుకగు తీన్మార్ మల్లన్నను గెలిపించి శాసన మండలకి పంపాలన్నారు.

పీడిత ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య

*** సిపిఎం నేత నందిపాటి వెంకన్న**
*** అబ్బాయి పాలెంలో ఘనంగా నివాళులు..**

మరిపెడ,మే19(ప్రజా జ్యోతి): పీడిత ప్రజల ఆశాజ్యోతి,దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత నిస్వార్థంగా పార్టీ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప ఆదర్శవంతులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యఅని సిపిఎం నేత నందిపాటి వెంకన్న అన్నారు. ఆదివారం మరిపెడ మండలంలో అబ్బాయి పాలెం,గుండె పూడి, ఎల్లంపేట,తాళ్ల ఉకల్ , మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని పలు కేంద్రాలలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం -సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో సిపిఎం మండల కమిటీ నాయకులు నందిపాటి వెంకన్న పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెల్లూరు జిల్లా అలగాను పాడు లో ధనిక కుటుంబంలో జన్మించిన సుందరయ్య పీడత ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోశారని పేర్కొన్నారు. వ్యవసాయ కూలీలకు సన్నా, చిన్న కారు రైతుల కోసం అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. దున్నేవాడికి భూమి దక్కాలని, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు చెల్లించాలని తన సైకిల్ పై దరఖాస్తులన్నీ మూటగట్టుకొని పార్లమెంటు, అసెంబ్లీ చట్టసభలలో ప్రభుత్వంతో పోరాడి పలుజీవోలు సాధించారని తెలిపారు. పిల్లలు ఉంటే సమాజానికి సేవ చేయలేమని భావించిన ఆయన తన భార్య లీలావతికి కుటుంబ నియంత్రణ చేయించి సమాజానికి సేవలు అందించిన గొప్ప ఆదర్శ ఫ్రాయుడు సుందరయ్య అన్నారు. సుందర రామ్ రెడ్డి గా ఉన్న ఆయన భాగానికి వచ్చిన 100 ఎకరాల తన సొంత భూమిని పేదలకు పంచిపెట్టి సుందరయ్య అందరయ్యగా మారాడన్నారు. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటూ చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, బందగి, రావి నారాయణరెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి నాయకులతో వీర తెలంగాణ పోరాటంలో పనిచేశారన్నారు. కుళ్ళిపోయిన నేటి రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని సుందరయ్య కోరుకున్నారని, సుందరయ్యకు దేశ వ్యాప్తంగా లక్షలాదిమంది అభిమానులను కూడగట్టుకున్న నాయకుడు అన్నారు. దళితుల ఇళ్లల్లో ఉంటూ వారి జీవన స్థితిగతులను అధ్యయనం చేసి వారి హక్కుల కోసం పాదయాత్ర చేశారని పేర్కొన్నారు. అలాంటి మహనీయుని బాటలో నేటి యువతరం ప్రయాణించాలని వెంకన్న కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మండల అధ్యక్షులు బండా వీరస్వామి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జినక చిన్న ఉపేందర్, రాజు, సిపిఎం సిఐటియు ఎర్ర వెంకన్న, కామిడ్ల వెంకన్న, జినక రామ్మూర్తి, జామ్మూర్తి, బాష్పంగు వీరన్న, ఎడెల్లి అశోక్, తీగల పూలమ్మ, జిన్న సోమయ్య, ఉపేంద్ర, తీగల యాకయ్య, జిన్న రవి, తదితరులు ఉన్నారు.

కార్మికులు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భూపాల్ పల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, మే 19. భూపాలపల్లి పట్టణం లో భవన నిర్మాణ, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ రవితేజ అన్నారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఆవరణంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్మికులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తుందనీ భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు కూలీ పని, తాపీ మేస్త్రీ, ప్లంబర్, టైల్స్, పాల్ సీలింగ్, ఎలక్ట్రిషన్, కార్పెంటర్, తదితర కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలనీ వారు కోరారు.ఇందులో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్సి) హెల్త్ కేర్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన నిర్మాణ రంగం కార్మికులకు 53 రకాల వైద్య పరీక్షలు ఉచితంగానే చేయనున్నట్లు తెలిపారు. కార్మిక సంక్షేమ శాఖ జారీ చేసిన లేబర్ కార్డు ఉన్నవారు పరీక్షలు చేయించుకునేందుకు అర్హులని తెలిపారు. కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య పరీక్షలకు వచ్చేటప్పుడు లేబర్ కార్డుతో పాటు ఆధార్ కార్డు వెంట తీసుకుని రావాలన్నారు. ముఖ్యంగా ఆధునిక ఆరోగ్య పరీక్షలు బిపి, షుగర్, థైరాయిడ్ బ్లడ్, విటమిన్ డి, ఈసిజి, హైపటైటీస్ బి, పిఎఫ్టి, ఊపిరితిత్తుల పరీక్షలు, కాన్సర్, ఎయిడ్స్ వంటి వ్యాధులకు పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షలు చేయించుకున్న వారం రోజుల్లోపే కార్మికుల రిపోర్ట్లను మాన్యువల్గా కార్మికులకు అందించి ఆరోగ్య పరిస్థితిని వివరించనున్నట్లు తెలిపారు. ఆరోగ్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి ప్రభుత్వ దవాఖానల్లో వైద్యం అందించే ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరాల్లో పరీక్షలు చేయించుకున్న కార్మికులకు తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి పేరుతో ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్తో రూపొందించిన హెల్త్ స్క్రీనింగ్ కార్డులు ఇవ్వడంతో పాటు ఆరోగ్య వివరాలను ఆన్లైన్లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డా..శ్రీధర్ ,టెక్నిషన్స్ మైథిలీ ,సుష్మిత ,కల్పనా ,సరితా ,సాయి ,అఖిల్ ,ఆనంద్ ఇతర వైద్య బృందం పాల్గొన్నారు .

బీసీలు సామాజికంగా ఆర్థికంగా ,రాజకీయంగా అభివృద్ధి చెందాలి

•బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దు.
•బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు తరాల సంపత్.

కేసముద్రం, మే 19(ప్రజా జ్యోతి): బీసీలు సామాజికంగా ఆర్థికంగా ,రాజకీయంగా అభివృద్ధి చెందాలని బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుడు తరాల సంపత్ అన్నారు. ఈ మేరకు ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేసి అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమానతలు లేకుండా దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశంగా కాకుండా అభివృద్ధి చెందిన దేశంలో మనం చూడాలనుకుంటే దేశంలో అధిక జనాభా కలిగిన బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడు. బీసీలు సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా, అభివృద్ధి చెందాలంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు బీసీలు రాజకీయ శక్తిలో భాగమైనప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది. నేడు రాష్ట్రంలో బీసీ ఓట్లతో అధికారంలోకి వస్తున్న పార్టీలు నాయకులు బీసీలకు ఏమాత్రం మేలు చేయాలనుకున్న బీసీలకు జనాభా తమాషా ప్రకారం స్థానిక సంస్థల ఎలక్షన్లలో రిజర్వేషన్లు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో మాదిరిగా బీసీలకు 23 శాతం మాత్రమే రిజర్వేషన్లు కేటాయిస్తే రాబోయే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో సర్పంచ్ , ఎంపీటీసీలు ,జడ్పిటిసి స్థానాలు బీసీలు కోల్పోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగే అవకాశం ఉంది. కావున నేడు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలి. లేదంటే బీసీల అందరం కలిసి న్యాయం జరిగే వరకూ ఉద్యమించడం జరుగుతుందని పేర్కొన్నారు.

పేదల ఆశాజ్యోతి పుచ్చలపల్లి

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్

తొర్రూర్, మే 19 (ప్రజా జ్యోతి): పేద ,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు, బొల్లం అశోక్ అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అశోక్ పాల్గొని మాట్లాడుతూ, పీడిత ప్రజల ఆశాజ్యోతి దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత నిస్వార్థంగా పార్టీ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని వారు కొనియాడారు. ఆ రోజుల్లోనే ధనిక కుటుంబంలో జన్మించిన సుందరయ్య పీడిత ప్రజల కోసం వ్యవసాయ కూలీలకు సన్నా చిన్న కారు రైతుల కోసం అనేక పోరాటాలు నిర్వహించి దున్నేవాడికి భూమి దక్కాలని వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు చెల్లించాలని వారి పేదలను కలుపుకొని అనేక పోరాటాలు చేశారు. పిల్లలు ఉంటే సమాజానికి సేవ చేయలేమని భావించిన ఆయన భార్య లీలావతికి కుటుంబ నియంత్రణ చేయించి సమాజ సేవలు అందించిన గొప్ప ఆదర్శ దంపతులు సుందరయ్య అని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం హర్నిశలు పాటుపడుతూ, తాను నమ్మిన సిద్ధాంతాలకు చివరి వరకు కట్టుబడ్డ మహనీయుడు సుందరయ్య అని వారు తెలిపారు. మార్క్సిస్టు సైదాంతిక భావజాలంగల నేతగా ఆయన ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని సుందరయ్య జీవితం ఆదర్శవంతమైనదనీ ఈ తరం నేతలు ఆయనను మార్గదర్శకంగా తీసుకోవాలనీ పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ కార్యకర్తలు నిత్యం ప్రజలతో ఉండి వాటిని ఎండ గడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలనీ వారు కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు డోనకదుర్గయ్య, తాళ్ల వెంకటేశ్వర్లు, పున్నం సారయ్య, జంజిరాల శంకర్, కొండ రాము, తిమ్మిడి రవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ స్వార్థం వల్లే పట్టభద్రుల ఉప ఎన్నిక

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,

శాయంపేట మే 19 ప్రజా జ్యోతి: పదవుల కోసం పాకులాడే బీఆర్ఎస్ నాయకుడు పల్లా రాజేశ్వరరెడ్డి స్వార్థం వల్లే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక అనివార్యమైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికల్లో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని 1908 మంది ఓటర్ల జాబితాను శాయంపేట అబ్జర్వర్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ బుచ్చిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రులు చైతన్యవంతులని బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు బుద్ధి చెబుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ మార్క విజయ్ కుమార్ తో పాటు స్థానిక కాంగ్రెస్ నేతలు పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి అబ్బు ప్రకాశ్ రెడ్డి చిట్టి రెడ్డిరాజిరెడ్డి చిందం రవి కృష్ణమూర్తి హైదర్ రాజేందర్ రాజు చిరంజీవి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్యాండిల్ లైట్ మెమోరియల్ డే

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 19(ప్రజాజ్యోతి): క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆవరణంలో హెచ్ఐవి సోకి మరణించిన వారి జ్ఞాపకార్థం కోసం ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రతి సవంత్సరమ్ మే నెల మూడోవా ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమం అని జిల్లా ప్రధాన ఆసుపత్రి సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ బి రమేష్ వివరించడం జరిగింది తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సహకారం మరియు దిశా వారి సహకారంతో నిర్వహించడం జరిగింది ఇది ఆనవాయితీగా ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం అని వివరించారు ఇందులో భాగంగా ఐసిటిసి కౌన్సిలర్ కుసుమా రమేష్ గారు , పి పి టి సి టి కౌన్సిలర్ సరస్వతి గారు, జ్యోతి గారు,సర్వో దయ ఆర్గనైజింగ్ మానిటరింగ్ అధికారి యాకేందర్ ఎస్ ఎస్ కె ఔట్రీచ్ వర్కర్లు సర్వోదయ అవుట్రీచ్ వర్కర్లు, లింక్ వర్కర్ స్కీమ్స్ అవుట్ రీచ్ వర్కర్లు, పాజిటివ్ నెట్వర్క్ సిబ్బంది, వర్డ్ ఎన్జీవో సిబ్బంది తదితరులు వివిధ విభాగాల వైద్యులు స్వచ్ఛందంగా వచ్చి పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న ను భారీమెజార్టీ తో గెలిపించండి

*** నోముల ప్రశాంత్ యాదవ్**
*** జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ.**

కొత్తగూడ మే19 (ప్రజాజ్యోతి): పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశలమేరకు కొత్తగూడ మండల కేంద్రంలోజరిగిన సమావేశం లో కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల MLC అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను ఈ నెల 27 న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో మొదటి ప్రాధా న్యత ఓటు వేపించి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్త లు, నాయకులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహబూబా బాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నోముల ప్రశాంత్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున మండల కేంద్రం లో ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులంతా అండగా నిలవాలని కోరారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో కా ర్యకర్తలు ఎలాగైతే పనిచేశారో అదేవిధంగా తీన్మార్ మల్లన్న విజయం కోసం కృషి చేయాలని అన్నారు ఈ నెల 27 న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అనుసరిం చాల్సిన వ్యూహాల పైన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఆయన దశ దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజల కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టే తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని కార్యకర్తలను ఆయన కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల(ప్రజా జ్యోతి)మే 19, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2010 బ్యాచ్ కి సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాల ఆవరణలోజరుపుకున్నారు.120 మంది విద్యార్థులు కలిసి చదువుకున్న స్మృతులను జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనంద పరవశంతో మునిగిపోయారు కార్యక్రమానికి హెడ్మాస్టర్ సారంగపాణి, ఉపాధ్యాయులు వీర గంటి రవీందర్ నరేందర్ కార్తీక్ సరిత సదయ్య ప్రకాష్ కుమార్ రాధిక లకు ఆహ్వానించి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం గురువులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాసు రమేష్ మాటూరి లవన్ బాబు కుషన్ బాబు కట్కూరు సునీల్ దాసరపు సృజన్ టెక్ సతీష్ తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.

కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి వేడుకలు

నాంపల్లి, మే,19(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సిఐటియు కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య తన సొంత భూమిని పేదలకు పంచి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా, భూస్వాములకు వ్యతిరేకంగా, దోపిడీ అన్యాయాలకు వ్యతిరేకంగా

సామాజిక వర్గ ఉద్యమాల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జల విధానాన్ని, మార్గాన్నిఆనాడు చట్టసభల్లోప్రసంగించిన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన ఆదర్శ కమ్యూనిస్టు పితామహుడు అన్నారు. వీరతెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన పాత్ర చాలా గొప్పది అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నడవాలి రాజకీయ నాయకుడంటే ఎలా ఉండాలో ఒక నమూనాగా నిలిచారు. భారత దేశంలో దోపిడీ, అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించాలని కలలు కన్నారు. అందుకోసం తన యావజ్జీవితాన్ని అంకితం చేశారు అని ఆయన అన్నారు ఆయన ఆదర్శాలు నేటి యువతరం తీసుకొని ముందుకు నడవాలని మత రాజకీయాల్ని కుల రాజకీయాల్ని వెనక్కి కొట్టాలని డబ్బు మద్యంతో అధికారంలో ఉన్న నేటి పాలకుల విధానాలని ఎండగట్టాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సభ్యులు కర్నె వెంకన్న, కప్పెర లక్ష్మయ్య, గాదెపాక మధు, బచ్చనబోయిన వెంకటయ్య, మల్లెబోయిన సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ధన్యజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య

ఘనంగా సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలు

భూదాన్ పోచంపల్లి, మే 19 (ప్రజాజ్యోతి)

జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన ధన్యజీవి సుందరయ్య అని సీపీఎంమండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలు భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని కోదండ రామ్ రెడ్డి పెద్దన్న భవనంలో సీపీఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి మాట్లాడుతూ నేటి యువత సుందరయ్య స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని అన్నారు. ఉద్యమ ఊపిరిగా ప్రజాసేవకే అంకితమై ఆడంబరాలకు ఆర్భాటాలకు దూరంగా ఉంటూ జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు మంచాల మధు పట్టణ నాయకులు గూడూరు కృష్ణారెడ్డి బుగ్గ లక్ష్మయ్య దుబ్బాక జగన్ వడ్డేపల్లి యాదగిరి ఆలీ పొన్నమొని కృష్ణ ఉప్పునూతల యాదగిరి పాల్గొన్నారు.

పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ ఆబెద్ అలీ

భువనగిరి,మే19(ప్రజాజ్యోతి):

నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి,తీన్మార్ మల్లన్న ను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని మైనారిటీ లను కోరిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుఎండీ ఆబెద్ అలీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతుడు స్నేహ శీలి కష్ట కాలంలో సామాన్య ప్రజలను విద్యార్థులను అన్ని విధాలా, ఆదుకున్న ప్రజా సేవకుడు తీన్మార్ మల్లన్న అని కొనియాడారు అదే విధంగా, నిరుద్యోగులకు ప్రభుత్వ పరంగా ఉద్యోగాలు కల్పించేందుకు మరియు ప్రయివేట్ పాఠశాల సమస్యలు తీర్చడం లో కృషి చేయడం తో పాటు ప్రయివేట్ కళా శాలలో, పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయడం లో ప్రభుత్వం తో నేరుగా,మాట్లాడి చొరవ తీసుకుంటాడని పేర్కొన్నారు సమస్యలన్నీ పరిష్కార%శీ% కావాలంటే పట్ట బద్రులైన మైనారిటీ,మరియు ఇతర వర్గాల విద్యార్థులు ఉద్యోగులు ఉపాధ్యాయులుఅధ్యాపకులు,ప్రభుత్వ,ప్రయివేటు సంస్థల్లో పనిచేసే,పట్ట బద్రులందరూ తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మాధవరపు శంకర్ మరణం వారి కుటుంబానికి తీరని లోటు:సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు

కోదాడ రూరల్ ,మే 19:(ప్రజా జ్యోతి)

కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన మాధవరపు శంకర్ వయస్సు 58 సంవత్సరంలు శనివారం సాయంత్రం మూడు గంటల సమయంలో గుండెపోటుతో మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటు అని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం గుడిబండ గ్రామంలో ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శంకర్ కి 4గురు ఆడపిల్లల గలరు ఆ కుటుంబానికి పెద్దదిక్కు శంకర్ ఆ కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటు అని అన్నారు.ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు.వారి కుటుంబానికి ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జూలై నెలలో లోకల్ ఫైట్ భావించిన సర్కారు ..

-కనీసంగా రెండు నెలలు పట్టే చాన్స్ బీసీ కమిషన్ కనుసన్నల్లోనే...
-చీఫ్ సెక్రటరీకి ఇటీవల వరుస విజ్ఞప్తులు
-పాత గణాంకాలపై సుప్రీంకోర్టు ఆంక్షలు ప్రభుత్వం నుంచి లభించని గ్రీన్ సిగ్నల్
-జూలై చివరి వరకు స్పెషల్ ఆఫీసర్ల పాలన
-ఆగస్టుకు బీసీ కమిషన్ గడువు కంప్లీట్

నిడమనూరు,మే19(ప్రజాజ్యోతి):

-ఖరారు కాని రిజర్వేషన్లు...

సుప్రీంకోర్టు తాజా తీర్పు ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉన్నది. పాత గణాంకాలకు బదులుగా సమకాలీన వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాల్సిన బాధ్యతను స్టేట్ బీసీ కమిషన్‌కు అప్పగించింది. దీంతో గ్రామ పంచాయతీలు, వార్డులవారీగా బీసీ జనాభాను (కులాలవారీగా) అధ్యయనం చేసి వారి వెనకబాటుతనానికి అనుగుణంగా రిజర్వేషన్ ఫార్ములాను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలి.

కానీ ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడకపోవడంతో స్థానిక ఎన్నికల నిర్వహణపై సస్పెన్స్ నెలకొన్నది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిర్ణయం వెలువడి బడ్జెట్ రిలీజ్ అయితేనే ప్రభుత్వ యంత్రాంగం సహకారంతో వార్డులవారీ రిజర్వేషన్లు కొలిక్కి వచ్చే చాన్స్ ఉన్నది. బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయడానికి సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రతి వార్డులోనూ బీసీ ఓటర్ల లెక్కలు తేలాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్, మండల స్థాయిలో ఎంపీడీవోల సహకారంతో బీసీ ఓటర్ల సంఖ్య ఖరారు కావాలి. ఇంటింటి సర్వే నిర్వహించి బీసీ ఓటర్ల గణాంకాలను సేకరించాల్సి ఉంటుంది.

-ఓటర్ల డేటా కోరినా బీసీ కమిషన్...

గడిచిన మూడు పంచాయతీల ఎన్నికల ఓటర్ల డేటాను ఇవ్వాల్సిందిగా బీసీ కమిషన్ ఇప్పటికే పంచాయతీరాజ్ డిపార్టుమెంటును కోరింది. వారి దగ్గర వివరాలు ఉన్నా బీసీ కమిషన్‌కు అవి అందలేదని తెలిసింది. ఓటర్ల లిస్టు ప్రకారం సర్వే నిర్వహించాల్సి ఉంటే పంచాయతీ వార్డులవారీగా జాబితా అవసరం. ఎన్నికల కమిషన్ దగ్గర పోలింగ్ బూత్‌లవారీ డాటా మాత్రమే ఉన్నందున వార్డులవారీ జాబితాను రూపొందించడం భారీ ప్రహసనంగా మారింది. 2019లో పంచాయతీ ఎన్నికలు జరిగినా అప్పటి లెక్కలను పరిగణనలోకి తీసుకుని ఇప్పుడు ఎలక్షన్స్ నిర్వహించడం సుప్రీంకోర్టు ఉత్తర్వులకు విరుద్ధమని, తాజాగా వెనకబాటుతనాన్ని నిర్ధారించి ఆ మేరకు రిజర్వేషన్లను ఖరారు చేయాలన్నది బీసీ కమిషన్ వాదన.ఈ నెల 15న జరిగిన సమావేశంలోనూ బీసీ రిజర్వేషన్లపై చర్చ జరిపిన కమిషన్.. యాక్షన్ ప్లాన్‌పై డిస్కస్ చేసింది. ఇప్పటికే పలుమార్లు పంచాయతీరాజ్‌కు లేఖలు రాసినా అక్కడి నుంచి స్పందన లేకపోవడంతో చీఫ్ సెక్రటరీకి సైతం విన్నవించాలని నిర్ణయం తీసుకున్నది. ప్రతి గ్రామ పంచాయతీలోనూ సర్వే కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకోవాల్సి ఉన్నందున పటిష్టమైన కోఆర్డినేషన్ మెకానిజాన్ని రూపొందడం అవసరమని కమిషన్ భావిస్తున్నది. ఇందుకు సీఎస్‌ను రిక్వెస్టు చేస్తున్నది.నిర్దిష్టంగా ఏ కులం సామాజిక, రాజకీయ వెనుకబాటుతనానికి గురైందో నిర్ధారించాలన్నది సుప్రీంకోర్టు నిబంధన. దీంతో కులాలవారీగా బీసీల డాటాను తయారు చేయడం అనివార్యమవుతున్నది. ఏ గ్రామంలో ఏ కులం జనాభా ఎక్కువగా ఉన్నదో తేలితే దానికి అనుగుణంగా రిజర్వేషన్‌పై స్పష్టత ఏర్పడుతుంది. గతంలో బీసీల్లోని ఏ కులానికి ఎక్కువసార్లు ప్రాధాన్యత లభించింది? ఏ కులం వారు స్థానిక ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారు? తదితర వివరాలన్నింటినీ అటు పంచాయతీరాజ్, ఇటు స్టేట్ ఎలక్షన్ కమిషన్ నుంచి బీసీ కమిషన్ కోరుతున్నది. ఆ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ పర్సంటేజీని లెక్క కట్టాల్సి ఉంటుంది.

గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను జూన్ చివరి వరకు కంప్లీట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించినా.. ఆ దిశగా ప్రాథమిక కసరత్తు ఇంకా ప్రారంభం కాలేదు. జూలై సెకండ్ వీక్‌లో అసెంబ్లీ సెషన్ జరగనున్నందున ఆ తర్వాతే లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించనున్నట్టు సమాచారం. ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడగానే రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ నుంచి షెడ్యూలు రిలీజ్ కావచ్చని టాక్. గ్రామాల్లోని స్పెషల్ ఆఫీసర్ల పాలన జూలై చివరతో ముగుస్తున్నది. కానీ, ఇప్పటికీ బీసీ రిజర్వేషన్లు ఖరారు కాలేదు. రిజర్వేషన్లను ఖరారు చేయడానికి బీసీ కమిషన్ నోడల్ ఏజెన్సీ కావడంతో ఆ ప్రక్రియ చేపట్టడానికి కనీసంగా రెండు నెలల టైమ్ పడుతుంది.

మొత్తం బీసీ రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50% మించకుండా అన్ని పంచాయతీలు, వార్డుల నుంచి వివరాలను సేకరించి శాస్త్రీయ పద్ధతిలో ఫైనల్ చేయడం బీసీ కమిషన్ టాస్క్.

-ఈసారి మారనున్న రిజర్వేషన్లు...

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇంతకాలం ఉన్న బీసీ రిజర్వేషన్ల ఫార్ములా ఈసారి మారనున్నది. సుప్రీంకోర్టు ఉత్తర్వులతో 2021 తర్వాతి పరిస్థితులను బేరీజు వేసుకుని ఫైనల్ చేయాల్సిన అవసరం ఉన్నది. ఇప్పటికిప్పుడు వెంటనే సర్వే మొదలుపెట్టినా కనీసంగా రెండు నెలల సమయం పడుతుందన్నది బీసీ కమిషన్ వాదన. గత ఎన్నికల్లో ఖరారైన రిజర్వేషన్లు ఈసారి మారే అవకాశమున్నది. ఇప్పటికే సర్పంచ్, ఎంపీటీసీల ఎన్నికల కోసం అన్ని పార్టీల్లోని లోకల్ లీడర్లు రెడీ అవుతున్నారు. కార్యకర్తలు, అనుచరులను సన్నద్ధం చేస్తున్నారు. కానీ బీసీ రిజర్వేషన్ ఫైనల్ కాకపోవడంతో పాటు గత ఎన్నికల నాటి రిజర్వేషన్లు వర్తించకపోవడంతో కన్‌ఫ్యూజన్ నెలకొన్నది. జనరల్ స్థానాల్లో బీసీలు గెలిచిన సందర్భాలు తక్కువ కావడంతో రిజర్వేషన్ ఇప్పుడు ఆశావహులకు కీలకంగా మారింది.

నూనె కృష్ణయ్య మృతి బాధాకరం..

-కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటు...

దేవరకొండ మే 19 (ప్రజా జ్యోతి)

దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్

పార్టీ నాయకులు నూనె కృష్ణయ్య మృతి బాధాకరం మాజీ పిఎసిఎస్ చైర్మన్ నాగవరంప్రభాకర్ రావు, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ లు అన్నారు.ఆదివారం తూర్పుపల్లి గ్రామంలో కృష్ణయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించి కృష్ణయ్య కుటుంబానికి తూర్పుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ రూ.15వేయిల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కృష్ణయ్య మృతి పార్టీకి లోటు అని వారు అన్నారు.కృష్ణయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి జెల్ల రజిత రేణు గౌడ్, జనార్దన్ రావు, నూతనగంటి గోపాల్, బొడ్డుపల్లి అంతయ్య, రామేశ్వరరావు,యూత్ అంజి,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా సుందరయ్య వర్ధంతి

చిలుకూరు మండలం కొండాపురంలో సుందరయ్య చిత్రపటం వద్ద పూలమాల వేస్తున్న సీపీ ఎం నాయకులు

చిలుకూరు మే 19 (ప్రజా జ్యోతి):

మండలంలోని కొండాపురం గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువు నాయకులు మాట్లాడుతూ ప్రతి కమ్యూనిస్టు సుందరయ్య లాంటి మహనీయుడిని ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటంకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జె నరసింహారావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, మాజీ సర్పంచ్ బుడిగం రామారావు, యాదాల వీరస్వామి, కత్తిబాబు, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు

తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి వేడుకలు

మోతె మే 19 (ప్రజాజ్యోతి):

పీడిత ప్రజల ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికి ఆదర్శం,ఆచరణనియం, స్ఫూర్తిదాయకమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు.ఆదివారం మోతె మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో పీడిత ప్రజల ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో సుందరయ్య అగ్ర భాగాన నిలిచారని అన్నారు.

భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్య తన వాటాగా వచ్చిన వందలాది ఎకరాల వ్యవసాయ భూమిని పేద ప్రజలకు పంచి ఇచ్చిన ఘనత సుందరయ్య కేదక్కిందన్నారు. శాసనసభ్యునిగా,రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నిరారంబర జీవితాన్ని గడిపారని అన్నారు.సాదాసీదాగా జీవితాన్ని గడిపిన సుందరయ్య ఎంతో ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని వివరించారు .సమగ్ర భూ పంపిణీ పై, నీటి పారుదల రంగంపై అనేక పుస్తకాలు రాశారని నేటికీ అవి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

తెలంగాణ ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనినాయకత్వం వహించి ఈ ప్రాంత ప్రజలను దొరలు, భూస్వాములు, రజాకార్ల దోపిడి నుండి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేశారని అన్నారు. 1934వ సంవత్సరంలో తన సొంత గ్రామమైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా కొవ్వూరు తాలూకా అలాగానపాడు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి వ్యవసాయ కూలీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా,రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి సిపిఎం పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజాపోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శిములుకూరి గోపాల్ రెడ్డి,సిపిఎం మండల కమిటీ సభ్యులుగుంట గాని ఏసు, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, కక్కిరేణి సత్యనారాయణ, దోస పాటి శ్రీను, ఎడమ పద్మ, నాయకులుకొండ శ్రీరాములు,గురజాల వెంకన్న,ఇండ్ల వెంకన్న, గురజాల చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బీజేపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి

నాంపల్లి, మే,19(ప్రజాజ్యోతి): వరంగల్ %-% ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా పట్టభద్రుల శాసనమండలి బీజేపి అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి క్రమ సంఖ్య ఒకటిలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వ పక్షాన నిలిచి దేశ యువత భవిత కోసం, భారతదేశ ప్రతిష్టను పెంచడం కోసం అవిశ్రాంతంగా పనిచేసి మోడీకి మద్దతునిచ్చే పట్టభద్రులుగా ఈ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి, అభ్యర్థికి పట్టభద్రులు పక్షాన నిలబడి, మీ డిమాండ్లను నెరవేర్చడం కోసం, హక్కులను కాపాడడం కోసం పనిచేసే గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి అవకాశం ఇవ్వగలరని ఈ సందర్భంగా పట్టభద్రులను కోరారు.

దున్నకాలు అడ్డుకొని వంటావార్పు

సామూహిక భోజనాలు చేస్తున్నబిసి కాలనివాసులు

రాజాపేట, మే 19 (ప్రజా జ్యోతి) తమకు సంబంధించిన స్థలాన్ని అక్రమంగా దుతున్నారంటూ బీసీ కాలనీ ప్రజలు ఆదివారం దున్నకాలను అడ్డుకొని అట్టి స్థలంలో వంటావార్పు చేసి సామూహికంగా భోజనాలు చేశారు. రాజపేట మండలం బేగంపేట గ్రామ పరిధిలోని బీసీ కాలనీ వాసులు ఆదివారం తమ గోడును వెలిబుచ్చారు. సుమారు

32 సంవత్సరాల క్రితం ఓరుగంటి గాలయ్య అనే వ్యక్తి ప్రభుత్వానికి దానం చేసిన భూమిలో 34 కుటుంబాల వారు ఇల్లు కట్టుకొని నివాసముంటున్నారని, మరో 20 మందిప్లాట్లు ఉన్నాయని చెప్పారు. కాగా జెల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి తప్పులు తడకగా ఉన్న ధరణి ద్వారా అట్టి భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. ఇండ్లను తొలగిస్తామని, ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలంటూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు నివాసతులు చెబుతున్నారు. సర్వేనెంబర్ 168లో 38 గుంటల భూమిని పట్టనుండి తొలగించి న్యాయం చేయాలని బెదిరిస్తున్న శ్రీనివాస్ వ్యక్తిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై లిఖితపూర్వకంగా గతంలో కలెక్టర్ తాసిల్దార్, గ్రామపంచాయతీ కార్యదర్శి, పోలీస్ స్టేషన్ ఇతర అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. న్యాయం జరిగే వరకూ పోరాటం చేనున్నట్లు హెచ్చరించారు. ప్రాణాలు పోతేనే స్పందిస్తారా అంటూ అధికారులను హెచ్చరిస్తున్నారు.

పల్లెపల్లెకి ఉచిత వైద్యం..

వైద్య శిబిరాలను నిర్వహించిన ఆర్కే ఆసుపత్రి

భువనగిరి,మే 19(ప్రజాజ్యోతి):

భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 108వ ఉచిత వైద్య శిబిరం సిద్దిపేట, జిల్లా జగదేవ్పూర్ మండలం పీర్లపల్లి

గ్రామం నందు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ మాట్లా డుతూగ్రామ ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులను గురించిన,అవగాహన మరియు వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా మన శ్రీ ఆర్కే హాస్పిటల్ భువనగిరి పట్నం నందు స్థాపించి పది సంవత్సరాలు,పూర్తి చేసుకున్న సందర్భంగా పదవ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఈ సమ్మర్ హాలిడేస్ నందు అతి తక్కువ ఖర్చుతో స్ట్రీల కొరకు సర్జరీ సౌకర్యాలు నిర్వహిస్తు న్నట్లు,ఈ సందర్భంగా డాక్టర్ తెలియజేశారు.ఈ ఉచిత వైద్య శిబిరం నందు గ్రామ ప్రజలకు వివిధ పరీక్షలు నిర్వహించి వారికి అవసర మగు మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్,మరియు డాక్టర్ చావా ఆశ్లేష ఆస్పత్రి సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

హనుమ జయంతి విజయవంతం చేయాలి

-హనుమ జయంతి కరపత్రం ఆవిష్కరణ

హుజూర్ నగర్, మే 19 (ప్రజా జ్యోతి):

పట్టణంలోని గోవిందపురంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ ఒకటవ తేదీన హనుమ జయంతిని పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు హనుమ జయంతిలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం హనుమ జయంతి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రంగబట్రాచార్యులు, కమిటీ అధ్యక్షులు కొలపాటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు చిట్యాల అమర్నాథరెడ్డి, గౌరవ సలహాదారులు కోల నాగేశ్వరరావు, సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్త , కమిటీ సభ్యులు జనగ పిచ్చయ్య, సిగినం ఆదినారాయణ, బండారు శ్రీనివాసు, గంధం శ్రీనివాసు, గొర్రె వీరబాబు, పాలడుగు ధనుంజయ, రాజు, దేవరం రవీందర్ రెడ్డి, దేవి శెట్టి వేణు, శిరంశెట్టి గోపి, బండారు నరేష్, తోకల ప్రభాకర్, బండారు మహేష్, రెదిది వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పోతంగల్ గ్రామంలో గుండెపోటుతో
మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం

– డాక్టర్ మాజీ ఆప్షన్ సభ్యులు ఎంఏ హకీమ్

కోటగిరి, మే 19, ప్రజా జ్యోతి, పోతంగల్ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ముస్లిం వ్యక్తి రాత్రి గుండెపోటుతో హాస్పిటలకు తీసుకెళ్లే మధ్యలో ఆయన మరణించింది, ఆయన పేరు షేక్ అనీస్, ఆయన కుటుంబానికి, ఆదివారం ఆర్థిక సాయం జల్లా పల్లి యంఏ,, డాక్టర్ హకీమ్ వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ప్రకారసాన్ని సానుభూతి తెలిపారు వారి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయం గా ఐదువేల రూపాయలను అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కుటుంబం నిరుపేద కుటుంబం బతుకుదెరువు కోసం కోరుట్లలో పనిచేస్తున్నారని తెలియజేయడం ఆయన వచ్చి బాధితురాలికి మాజీ కో ఆప్షన్ సభ్యులకు తెలియజేయగా ఆయన స్పందించి ఆర్థిక సాయం అందజేశార నీ కుటుంబ సభ్యులు తెలిపారు ఓటు వేసి కోరుట్ల వెళ్లిన తర్వాత గుండెల్లో నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లే మార్గమధ్యలోని మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు శనివారం రాత్రి శవాన్ని పోతంగల్ ఆదివారం అంత్యక్రియలు నిర్వహిస్తామన్నారు యంఏ అఖిము ఆర్థిక సాయం, కార్యక్రమం ఆయనతో పోతంగల్ గ్రామం ప్రజలు, సలీం, రసూల్, పాషా బాయ్, బీర్పూర్ హామీన్, పలువురులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నందిపేట్ ప్రజ జ్యోతి : నందిపేట మండల కేంద్రంలోని నవోదయ హైస్కూల్ 2005 – 2006 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు తమ స్నేహితులందరినీ 18 సంవత్సరాల తర్వాత కలవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు తెలిపారు అలనాటి జ్ఞాపకాలను అందరు కలిసి గుర్తు చేసుకొని పాఠశాల రోజులను మర్చిపోలేమని అభివర్ణించారు తదనంతరం తమకు విద్య నేర్పిన గురువులకు సన్మానాలు చేశారు. తాము ఈ స్థాయిలో ఉండడానికి ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు రాజేందర్ కే ఎల్ ఎన్ రావు గంగాధర్ ఆనంద్ దేవన్న హనుమాన్లు గిరి మానస పల్లవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 19 మండలంలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో1999-2000 లో పది తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకోని వారి జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపు రంజిత్, కొంపల్లి నగేష్ గౌడ్, సంజీవ్, శ్రీకాంత్, గంగాధర్, రవి, గంగయ్య, రాజేష్, సాయిబాబా, బండి సంజీవ్, అన్నపూర్ణ, స్వప్న, సుజాత, సంతోషి, శ్వేత, శాలిని, తదితరులు, పాల్గొన్నారు.

23వ జూనియర్ రాష్ట్ర స్థాయి
వూషూ (మార్షల్ ఆర్ట్స్) పోటీలకు ఎంపికలు

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 19: ఈనెల 18 వ తేదీన అమట్యూర్ వూషూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా, టిటిడి కళ్యాణ మండపంలో రెండవ జూనియర్ రాష్ట్రస్థాయి వూషూ క్రీడల ఎంపికలు అమెచ్యూర్ వూషూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ %బా=% ప్రేమ్ రాజ్ గారి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా 46వ డివిజన్ కార్పొరేటర్ అక్బర్ హుస్సేన్, సీనియర్ టిఆర్ఎస్ లీడర్ రఫీ ఖురేషి, %బూ×% మహమ్మద్ తాజమల్, గన్ షూటింగ్ డైరెక్టర్ మహమ్మద్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం 22 జిల్లాల 195 మంది క్రీడాకారులు పాల్గొనగా, ఇందులో 50 మంది (బాల, బాలికలు) క్రీడాకారులను ఎంపిక చేశారు. ఇందులో 15 బంగారు, 2 రజత పతకలు సాధించి రంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో ఉండగా, 7 బంగారు, 6 రజత పతకలు సాధించి హైదరాబాద్ రెండవ స్థానంలో, 7 బంగారు, 1 రజత పతకం సాధించి నిజామాబాద్ జిల్లా మూడవ స్థానంలో ఉంది. ఎంపిక చేసిన 50 మంది క్రీడాకారులు త్వరలో జూలై 26 నుండి 31 వ తేదీలలో కోయింబత్తూరు, తమిళనాడు రాష్ట్రంలో జరిగే 23 వ జూనియర్స్ జాతీయ స్థాయి వూషూ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొననున్నారు అని అమెచ్యూర్ వూషూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ ఒమర్ గారు ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల రాష్ట్ర అధ్యక్షులు మరియు కార్యదర్శులు, జాతీయ, రాష్ట్ర స్థాయి న్యాయ నిర్ణేతలు, జిల్లా కోచ్ లు, క్రీడాకారులు తల్లి, దండ్రులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాగిరెడ్డిపేట్ మే 19(ప్రజా జ్యోతి) మండలంలోని తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం బంజారాలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి పాఠశాలలో చదివిన నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం తమకు పాఠాలు బోధించి, విద్య బుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.

రాబోయే ఐదు రోజుల్లో 95% శాతం పంట కొనుగోలు చేపడతాం

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 19. రాబోయే ఐదు రోజుల్లో 95 శాతం పంట కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చెప్పారు. ఆదివారం రామారెడ్డి మండలం పోసానిపేట ,గిద్దలో కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ చంద్రమోహన్ తో కలిసి పరిశీలించారు. అక్కడ ధాన్యం లో తేమను పరిశీలించి రైతులతో మాట్లాడి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 350 కొనుగోలు కేంద్రాల ద్వారా 46,613 మంది రైతుల నుండి 576 కోట్ల విలువ గల 2.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో 504 కోట్లు జమ చేశామని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 200 కేంద్రాలలో పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. మరో రెండు రోజుల్లో ముప్పై కేంద్రాలలో ధాన్యాన్ని , ఆ మరో రెండు రోజులలో 40 కేంద్రాలలో ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ నెలాఖరునాటికి లక్ష్యం మేరకు రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను పూర్తిగా కొనుగోలు చేస్తామని కలెక్టర్ చెప్పారు . రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం యావత్తు ధాన్యం సేకరణ ప్రక్రియలు నిమగ్నమై ఉందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో పాటు క్షేత్రస్థాయిలో తహసీల్దార్లు, సహకార శాఖ, పౌరసరఫరాల అధికారులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, మిల్లర్లతో సమన్వయం చేసుకుంటూ రైతులు ఎక్కడ ఇబ్బందులు పడకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం చేస్తున్నారని అన్నారు. ప్రతిరోజు ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్ల తో సమీక్షిస్తూ ధాన్యాన్ని కేంద్రాల నుంచి మిల్లులకు తరలిస్తున్నామని, మిల్లర్లు కూడా ఎంతో సహకరిస్తున్నారని కలెక్టర్ అన్నారు. కొన్ని మిల్లర్లు డిఫాల్ట్ గా ఉన్నాయని, ధాన్యం దించుకోవడం లేదని వస్తున్న వార్తల్లో నిజం లేదని , జిల్లా యంత్రాంగానికి పూర్తిగా సహకరిస్తున్నారని అన్నారు .మిల్లుల సామర్థ్యం మేరకు ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం తరలిస్తూ త్వరగా అన్లోడ్ అయ్యే విధంగా అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారని రైతులు అధైర్యపడవద్దని కలెక్టర్ అన్నారు. వాతావరణం పొడిగా ఉందని నాలుగైదు రోజులు వర్షాలు కురిసే అవకాశాలు లేవని రైతులు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఒకవేళ వర్షాలు పడ్డా తడిచిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తామని భరోసానిచ్చారు. . రైతులు కూడా అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని సూచించారు. తహసీల్దార్లు, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో త్వరితగతిన ధాన్యం తూకం వేసి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలిస్తారని, రైతులకు ఇబ్బంది లేకుండా వసతులు కల్పిస్తారని కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు,తహసీల్దార్, ఉప తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి నుండి హైదరాబాద్
వెళ్లి ఏబి నెగిటివ్ రక్తం గర్భిణీ స్త్రీకి అందజేత

– రక్తదాత కల్వచర్ల సంతోష్‌ను అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 19 హైదరాబాదులోని గాంధీ వైద్యశాలలో అనీమియాతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీ ఉచ్చడ తులసి (29) అత్యవసరంగా ఏబి నెగిటివ్ రక్తం అవసరం కావడంతో హైదరాబాదులోని 86 బ్లడ్ బ్యాంకులను సంప్రదించగా వారికి కావలసిన రక్తం లభించలేదు. ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలురు సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా గిద్ద గ్రామానికి చెందిన కల్వచర్ల సంతోష్ మానవతా దృక్పథంతో స్పందించి కామారెడ్డి నుండి హైదరాబాద్ వెళ్లి ఏబి నెగిటివ్ రక్తాన్ని ఎస్-ఎల్ఎంఎస్ నాగోల్ లో గల రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఎవరైనా రక్తం అవసరం ఉందని తెలియజేస్తే చాలామంది ఇవ్వడానికి ఆలోచించడం జరుగుతుందని అలాంటిది హైదరాబాదుకు వచ్చి రక్తదానం చేసిన సంతోష్ కు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది. రక్తదాత సంతోష్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ఎల్లవేళలా రక్తాన్ని అందించడం జరుగుతుందన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 19 జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ శివ సాయి పబ్లిక్ స్కూల్ లో 1991,1992 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు 32 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారికి చదువు నేర్పిన గురువులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా గురువులను సన్మానించి వారికి పూలమాలతో ఘనంగా సత్కరించి మేమంటో అందజేశారు. పూర్వ విద్యార్థులైన టువంటి 32 సంవత్సరాల తర్వాత చదువుకొని కలుసుకున్న సందర్భంగా ఒకరినొకరు పరిచయం చేసుకొని వారి యొక్క జీవితం రిత్య పరిచయం చేసుకొని మాట్లాడుకోవడం జరిగింది. వారితో చదువుకున్నటువంటి కొంతమంది విద్యార్థులు మృతి చెందడంతో వారికి ఒక్క నిమిషం పాటు మౌనం పాటించి వారికి శాంతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు గురువులను ఉద్దేశించి మాట్లాడారు మీరు చెప్పిన విద్యాబోధన ద్వారానే మేము ప్రస్తుతం ఈ స్థానంలో ఉన్నామని గుర్తు చేశారు. అనంతరం గురువులు మాట్లాడారు అప్పుడు చెప్పినప్పుడు కొంచెం మీకు బాధలా ఉండవచ్చు కానీ నేడు పూర్వా విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం పాల్గొన్నందుకు మాకు చాలా ఆనందంగా ఉందని అంతే కాకుండా మమ్ములను గుర్తుపెట్టుకుని ముఖ్యఅతిథిగా పిలిచిన విద్యార్థులను అభినందించారు. 32 సంవత్సరాల తర్వాత కూడా మమ్ములను గుర్తుపెట్టు కున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

నిజాంసాగర్‌లో కుస్తీ పోటీలు

నిజాంసాగర్ మే 19 ప్రజాజ్యోతి కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని బంజేపల్లి గ్రామంలో ఆదివారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా కుస్తీ పోటీలను గ్రామస్తులు నిర్వహించారు. మొదట హనుమాన్ మందిరంలో పూజలు చేసే మొదటి కొబ్బరికాయ కుస్తీతో పోటీలను ప్రారంభించారు. పోటీలో వివిధ మండలాలకు మరియు రాష్ట్రాలకు చెందిన మల్లయోధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోటీలను తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఘనంగా
ఊరపోచమ్మ పండగ సంబరాలు

సిరికొండ, మే 19 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామంలో ఆదివారం ఊరపోచమ్మ పండగను ఘనంగా నిర్వహించారు ముందుగా అన్ని సంఘాల వారు బోనాలతో అమ్మవారి మందిరానికి వెళ్లి మొక్కలు తీర్చుకున్నారు అనంతరం గ్రామంలో పాడిపంటలు పశుపక్షాదులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రజల పైన కోపగించుకోకుండా ఎల్లవేళల కాపాడాలని వేడుకున్నారు కార్యక్రమంలో అన్ని కుల సంఘాల సభ్యులు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణను టీఎస్ బదులుగా
టీజీగా మార్చాలని ప్రభుత్వ ఉత్తర్వులు

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 19. తెలంగాణ సంక్షిప్త పదాన్ని టీఎస్ బదులుగా టీజీ గా మార్చాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ జితీశ్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిఓలు,నోటిఫికేషన్లు, నివేదికలు, లెటర్ హెడ్ లలో టీజీ గా ఉండాలని, ప్రభుత్వ శాఖలు, సంస్థలు, ఆటనామస్ విభాగాలన్నీ దీనిని పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది అని ఆయన తెలిపారు. తెలంగాణలో ఇప్పటివరకు వాహనాల రిజిస్ట్రేషన్‌కు మాత్రమే పరిమితమైన టీజీ నిబంధన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని అధికారిక వ్యవహారాల కు వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తక్షణమే ఇది అమల్లోకి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాల మేరకు ఇకపైన 'టీఎస్' అబ్రివేషన్ స్థానంలో అధికారికంగా 'టీజీ' అని మార్చుకునేల మే 30 వ తేదీన డెడ్ లైన్‌గా ఉందని , రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటికి ఇది వర్తిస్తుందన్నారు. వెబ్‌సైట్ల తో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు, రిపోర్టుల్లో ఇకపైన 'టీజీ' పదాన్నే (అబ్రివేషన్) వినియోగించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 'టీజీ' అనే అబ్రివేషన్‌ను అధికారికంగా గుర్తించడంతో ఈ మార్పును అన్ని విభాగాలూ అమల్లోకి తెచ్చేలా ఆయా డిపార్టెమెంట్ల కార్యదర్శులు, హెచ్ఓడీలు పర్యవేక్షించాలని సీఎస్ శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారని తెలిపారు 'టీజీ' అనే అబ్రివేషన్‌ను ఇకపైన అధికారికంగా వినియోగించాలని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి కలిగిన (అటానమస్) సంస్థలు ఈ మార్పును కార్యాచరణలో పెట్టాలని అధికారులు వాడే లెటర్ హెడ్స్, రిపోర్టులు, నోటిఫికేషన్ లు, నేమ్ బోర్డులు, వెబ్‌సైట్‌లు, ఇతర అన్ని రకాల వినియోగంలో ఈ మార్పును చేపట్టాలని స్పష్టం చేశారన్నారు. దీంతో ఇప్పటివరకూ టీఎస్పీఎస్సీ (తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్), టీఎస్ఆర్టీసీ (తెలంగాణ స్టేట్ ఆర్‌టీసీ) తదితర పేర్లతో కొనసాగుతున్న సంస్థలు ఇకపైన టీజీపీఎస్సీ, టీజీఆర్టీసీ అని మార్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ వివిధ శాఖలు, విభాగాల మధ్య జరిగే అంతర్గత కరస్పాండెన్స్ (ప్రత్యుత్తరాలు)తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారంలోనూ 'టీజీ' అనే అబ్రివేషన్‌నే వినియోగించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు, విభాగాలు ఈ మార్పులు చేపట్టిన అంశంపై ఆయా శాఖల కార్యదర్శులు ఈ నెల 30 వ తేదీ లోగా సాధారణ పరిపాలన శాఖ జాయింట్ సెక్రటరీ (కోఆర్డినేషన్)కు రాతపూర్వకంగా (యాక్షన్ టేకెన్ రిపోర్టు) తెలియజేయాలని సీఎస్ తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారని, ఈ సందర్భంగా ఆన్ని కార్యాలయాల్లో టీఎస్ కు బదులు టీజీ గా మార్చి 26వ తేదీ లోగా నివేదికలు సమర్పించాలని శాఖల అధికారులను ఆదేశించారు.

నిజాంసాగర్ ప్రాజెక్టుని
పర్యాటక కేంద్రంగా మారుస్తా

నిజాంసాగర్ మే 19 ప్రజాజ్యోతి కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రాజెక్టును ఆదివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు వారితోపాటు అమెరికాకు చెందిన శాస్త్రవేత్త స్టీవ్ విలైడ్ తో ప్రాజెక్టుని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నిజాంసాగర్ ప్రాజెక్టును ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని తెలిపారు. నిజాంసాగర్ మండలంలోని పలు చోట్లను సందర్శించారు. ప్రాజెక్టు సమీపంలో ఉన్న గోల్ బంగ్లా మీదకు ఎక్కి ప్రాజెక్టు విస్తీర్ణం మరియు ప్రాజెక్టు కింది భాగంలో ఉన్న చుట్టుపక్కల గ్రామాలను చూశారు. గత పాలకుల నిర్లక్ష్యం చేసి సొంత సంబరాలు కోసమే వాడుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టివేత

జహీరాబాద్, మే 19(ప్రజా జ్యోతి న్యూస్) అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చిరాగ్ పల్లి ఎస్ఐ నరేష్ ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక సరిహద్దు ప్రాంతం చిరాగ్ పల్లి ఆర్టీవో చెక్పోస్ట్ సమీపంలో పక్కా సమాచారం మేరకు చిరాగ్ పల్లి ఎస్సై నరేష్ 280 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. GJ10TV 9244 నెంబర్ గల లారీని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరి పై కేసు నమోదు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరి పై కేసు నమోదు చేయడం జరిగిందని చిరాగ్ పల్లి ఎస్సై నరేష్ తెలిపారు. తక్కువ ధరకు వసూలు చేసిన రేషన్ బియ్యం అధిక ధరకు అమ్ముకొని అక్రమ బాటలో డబ్బులు సంపాదించు కోవాలని మరవన్ గిరిధర్ భాయి, లారీ డ్రైవరు, పద్మజ రైస్ ట్రేడర్,భీయ్యం యజమాని,కమలపతి శ్రీనివాస్ లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

94 వ మాథడిస్ట్ జాతర్లో బహుమతులు ప్రదానం చేసిన న్యాయవాది నాథనియల్

జహీరాబాద్, మే 19(ప్రజా జ్యోతి న్యూస్) పట్టణములో క్రైస్తవ ఉజ్జీవ జాతర మహోత్సవంలో భాగంగా ఆదివారం నాడు ముగింపు కార్యక్రమం సందర్భంగా జెండాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం, కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి జాతర సందర్భంగా ఆయా గ్రామాల నుంచి జెండాల ఊరేగింపుతో జాతర ప్రాంగణానికి భక్తిశ్రద్ధలతో, భజన కార్యక్రమాలతో ప్రతి గ్రామం నుంచి ఊరేగింపుగా జాతర ప్రాంగణానికి అంగరంగ వైభవంగా తీసుకురావడం ఆనవాయితీ, జాతర కమిటీ సభ్యులు గుర్తించి వారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులు ప్రదానం, జాతర్లో మొదటి బహుమతిగా రంజోల్, రెండో బహుమతిగా అల్గోల్ నిలువగా, వారికి న్యాయవాది నాథనియల్ రంజోల్, చేతుల మీదుగా బహుమతులు ప్రదానం అందచేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డి ఎస్ జాన్ వేస్లీ, రవి కుమార్, స్టాన్లిన్, క్రికెట్ కోచ్ సంపత్ కుమార్, అనంత్ నవీన్, ఇజ్రాయిల్ బాబీ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో బోర్ వేయించిన ఎక్స్ సర్వీస్ మెన్ రాజు

జహీరాబాద్ మే 19(ప్రజా జ్యోతి న్యూస్) మొగుడంపల్లి మండల కేంద్రంలో తాగునీటి సమస్య తీర్చేందుకు ఎక్స్ సర్వీస్ మెన్ రాజు సొంత ఖర్చుతో బోర్ వేయించారు. సుమారు 2 ఇంచులు నర నీరు పడటంతో మొగుడం పల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తు సామాజిక సేవకులు రాజు కు కృతజ్ఞతలు తెలిపారు, త్వరలో బోర్ కు మోటార్ బిగించి తాగునీటి కొరత లేకుండా చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు మాట్లాడుతూ గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు తన వంతు సహాయంగా బోర్ వెయ్యడం జరిగిందని, తన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగుడం పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాక్స్ ధ్ నాయకులు కొంగల్ కిష్టన్న, మాజీ సర్పంచ్ బోయిని రాములు, కమల్ రెడ్డి, లక్మిరెడ్డి,వార్డ్ మెంబర్ మల్లన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ జాతరలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

శివ్వంపేట ప్రజాజ్యోతి;శివ్వంపేట లోని బిక్య తండా గ్రామపంచాయతీలో నల్ల పోచమ్మ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటతో సుఖ సంతోషంగా జీవించాలని అమ్మవారి ని కోరుకున్నట్టు తెలిపారు,మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,బాసంపల్లి శ్రీనివాస్,మంతురి రమేష్,కోడకంచి శ్రీనివాస్,నరేష్,గౌడ సంఘం మండల అధ్యక్షులు రవీందర్ గౌడ్,జంగం వెంకటేష్,చండి వెంకటేష్,శివ ప్రసాద్,రత్నాపూర్ మహేష్, బాసంపల్లి ప్రభ లింగం గౌడ్,కముని నాగేష్.ఇసుగారి అరుణ్, ఈసరపు శ్రీనివాస్,రాజేందర్,రామచంద్ర నాయక్,బీమా,సురేష్, చౌహాన్, తిరుపతి రాథోడ్,బుచ్చ నాయక్,గన్య నాయక,పుల్ సింగ్,శ్రీనివాస్ నాయక్,రమేష్ నాయక్,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి వెంట ఉన్నారు,

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యం

-ఎఫ్ డి సి మాజీ
ఛైర్మెన్ ప్రతాపరెడ్డి

మర్కూక్ మే 19(ప్రజాజ్యోతి) మర్కుక్ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాలుకు 500 రూపాయల ఇస్తానన్న బోనస్ ను రైతు ఖాతాలో వెంటనే జమ చేయాలని మాజీ ఎఫ్ డి సి వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రాజెక్టుల పుణ్యమా ప్రస్తుతం రైతులు అధిక వడ్లు పండించారు. కానీ ఇప్పుడు పండించిన వడ్లను కొనుగోలు చేయమంటే రాష్ట్ర ప్రభుత్వం నత్తనడక నడిచినట్టు వ్యవహరిస్తుందని మండిపడ్డారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఎక్కడికక్కడే ఉండిపోయిందని, ధాన్యం తడిసిపోయి నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్న రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి రైతులకు శాపంగా మారిందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్,బిజెపి జాతీయ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ఓట్లు వేయించుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని రైతులకు ఇచ్చిన అమీల వైపు కన్నెత్తి చూడని పరిస్థితి రాష్ట్రంలో ఉందని, నాడు నేడు ఏ రోజైనా రైతుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు మాట్లాడుతూ కొన్ని చోట్ల కాంట వేసిన ధాన్యం మిల్లుకు తరలించక పోవడంతో బస్తాలు తడిసి ముద్దయ్యాయని, కల్లాల నుండి వడ్లు కొనుగోలు కేంద్రాలకు వచ్చి 20 రోజుల నుండి 30 రోజులు గడుస్తున్న పట్టించుకునే నాధుడు లేరని రైతులు ఆవేదం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, సిద్దిపేట జిల్లా మహాసభ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మ్యకల కనకయ్య, తాజా మాజీ సర్పంచులు అచ్చం గారి భాస్కర్, గడ్డం ప్రసాద్, బిఆర్ఎస్ సినియర్ నాయకులు మొర్సు కరుణాకర్ రెడ్డి, మాధవ రెడ్డి, సంతోష్ రెడ్డి,అజయ్ రెడ్డి, బాపిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఆత్మీయ సమ్మేళనం

•ఉపాధ్యాయులకు ఘన సన్మానం
•సందడిగా మంజీరా ఫంక్షన్ హాల్

పాపన్నపేట,మే 19(ప్రజాజ్యోతి): పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాపన్నపేటలోని మంజీరా ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.2004 -2005 విద్య సంవత్సరం పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు 19 ఏళ్ల తరువాత ఒక చోట చేరుకొని..ఆనాడు పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకున్నారు.పాఠాలు బోదించిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా.. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మోహన్ రాజ్ మాట్లాడారు. తల్లి దండ్రులను గౌరవించాలని,చదువుతో సమాజంలో మార్పు తీసుకురావచ్చని అన్నారు.ఆంగ్ల ఉపాధ్యాయురాలు పద్మ శ్రీ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాలలో చదువుకున్న విద్యార్థులు క్రమశిక్షణ,గౌరవంతో జీవిస్తారని,చాలా సంవత్సరాల అనంతరం విద్యార్థుల నుండి తమ రాకకై పిలుపు రావడం సంతోషకరమన్నారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.మంజీరా ఫంక్షన్ హాల్ లో సందడి నెలకొంది.ఇందులో భాగంగా..విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఆకుల బాలయ్య,ఉపాధ్యాయులు జ్ఞానోబా,రాజశేఖర్,మాధవరెడ్డి,పద్మశ్రీ,అధికార సిబ్బంది.. చంద్రహాసన్,విద్యార్థిని విద్యార్థులు,వెంకట కరుణాకర్ రెడ్డి,నిజామోద్దీన్.శ్రీరాం దుర్గయ్య,విక్రమ్ రాజ్,సురేందర్ సింగ్,శశి కాంత్,భాస్కర్ చారీ,ఖాజా పాషా,వెంకటేశం,నటరాజ్,సికిందర్,ప్రవీణ్,మంజుల,తులసి,గీతా,శిల్పారేఖ,సుప్రియ,అనిత,మంజుల తదితరులు ఉన్నారు.

సుందరయ్య జీవితం ఆదర్శనీయం

చేర్యాల ప్రజాజ్యోతి పీడిత ప్రజల ప్రియతమ నేత పుచ్చల పల్లిసుందరయ్య జీవితంఆదర్శం,ఆచరణనియం, స్ఫూర్తి దాయకమని సీపీఎం చేర్యాల మండల కార్యదర్శి వెంకట్ మావో, పట్టణ కార్యదర్శి నాగరాజు లు అన్నారు.ఆదివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలోపీడిత ప్రజల ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో సుందరయ్య అగ్ర భాగాన నిలిచారని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్యతన వాటాగా వచ్చినవందలాది ఎకరాల వ్యవసాయభూమినిపేద ప్రజలకు పంచి ఇచ్చిన ఘనత సుందరయ్య కేదక్కిందన్నారు.శాసనసభ్యునిగా,రాజ్యసభ సభ్యుడిగాపనిచేసినఎలాంటిఅవినీతికి ఆస్కారం లేకుండానిరాడంబర జీవితాన్ని గడిపారనిఅన్నారు.సాదాసీదాగా జీవితాన్ని గడిపిన సుందరయ్యఎంతో ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని అన్నారు.సమగ్ర భూ పంపిణీ పై, నీటిపారుదల రంగంపైఅనేక పుస్తకాలు రాశారనినేటికీఅవి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనినాయకత్వం వహించి ఈ ప్రాంత ప్రజలను దొరలు, భూస్వాములు, రజాకార్ల దోపిడి నుండి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేశారని అన్నారు. 1934వ సంవత్సరంలో తన సొంత గ్రామమైనఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లాకొవ్వూరు తాలూకాఅలాగానపాడు గ్రామంలోవ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించివ్యవసాయ కూలీల హక్కుల కోసంఅలుపెరుగని పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. .కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్ కుమార్,నాయకులు పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, రాళ్లబండి భాస్కర్, రమ, లావణ్య, లక్ష్మీ, నురూబీ, బోయిని మల్లేశం, ఎర్రబోస్ అశోక్, గొర్రె శ్రీనివాస్, ముస్త్యాల కుమార్,కొంగరి శ్రీదర్, ఇప్పుకాయల రాములు,రాళ్లబండి నాగభూషణం,మెర్గోజు రాంచంద్రం,మంచాల నారాయణ, తొండేగల రామచంద్రం, కాటం రాములు తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య గారి స్ఫూర్తితో పనిచేయాలి: శెట్టిపల్లి సత్తిరెడ్డి

కొమురవెల్లి,మే 19ప్రజాజ్యోతి దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 39వ వర్ధంతి సభను సిపిఎం పార్టీ కొమరవెల్లి మండల కార్యాలయంలో నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ ఉన్నత వర్గంలో పుట్టిన అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేశారని అన్నారు 1936 లోనే వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి రెక్కాడితే గాని డొక్కాడని అట్టడుగు వర్గాలైన దళితులు ఆదివాసి గిరిజనులు వృత్తిదారుల హక్కుల కోసం పోరాటాలు చేస్తూ దున్నేవాడికి భూమి కావాలనే నినాదంతో పోరాటాలు చేశారన్నారు పార్లమెంటులో ప్రతిపక్ష నేతగా అతి సాధారణంగా సైకిల్ పై పార్లమెంటుకు వెళ్లిన మహానేత అని అన్నారు పార్లమెంటులో మొదటి ప్రతిపక్ష నేతగా ఉండి దేశంలో భునది జలాల సమస్యపై ప్రభుత్వ రంగాల అభివృద్ధి లాంటి అనేక సమస్యలపై పార్లమెంటులో చర్చించి వాటి అమలు కోసం ఉద్యమాన్ని నిర్మించి అమలు చేసే దాంట్లో కీలక పాత్ర పోషించాడని ఆయన అన్నారు. కానీ ఈరోజు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని మొత్తం పైపైవేటు పరం చేస్తూ కులాల మధ్య మతాల మధ్య వైశాల్యాలు రెచ్చగొడుతూ లబ్ధి పొందాలని చూస్తున్నారని వీటికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని సుందరయ్య గారిని స్ఫూర్తిగా తీసుకొని ఈరోజు దేశంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద రామ్ సాగర్ మాజీ సర్పంచ్ తాడూరు రవీందర్ బద్దిపడగ కృష్ణారెడ్డి మండల నాయకులు సార్ల యాదయ్య దాసరి బాలస్వామి ఆరుట్ల రవీందర్ దాసరి చక్రపాణి తాడూరి భరత్ జ్యోతి సార్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

జగదేవపూర్, మే 19(ప్రజాజ్యోతి): జగదేవ్ పూర్ మండల పరిధిలోని బస్వాపూర్ , వట్టిపల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇరువురి వృద్ధుల కుటుంబాలకు మండల రజక సంఘం నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం పలువురు రజక సంఘం నాయకులు ఆయా గ్రామాల్లో పర్యటించి బస్వాపూర్ గ్రామంలో మృతి చెందిన బస్వరాజు యాదగిరి కుటుంబానికి రూ.5000 లు, వట్టిపల్లి గ్రామంలో మృతి చెందిన కొమ్మాట లక్ష్మీ కుటుంబానికి రూ.5000ల చొప్పున అందజేశారు. అనంతరం మండల రజక సంఘం ఉపాధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ అధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుంచి మండలంలోని వివిధ గ్రామాల్లోని రజక కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనందిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో రజకుల అభివృద్ధి కోసం వారిని ఐకమత్యం చేస్తూ గ్రామాల్లో వివిధ కార్యక్రమాల ద్వారా చైతన్య పరుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి, బాల్ నర్సయ్య, రాచమల్ల నర్సింలు, పాండు, కొమ్మాట సాయిబాబా, వడ్లకొండ దుర్గయ్య, బస్వరాజు యాదగిరి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యానికి బోనస్ బోగసేనా

జగదేవపూర్, మే19(ప్రజాజ్యోతి): రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను ఇచ్చి అధికారం చేపట్టారు వడ్లకు క్వింటాలుకు బోనస్ 500 రూపాయలు ఇస్తామని ప్రకటించి ఇప్పటివరకు అమలు పరచలేదు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అప్పటి సిఎం కేసీఆర్ రైతులకు అండదండగా నిలిచి కష్టకాలంలో రైతులను ఆదుకున్నారని, ప్రస్తుత ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లో విఫలమైంది. పండించిన మద్దతు ధర ప్రకటించి, ప్రకృతి కారణంగా తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి. అదేవిధంగా బోనస్సు కూడా తక్షణమే అమలుపరచాలని ప్రస్తుత ప్రభుత్వాన్ని డిమాండ్ అన్నారు.కార్యక్రమంలో మండల బి.ఆర్ఎస్ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ఎస్ గ్రామఅధ్యక్షులు, నాచారం మాజీ డైరెక్టర్ బుద్ధ నాగరాజు, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ కనకయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ మల్లేశం, తాజా మా జీ వార్డు సభ్యులు,మహేష్ కరుణాకర్, అలీమ్, గణేష్, కార్యకర్తలు భాస్కర్, మనోజ్, శ్రీనివాస్, బషీర్, ఐలయ్య, రైతులుపాల్గొన్నారు.

అకాల వర్షంతో ఆగమైన రైతన్న

శివ్వంపేట ప్రజాజ్యోతి; అకాల వర్షంతో ఆగమైన రైతన్న,శివ్వంపేట మండల వ్యాప్తంగా ఆదివారం కురిసిన వర్షంతో కల్లాలలో అరబోసిన వడ్లు గంగ పాలు అయ్యాయంటూ లబోదిబోమన్న రైతన్న,వడ్లను కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపించడంలో మండల అధికారులు విఫలమయ్యారని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేశారు,సరైన సమయానికి గోనె సంచులు రైతులకు అందించడంలోనూ,వడ్లు కొనుగోలు చేయడంలోనూ, వడ్లను రైస్ మిల్లులోకి పంపించడంలో అధికారులు విఫలం అయ్యారు ఆవేదన వ్యక్తం చేశారు,

మోటార్ వైండింగ్ జిల్లా అధ్యక్షునిగా శివశంకర్

మెదక్ ప్రజాజ్యోతి : మెదక్ జిల్లా మోటర్ వైండింగ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా శివశంకర్ (రామాయంపేట) ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ (టేక్మాల్)లను ఎన్నుకున్నట్లు రాష్ట్ర కోఆర్డినేటర్ పుట్ట రమేష్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మోటార్ వైండింగ్ యూనియన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయగా హాజరైన రాష్ట్ర కో ఆర్డినేటర్ పుట్ట మధు సమక్షంలో ఎన్నిక నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శివశంకర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు బాధ్యతతో పనిచేస్తానని అన్నారు. రాష్ట్ర కోఆర్డినేటర్లుగా ధనంజయ్ శ్రీనివాస్ షాదుల్లా రమేష్ సుధాకర్ లను ఎన్నుకున్నారు.

మోటర్ వైండింగ్ మెకానిక్ సమస్యలు పరిష్కరించాలి

మోటార్ వైండింగ్ మెకానిక్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కోఆర్డినేటర్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పుట్టా రమేష్ అన్నారు.ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని పిస్సార్ ఫంక్షన్ హాల్ లో మెదక్ జిల్లా ఆత్మగౌరవ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై పుట్టా రమేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. మెకానిక్ వృత్తి కొనసాగించే వారికి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ప్రత్యేక లోన్లు అందించాలని అన్నారు. మోటర్ వైండింగ్ వర్క్ షాప్ లకు ఉచిత కరెంటుతో పాటు 50 సంవత్సరాల పైబడిన వారికి పెన్షన్ అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విపత్తు కమిటీ చైర్మన్ చంద్రమౌళి రాష్ట్ర కోఆర్డినేటర్లు కుమారస్వామి ముఖిమ్ గంగాధర్ స్వామి అజీమ్ రామ్ రెడ్డి జగదీష్ గిరి స్వామి చిన్న కోఆర్డినేటర్లు ధనంజయ్ సుధాకర్ రమేష్ శీను శివశంకర్ ఔరంగాబాద్ స్వామి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కత్తెరపాక లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం

* బబ్బురి రాందాస్ గౌడ్

మర్కూక్ మే 19(ప్రజాజ్యోతి) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఇప్పల గూడెం గ్రామంలో కత్తెరపాక లక్ష్మి ఇటీవల వడదెబ్బకు గురై అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మి వడదెబ్బకు గురై మరణించడం బాధాకరం అని వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు వారితో పాటు వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్తదితరులు పాల్గొన్నారు.

యాలాలలో విషాదం

పిడుగు పాటుకు ముగ్గురు మృతి

యాలాల్ మే 19 ప్రజాజ్యోతి

గాలి వాన బీభత్సానికి యాలాల మండలంలో విషాదం నెలకొంది. ఆదివారం మండల పరిధిలోని బెన్నూరు, జుంటుపల్లి గ్రామాలలో పిడుగుపాటుకు ముగ్గురు మృతి చెందారు. బెన్నూర్ గ్రామంలో గొల్ల ఎంకప్ప(60), జుంటుపల్లి గ్రామంలో మంగలి శ్రీనివాస్(26), కొన్నింటి లక్ష్మప్ప(45)లు పిడుగుపాటుకు అకాల మరణం చెందడంతో ఆయా గ్రామాలలో విషాద వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యుల రోదనలు ప్రతి ఒక్కరిని కలసి వేసాయి.

పిడుగుపాటుతో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ద్వారా ఆదుకుంటాం

–తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.

తాండూరు మే 19 ప్రజా జ్యోతి:

పిడుగుపాటుకు గురై మృతి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం వచ్చినప్పుడు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలో ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షం వలన యాలాల మండలం బెన్నూర్ గ్రామానికి చెందిన హన్మప్ప (68), జుంటుపల్లి గ్రామానికి చెందిన మంగలి శ్రీనివాస్ (35) కొనింటి లక్ష్మప్ప (28)లు అనే రైతు కూలీలు పిడుగుపాటుకు గురై మృతి చెందడం బాధాకరమని గుర్తు చేశారు. మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని తాండూర్ ఆర్డీవో శ్రీనివాస రావు కు ఎమ్మెల్యే సూచించారు. వీలైనంత త్వరలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేటట్లు కృషి చేస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు . మండలంలో ఒకేరోజు పిడుగుపాటుకు గురై ముగ్గురు వ్యక్తులు ఒకే రోజు మృతి చెందడం బాధాకరమన్నారు.

పేదలకు నిత్య అన్నదానం అభినందనీయం

–తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూర్ మే 19 ప్రజా జ్యోతి :– పేదలకు నిత్య అన్నదానం చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. ఆదివారం

రోజు తాండూర్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో వేసవిని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమాన్ని తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో పేదలతో పాటు ఆకలితో ఉన్న ఎవరైనా సరే ఆకలి తీర్చేందుకు ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్, వైశ్య ఫెడరేషన్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన నిత్య అన్నదానం ఎంతోమందికి ఉపయోగపడుతుందని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో సంఘం ప్రతినిధులతో పాటు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

దోమ మే 19 (ప్రజా జ్యోతి) :

మండల కేంద్రంలోని ఎస్ జి ఫంక్షన్ హాల్ లో 1993ు94 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 30వ వార్షికోత్సవం

ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 30 సంవత్సరాల క్రితం చదువుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు చదువు చెప్పిన అప్పటి గురువులను పూజించి ఘనంగా సన్మానించారు.విద్యార్థులు ఒకరినొకరు పరిచయాలు చేసుకుంటూ తమ విద్యార్థి దశలో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. శ్రీనివాస్ కూతురు కూచిపూడి నాట్యంతో అందరిని ఆకట్టుకున్నారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులయిన బతుకమ్మ,రఫ్,సుబ్రహ్మణ్యం ఫర్ సెల్, మిరపకాయ ఫేమ్..పలు రకాల మూవీల సినీ హీరో మాలి విజయ భాస్కర్ రెడ్డి,పరిగి మన తెలంగాణ జర్నలిస్టు భీమ్ రెడ్డి లు దోమ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు కె.రాజిరెడ్డి తో కలిసి తమ పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.

బీఎన్ఐ గెలాక్సీకి బెస్ట్ చాప్టర్ అవార్డు

సినీ నటి క్రాంతి బలివాడ చేతుల మీదుగా అందజేత

శేరిలింగంపల్లి,మే19(ప్రజాజ్యోతి): అత్యుత్తమ పనితీరు కనబరిచిన బీఎన్ఐ గెలాక్సీ 'బెస్ట్ చాప్టర్ అవార్డు'ను అందుకుంది. బీఎన్ఐ హైదరాబాద్

రీజియన్ లో ప్రామిసింగ్ చాప్టర్ బీఎన్ఐ గెలాక్సీ. బంజారా హిల్స్ లోని పార్క్ హయత్ లో నిర్వహించిన వేడుకల్లో బీఎన్ఐ గెలాక్సీ అధ్యక్షుడు డాక్టర్ జీ సతీష్ కుమార్ కు రేస్ గుర్రం, సలార్ ఫేమ్ నటి క్రాంతి బలివాడ ఈ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఎన్ఐ వేడుకలలో ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు.మీలో ప్రతి ఒక్కరూ ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అన్నారు.ఇది అంత సులభమైన ప్రయాణం కాదన్నారు.దీనికి అంకితభావం, నిబద్ధత, పట్టుదల అవసరమన్నారు. ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ,అది తెచ్చే సంతృప్తి అపారమైనదన్నారు. భారతదేశ వృద్ధిలో భాగం కావడం, ఎంతో మందికి ఉపాధి అవకాశాలు అందించడం గొప్ప విషయం అన్నారు.ఒకప్పుడు వర్ధమాన వ్యాపారవేత్తనని,కానీ విధి నన్ను టాలీవుడ్కి నడిపించిందని తెలిపారు. అప్పటి నుంచి ఈ ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నానని చెప్పారు.ఈ సందర్భంగా బీఎన్ఐ గెలాక్సీ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరిన్ని విజయాల కోసం కృషి చేయడానికి ఇది స్ఫూర్తిని ఇస్తుందన్నారు. గ్రూపు ఐకమత్యంతో ముందుకు వెళ్లడానికి, వ్యాపారాలను తదుపరి స్థాయికి తీసుకు వెళ్లడానికి ఇది ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు. నాలుగేళ్ల నుంచి ఈ బీఎన్ఐ గెలాక్సీ నడుస్తుందన్నారు. ఇందులో యాభై మంది వ్యాపారులు నెట్వర్కింగ్ కార్యక్రమాల ద్వారా తమ వ్యాపారాలకు సహకరించుకుంటున్నారని తెలిపారు. పదిహేను వేల రెఫరల్లను మార్పిడి చేసుకున్నారని చెప్పారు.ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ బీఎన్ఐ గెలాక్సీ బీఎన్ఐ హైదరాబాద్లో మెరుస్తున్న ఒక నక్షత్రం అన్నారు. ఈ గ్రూప్ సభ్యుల అంకితభావం విశేషమైన విజయాలకు పేరుగాంచిందన్నారు. ఈ అవార్డు సభ్యుల కృషి, సహకారానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య ఆలోచన విధానాలతో ముందుకు సాగాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్

– ఘనంగా సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలు

యాచారం, మే 19 (ప్రజాజ్యోతి):

నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపైన, మతోన్మాదానికి వ్యతిరేకంగాను, క్రింది స్థాయి ప్రజల్లో మరిన్ని పోరాటాలను విస్తృతంగా

నిర్వహించడమే సుందరయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి మాజీ రాష్ట్ర కార్యదర్శి జగన్ అన్నారు. స్వాతంత్ర సమరయోధులు, దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో సుందరయ్య వర్ధంతి సభను మండల సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి ఆ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో భాస్కర్, జగన్ ఇతర నాయకులు మాట్లాడుతూ.. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ఆదర్శమూర్తి పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడల్లో ఆలోచన విధానాలతో ముందుకు సాగాలని పేద ప్రజల కోసం నిరంతరం పోరాడిన ఆదర్శమూర్తి, నేటి తరానికి ఆదర్శప్రాయులు అంటూ కొనియాడారు. దేశంలో విలువలతో కూడిన రాజకీయాలకు తిలోదకాలిస్తున్న నేటి భూర్జువ పార్టీలు మహానేత సుందరయ్య నిరాడంబరతను, త్యాగనిరతిని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు పీ. అంజయ్య, మండల కమిటీ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, ఆలంపల్లి జంగయ్య, యం.జే. వినోద్ కుమార్, ఫిరాటి వెంకటయ్య, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దోస్త్ అడ్మిషన్లలో 3 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

అనాధల హక్కుల అధ్యక్షులు బొక్క వెంకటయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, మే 19 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్రంలో దోస్త్ ద్వారా జరుగున్న అడ్మిషన్స్ లో అనాధలకు అన్ని కళాశాలలు, యూనివర్సిటీల్లో జివో ఎంఎస్ 47 ప్రకారం 3

శాతం రిజర్వేషన్ను కల్పించాలని కోరుతూ విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీకీ వినతి పత్రం అందజేసినట్లు అంజలీ తెలంగాణ అనాధల హక్కుల సంరక్షణ సంస్థ అధ్యక్షులు బొక్క వెంకటయ్య పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అనాధలకు అన్ని గ్రూపుల్లో బీఏ, బీఎస్సీ, ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం, ఎంబీబీఎస్ లాంటి పీజీ, పీహెచ్డీ వరకు అనాధలకు 3 శాతం రిజర్వేషన్స్ కల్పించి స్పెషల్ అడ్మిషన్ తీసుకునే విధంగా ఆన్ లైన్ లో ప్రత్యేకంగా ఒక కాలం ఏర్పాటు చేసి అనాధలకు అడ్మిషన్స్ ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సామాన్యులకు డీజీపీ అందుబాటులో ఉండాలి

అనాధ హక్కుల సంరక్షణ సంస్థ అధ్యక్షులు బొక్క వెంకటయ్య

హైదరాబాద్, మే 19 (ప్రజా జ్యోతి) :

మాజీ ఎమ్మెల్యేలు, చిన్న, చిన్న నాయకులకు డీజీపీ ఆపాయింట్మెంట్స్ దొరకుతున్నవి కానీ నిజంగా అన్యాయం జరిగినవారికి, అమాయకులకు, సామాన్యులకు అనాధలకు మాత్రం ఏమాత్రం ఆపాయింట్మెంట్ లు లేవన్నారు. కనీసం గౌరవం కూడాలేదు ఏడుస్తూ వచ్చి ఏడుస్తూ పోయే పరిస్థితి జరుగుతున్నదని అన్నారు. కావున దయచేసి ఏడుస్తూ వచ్చిన వారికి, ప్రాణహాని వున్నవారికి ఎలాంటి సమస్యలు వున్నా డీజీపీ స్పందించి న్యాయం చేయాలన్నారు. కొందరికి ఆపాయింట్మెంట్స్ ఇచ్చి కొందరికీ ఆపాయింట్మెంట్స్ ఇవ్వకపోతే ఎంతో దూర ప్రాంతాలనుండి వచ్చిన అమాయక ప్రజలను అనాధలను మోసం చేసినట్లే అన్నారు. మారుమూల గ్రామాల నుండి మండలాల నుండి జిల్లల నుండి వచ్చిన ఉదా. ఆదిలాబాద్ నుంచి వచ్చే బాధితులకు ఎలా న్యాయం జరుగుతుందని అక్కడ పోలీస్ అధికారులు న్యాయం చేయకనే డీజీపీ కార్యాలయనికి వస్తారని, ఇక్కడకుడా అదే పరిస్థితి ఉంటే అమాయకులకు ఎలా న్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, ఆసిబాబాద్ లాంటి దూరం ప్రాంతాలనుండి వచ్చే ప్రజలకు ఐదు గంటలకు ముందే డిజిపి అపాయింట్మెంట్స్ ఉన్నాయా లేవా అనేది తెలియపరచాలని అన్నారు. డీజీపీ కార్యాలయం రిసెప్షన్ అధికారులు ఆపాయింట్మెంట్స్ వున్నవి లేనివి ప్రతిరోజు మధ్యాహ్నం 3 గం. సమయం వరకు మాత్రమే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏ టైంకు అధికారులు కలుస్తారు? అదే టైం చెపితే 3 గంటల టైంలో ఎలా వస్తారు గౌరవ డీజీపీ సామాన్య ప్రజలని దృష్టిలో పెట్టుకొని అందర్నీ కలిసే విధంగా అవకాశం కలిపించి టైం కేటాయించాలని అన్నారు. డీజీపీ ఆపాయింట్మెంట్స్ వున్నారోజు ఉ.10.30.గంటల టైం నుండి 11 గం.ల లోపే ఆపాయింట్మెంట్ వున్నవి లేనివి ప్రజలకు క్లియర్ చెప్పాలన్నారు. 3 గంటలకు మాత్రమే చెప్తాము అంటే అదే టైం కు డీజీపీ కల్వకపోతే 100 కిలోమీటర్లు దూరం నుండి వచ్చినవారు ఎంత బాధపడుతారో వారిని దృష్టిలో పెట్టుకొని న్యాయం చేయాలన్నారు. కొందరు విఐపిలను, పరిచయం వున్నవారు కలుస్తున్నారు కానీ బిదాలకు మాత్రం న్యాయం జరగడం లేదు సంక్షేమ భారత రాజంగంలో అందరికి సమ న్యాయం చేసి, అందరిని సమానంగా చూడాలని కోరారు. దూరం నుంచి వచ్చిన వారికి ఇబ్బంది కలగకుండా ఉండాలని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించే డిజిపి ఇలా ప్రజలను ఇబ్బంది పెట్టడం సరైంది కాదని అన్నారు. ఫోన్ చేస్తే ఫోన్ కూడా లిఫ్ట్ చేయరని అన్నారు. ఈ ఫోన్ నెం. డీజీపీ సర్ ఆపాయింట్మెంట్స్ కు మాత్రమే వున్నదని అన్నారు. దీనికి ఫోన్ చేయండి అని చెప్తారు కానీ పెద్దలు విఐపి ఫోన్ చేస్తే మాట్లాడుతారని అన్నారు. కానీ సామాన్యప్రజలు ఫోన్ చేస్తే లేపి మాట్లాడరని డీజీపీ, సీఎం, సీస్ లు ఇలాంటి చిన్న సమస్యలని దృష్టిలో ఉంచుకొని స్పందించి న్యాయం చేయాలని అన్నారు. సామాన్యనులకు ఫోన్ లేపరు మాట్లాడారని అంటే వల్ల హక్కుల కల్లారాసినట్లే అన్నారు. కొందరు పోలీస్ అధికార్ల అవినీతి వల్లే వారి అక్రమాలవాళ్లే డీజీపీ ఆఫీస్ కు ప్రజలు వస్తారని మర్చిపోవద్దన్నారు. గౌరవ డీజీపీ సర్ స్పందించి అక్రమదారులో అవినితికి పాలు పడుతున్న కొందరు ఎస్ఐ, సీఐ, డీఎస్పీ, ఏసీపీ, ఏఎస్పీ స్థాయి అధికారులు ల్యాండ్ గ్రాబర్స్ తో కుమ్మక్కయి అమాయకులపైన, అనాధలపైన తప్పుడు చేసులు పెట్టి వేదిస్తున్నారని అన్నారు. అన్యాయంగా జైల్లో పెడుతున్నారని, ఎలాంటి తప్పులేకున్నా అమాయకులకు, అనాధలకు సంబంధించి ఇడ్లని కూల్చి వారిపైనే కేసులు పెడుతున్నారని అన్నారు. వారి పొజిషన్ కాడికి పోతే అక్రమణదారుల బాధ రక్షణ కోసం పోలీస్ స్టేషన్ కు పోతే తప్పుడు కేసుల పెట్టి పోలీస్ ల భాధ సామన్యలు, అనాధలకు తీవ్రంగా ఇబ్బందులు పడుతూ నరకం అనుభవిస్తున్నారని అన్నారు. అక్రమణ దారులు పోలీస్ అధికారుల సపోర్టతో చిత్రహింసలు పెడుతున్నారని అన్నారు. డీజీపీ సర్ దయదలిస్తే ప్రతి ఒక్కరికి చిన్నచిన్న సమస్యల వల్ల వచ్చిన ప్రతి ఒక్కరికి 24 గం. సమయంలో అందరికి న్యాయం చేయవచ్చని అన్నారు. డీజీపీ, అడిషనల్ డీజీపీ శాంతి బాధ్రతలవారు ఐజిపిలు దయదాలిస్తే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగం కేవలం సంపన్నులకు, విఐపిలకు మాత్రమే లేదని అన్నారు. దీనిపై డీజీపీ పునరలోచన చేసి, సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. తాను ఒక సమస్యపై రీసెప్షన్ దగ్గర చాలా సేపు వెయిట్ చేశానని వాపోయారు. డీజీపీ ఉన్నప్పటికీ లేరని చెప్పారని అన్నారు. సామాన్య ప్రజలకు పోలీస్ శాఖ తల్లీ, తండ్రి లాంటిదని, కానీ ఆయా శాఖలలో అధికారలు అవినీతికి పాల్పడితే పెద్దలు గౌరవ డీజీపీ సర్ రే న్యాయం చేసి ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీలు వెంటనే స్పందించి డీజీపీతో మాట్లాడి అవినీతికి పాల్పడుతున్న ఎస్ఐ, సీఐ, ఏసీపీ, డీస్పీ, ఏఎస్పీలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో అనాధలకు రక్షణ కల్పించామని బీస్ సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు అనేకసార్లు ఉమెన్ సెఫ్టి వింగ్, డీజీపీలకు అనేక సార్లు అనాధలకు రక్షణ కల్పించామని అదేశలు ఇచ్చిన ఎలాంటి న్యాయం చేయడం లేదని, స్పందన కూడా లేదన్నారు. చాలా చోట్ల పోలీస్ అధికారులు అనాధలకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని అన్నారు. దీనిపై వెంటనే స్పందించి న్యాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శాంతి భద్రతల విషయంలో ప్రజలకు న్యాయం జరగాలంటే డీజీపీ సామాన్యులకు కూడా అందుబాటులో ఉండాలని అంజలీ తెలంగాణ అనాధ హక్కుల సంరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బొక్క వెంకటయ్య అన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానమే, కానీ న్యాయం మాత్రం సామాన్యులకు, అనాధలకు ఎక్కడ కూడా జరగడం లేదని ఆరోపించారు.



జహీరాబాద్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

–పార్టీలకు అతీతంగా అందరి అభిమానాన్ని చూరగొన్న పాటిల్ గెలుపు పక్కా

–అందోల్ నియోజకవర్గ కన్వీనర్ మఠం చంద్రశేఖర్

అందోల్, మే19 (ప్రజాజ్యోతి):

ఈ సారి జహీరాబాద్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం అని, పార్టీలకు అతీతంగా అందరి అభిమానాన్ని చూరగొన్న పాటిల్ గెలుపు పక్కా అన్నారు బిజెపి అందోల్ నియోజకవర్గ కన్వీనర్ మఠం చంద్రశేఖర్. జూన్ 4న వెలువడే పార్లమెంటు ఫలితాల గురించి

నియోజకవర్గ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ ప్రజాజ్యోతి తో మాట్లాడుతూ భారత దేశ గతిని మార్చిన ప్రధాని మోడీ గడిచిన పదేళ్లలో చేసిన అభివృద్ధికి రెఫరెండం లాంటివి ఈ పార్లమెంటు ఎన్నికలని అన్నారు. ప్రపంచ దేశాలు సైతం మోడీ జపం చేస్తున్నాయి. మోడీ దేశ ప్రతిష్ట ను పెంచి, అగ్ర దేశాల సరసన నిలిపి మన దేశ కీర్తిని ఇనుమడింప చేసారు. మోడీ నాయకత్వంలో దేశం బలంగా ఉందని ప్రజలు నమ్ముతున్నారు. మరో మారు మోడీ ప్రదాని కావాలని ప్రజలంతా పార్టీలకు అతీతంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసారు. ఇక్కడ ఎవరున్నా ఢిల్లీలో మోడీ ఉండాలని ప్రజలు కోరుకున్నారు. అందుకే పార్టీలకు అతీతంగా బిజెపికి పట్టం కడుతుతున్నారు. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనే నినాదంతో పార్లమెంటు ఎన్నికల బరిలోకి దిగిన భారతీయ జనతా పార్టీ ఆశించిన ఫలితాలు తప్పకుండా సాధిస్తుందన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి రెండంకెల స్థానాలు గెలుచుకుంటుందని, అందులో జహీరాబాద్ కచ్చితంగా ఉంటుందని, జహీరాబాద్ గడ్డపై తొలిసారి బిజెపి జెండా ఎగరబోతుందని ధీమా వ్యక్తం చేసారు.

లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటుతాం

రాష్ట్రంలో త్వరలో రానున్న స్తానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అంచనాలకు మించి మెజారిటీ స్తానాలు గెలుచుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో లోకల్ బాడీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మా పార్టీ యువసైనికులమంతా సిద్ధంగా ఉన్నాం. యువకులు స్తానిక సంస్థల ఎన్నికల్లో కీలకం కానున్నారు. బిజెపికి యువత బలం పుష్కలంగా ఉంది. నియోజకవర్గంలో మా పార్టీ తరుపున పోటీ చేసేవారిలో యువకులకే పెద్దపీట ఉంటుంది. సర్పంచులుగా, ఎంపిటీసీలుగా, జడ్పీటీసీలుగా రాష్ట్ర మరియు దేశ అభివృద్ధికై యువకులు రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆ దిశగా అవకాశాలు కల్పించి యువతకు చక్కటి మార్గనిర్దేశం చేయుటకై భారతీయ జనతా పార్టీ మంచి వేదిక అవుతుందని ప్రజలంతా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని ఆదరించాలని ఈ సందర్భంగా కోరారు.

అన్నమయ్య సంగీత నృత్య ఉత్సవాలలో హంసిని ప్రతిభ

కొడిమ్యాల,మే 19,(ప్రజాజ్యోతి): తాళ్లపాక అన్నమాచార్య 116వ జయంతిని పురస్కరించుకొని తిరుపతి లోని మహతి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన అన్నమయ్య సంగీత నృత్యోత్సవాలలో కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొట్టాల హంసిని రెడ్డి ప్రతిభను కనబరిచింది.చేతిలో దీపాలతో రింగును బ్యాలెన్స్ చేస్తూ...బిందెపై హంసిని చేసిన నృత్యం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది.హంసిని నాట్య ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు ప్రత్యేక మెమెంటో అందించి అభినందించారు.గతంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పురస్కారాలలో హంసిని జగిత్యాల జిల్లా బెస్ట్ డాన్సర్ గా అవార్డును పొందింది. కార్యక్రమంలో అన్నమయ్య వంశీయులు తాళ్లపాక హరినారాయణచార్యులు, తిరుపతి డిప్యూటీ మేయర్, టీటీడీ బోర్డు సభ్యులు, పుర ప్రముఖులు, నృత్య ఆచార్యులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

– ఫైనాన్షియల్ లిటరసీ ప్రతినిధి సంధ్య

గోదావరిఖని, మే 19 (ప్రజా జ్యోతి) మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ ప్రతినిధి సంధ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం గౌతమి నగర్ గౌతమి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ లో మహిళలకు ఆర్థిక అక్షరాస్యత,సాధికారత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ మహిళ సాధికారత సాధించడం ప్రతి ఒక్కరి భాధ్యత అని,అందుకు ప్రతి ఒక్క మహిళ తమ వంతు కృషి చేయాలని కోరారు.మహిళా చట్టాలు, మహిళల పై జరుగుతున్న అన్యాయాలు, బాలికల చదువు, మహిళా సాధికారిత పెంపొందించే అంశంపై ఆమె వివరించారు.ఆర్థిక అక్షరాస్యతోనే చైతన్యం కలుగుతుందని,వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, బడ్జెట్,పెట్టుబడి వంటి ఆర్థిక నైపుణ్యాలను అర్థం చేసుకొని సమర్థవంతంగా ఉపయోగించుకోవలని సూచించారు. ఆర్థిక ద్రవ్యోల్బణంపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల పై అవగాహన కల్పిస్తూ వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివిధ రకాల లోన్స్,అగ్రికల్చర్ లోన్స్ పై వివరించారు. బాలికల చదువు,దాని ప్రాముఖ్యత ను వివరించారు. సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ ,సీనియర్ సిటిజన్స్ పై తెలిపారు. ఉమెన్ డెవలప్మెంట్ స్కిల్స్ వ్యవస్థాకులు సోమారపు లావణ్య శిక్షణ మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి. శిరీష ట్రైనర్, మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

కోనుగోలు కేంద్రాలను పరిశీలించిన బీజేపీ నాయకులు

రుద్రంగి మే 19 ప్రజా జ్యోతి: రుద్రంగి మండల కేంద్రంలోని వడ్ల కళ్ళలను బీజేపీ రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు ఆదివారం పరిశీలించాను.. వారు మాట్లాడుతూ దాదాపు రెండు నెలల నుంచి రైతులు ఇక్కడ ధాన్యాన్ని నిలువ చేసింద్రు, కొనుగోలు చేయకపోవడం వల్ల ధాన్యాలు తడిచి మొలకలు వచ్చినాయినీ,తక్షణమే తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు..ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేయబొతున్నాం.. కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా అని చెప్పి రైతులను బార్బత్ చేస్తుందని,ఇది ప్రకృతి వైపరీత్యం కాదు,ఇది ప్రభుత్వ వైఫల్యం అని మేం ఖండిస్తున్నాం అన్నారు..రైతు ఎంతో కష్టపడి ఆరు గళం శ్రమించి వాతావరణం అనుకూలించి చివరకు పంట చేతికి వస్తే నిలువ చేసిన ధాన్యం సరైన సమయంలో కొనుగోలు చేయకపోతే అకాల వర్షాల వల్ల నష్టపోతే రైతులు ఎక్కడ పోవాలి అని,రైతులను ఆదుకోవాలి,తక్షణమే పెట్టుబడి సహాయం పదిహేను వేలు,రైతు కూలీలకు పన్నెండు వేలు, ఎకరానికి ఐదు వందలు బోనస్, రెండు లక్షల ఋణమాపి చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్,మండల అధ్యక్షులు అల్లూరి అశోక్ రెడ్డి,సీనియర్ నాయకులు పడాల గణేష్,అల్లూరి రవీందర్ రెడ్డి,పండుగు గంగాధర్, నెవూరి కిషన్,మోతే నితిన్,కంటే నవీన్,మర్రిపెల్లి దశరథం,ధర్నా దేవయ్య, నంద్యాడపు తిరుపతి,బాల కిషన్ రావు,రాచకొండ గంగా నర్సయ్య,మర్రిపెల్లి లక్ష్మి రాజం, పడల పవన్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు..

ఆపరేషన్ కగార్‌ని తక్షణమే నిలిపివేయాలి

– ఆదివాసుల పై బీజేపీ దాడులు ఆపాలి

– న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు కృష్ణ

గోదావరిఖని, మే 19 (ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వం ఆదివాసులపై జరుపుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని సిపిఐ (ఎంఎల్)డెమోక్రసీ జిల్లా నాయకులు కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్,బిజెపి ఫాసిస్టు ప్రభుత్వం గత ఐదు నెలలుగా ఆపరేషన్ కగారు పేరుతో చతిస్గడ్ అడవి ప్రాంతాల్లో 120 మందికి పైగా గిరిజనులను బూటకపు ఎన్కౌంటర్ లో హత్య చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.గిరిజన మహిళలు పసి పిల్లలను క్రూరంగా కాల్చి చంపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.మోడీ, షా ప్రభుత్వం 2024 చివరి వరకు దేశంలో మావోయిస్టు పార్టీని, విప్లవ సంస్థలు లేకుండా చేస్తామని ప్రకటించిందన్నారు. గత 58 సంవత్సరాలుగా దేశంలో పాలకవర్గాలు విప్లవ సంస్థల పార్టీలను లేకుండా చేసేందుకు బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో వేలాదిమందిని హత్య చేసిందన్నారు. విప్లవ సంస్థలను నిషేధించింది అర్బన్ నక్సలైట్ల పేరుతో ఎన్ ఎ ఐ,యూ ఏ పి ఏ కేసులను పెట్టి జైలుకు పంపిందని మండిపడ్డారు.పాలకవర్గాలు విప్లవ సంస్థల కార్యక్రమాలను శాంతిభద్రతల సమస్యగా చూడడం సరైనది కాదని,విప్లవ సంస్థల భావాలు, లక్ష్యం ప్రజల ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలపై పోరాడుతుందన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు దోపిడీ, పీడనలు ఉన్నంతకాలం విప్లవ సంస్థలు,విప్లవ ఉద్యమాలు ఉంటాయని స్పష్టం చేశారు.ఎవరు అంతం చేయలేరని థీమా వ్యక్తం చేశారు.16 రాష్ట్రాలలో విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకు బిజెపి ప్రభుత్వం గిరిజనులపై యుద్ధం ప్రకటించిందని విమర్శించారు. గిరిజనులను అడవి నుండి వెళ్లగొట్టి ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యం గా పనిచేస్తుందన్నారు. ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించలేని బిజెపి ప్రభుత్వం సమ సమాజ స్థాపన లక్ష్యంగా పనిచేస్తున్న మావోయిస్టు పార్టీ విప్లవ సంస్థలపై నిషేధం, నిర్బంధం,బూటకపు ఎన్కౌంటర్లతో హత్యలు చేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఈ నరేష్ , ఏ వెంకన్న, బి అశోక్, చిలుక శంకర్, కాదాసి లింగమూర్తి, ఎం దుర్గయ్య, కొంద్రం మొగిలి, బి బుచ్చయ్య, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎడ్ల రవికుమార్,కే ఎల్లయ్య ,డి రాజేశం, ఎన్ రాజేందర్, ఎస్ రమేష్, కాంపెల్లి మల్లేశం పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యం కాదు ప్రభుత్వ వైఫల్యమే

– కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపాటు

– బీజేపీ నాయకుడు డాక్టర్ చెన్నమనేని వికాస్

కథలాపూర్, మే 19(ప్రజాజ్యోతి): ప్రకృతి ప్రకోపించడం వల్ల రైతుల ఇబ్బందులు పడుతున్నారని అందరూ అనుకుంటున్నారు. కానీ ఇది అవాస్తవమని సకాలంలో ధాన్యం కొనుగోలు చేపట్టకపోవడం పూర్తిగా ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ నష్టపోతున్నారని వేములవాడ నియోజకవర్గ బిజేపి నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండిన ధాన్యాన్నే సకాలంలో కొనుగోలు చేయలేని ప్రభుత్వం ఇప్పుడు తడిసిన ధాన్యాన్ని కొంటామని మొక్కుబడి హామీలిస్తున్నదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయకపోతే రోడ్డెక్కి ధర్నా చేస్తానని హెచ్చరించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసిపోయిందని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బాధ్యత ప్రభుత్వానిదే అని అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఇప్పుడు ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. రైతు భరోసా, రుణమాఫీ వంటివి వెంటనే అమలు చేయాలని కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మరణించిన యాటకర్ల అమృత కుటుంబాన్ని పరామర్శించారు. పోసానిపేట గ్రామంలో నాయకులతో కలిసి ముచ్చటించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు కంటే సత్యనారాయణ, సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాస్ రావు, మేడిపెల్లి బిజేపి మండలాధ్యక్షుడు ముంజ శ్రీనివాస్ గౌడ్, నాయకులు గాంధారి శ్రీనివాస్, మల్యాల మారుతి, కాసోజి ప్రతాప్, కోడిపెల్లి అనీల్ రెడ్డి, ధర్మపురి జలంధర్, పాలేపు నరేష్, బండ రాజం, కల్లూరి నడిపి మల్లేశం, గొల్లపల్లి మల్లయ్య, పడకంటి శ్రీధర్, యాటకర్ల అశోక్, ప్రవీణ్ గౌడ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

డీసీసీ మైనారిటీ సెల్ కార్యదర్శిగా మహమ్మద్ రఫీ నియామకం

మల్లాపూర్ మే19,ప్రజాజ్యోతి: జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కార్యదర్శిగా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలకేంద్రం కు చెందిన మహమ్మద్ రఫీని జిల్లా అధ్యక్షుడు సిరాజుద్దీన్ మన్సూర్ నియమించారు.ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నియామక పత్రాన్ని కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో జరిగిన ఒక కార్యక్రమంలో అందజేశారు.తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు మహమ్మద్ రఫీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా

– నకిలీ విత్తనాలను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు

– అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్ష

– నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు

– రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 19: నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తామని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఎం మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోతున్నారన్నారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుందని,. వారిని అరికట్టడం లో భాగంగా వ్యవసాయశాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోగల విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని,. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగిందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని,. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడం, మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేశామన్నారు. నకిలీ విత్తన అక్రమార్కులు అంతటివారైనా ఉపేక్షించకుండా పీడియాక్ట్ అమలు కు జాబితా కూడా సిద్ధం చేయడం జరుగుతుంది అని సీపీ తెలిపారు.

గల్ఫ్ మృతుడి కుటుంబానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భరోసా

– దుబాయ్‌లో మృతి చెందిన భూమల్ల గణేష్ క్యాంపు సందర్శన

– మృతదేహం స్వగ్రామానికి చేరేలా కృషి

వేములవాడ, మే 19, (ప్రజాజ్యోతి): ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దుబాయిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా దుబాయ్ లో ప్రమాదవశాత్తు మృతి చెందిన భీమారం మండలం మోత్కురావుపేట్ గ్రామానికి చెందిన భూమల్ల గణేష్ (25) కంపనీకి వెళ్లి క్యాంప్ బాస్ విజయ్ ని కలిసి గణేష్ అకాల మరణ కారణాలను అడిగి తెలుసుకున్నారు. సదరు మృతుడి రూమ్ కి వెళ్ళి అతని బెడ్ చూసి భావోద్వేగం చెందారు. అనంతరం క్యాంప్ బాస్ విజయ్ ని తీసుకొని సదరు పోలీస్ స్టేషన్ కి వెళ్లి రిపోర్ట్ త్వరగా ఇప్పించాలని అధికారులను కోరారు. ఈ కేసును ఫాలో అప్ చేస్తున్న జేఎడబ్ల్యూఏసీ యూఏఈ ఉపాధ్యక్షుడు కోరేపు మల్లేష్, కంపనీ హెచ్ఆర్ విజయ్ టీమ్ తో యథావిధిగా కమ్యూనికేషన్ చేసి, త్వరగా బాడీ పంపే ఏర్పాట్లు చేయాలని కోరారు. మృతదేహం స్వగ్రామానికి చేరేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గణేష్ కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఎడబ్ల్యూఏసీ యూఏఈ అధ్యక్షులు రవి కటుకం, రుద్రంగి మండల అధ్యక్షుడు బొల్లి కుమార్, మోతె బాబు, నరేష్ బుక, గగన్ ఆకుల, రాజు తదితరులు ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గోదావరిఖని, మే 19 (ప్రజా జ్యోతి) మూడు దశాబ్దాల క్రితం వారు ఒకే పాఠశాలలో విద్యార్థులు నేర్చుకున్నారు. పదేళ్లపాటు కలిసి ఆడుకున్నారు. తర్వాత ఉన్నత చదువులు చదువుకున్నారు. వివాహం చేసుకొని జీవితంలో స్థిరపడ్డారు గోదావరిఖని అనిత ఉన్నత పాఠశాల 1994-95 పదవ తరగతి విద్యార్థులు. ఆదివారం స్థానిక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో అనిత ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. సుమారు 100 మంది పైగా విద్యార్థులు హాజరై ఒకరినొకరు కష్టసుఖాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆడి పాడి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమానులు వెంకటరెడ్డి, అధ్యాపకులు దేవానంద్, అశోక్,హరినాథ్ శర్మ, రాధాకృష్ణ, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

రుద్రవరం సింగిల్ విండో పరిధిలో ధాన్యం కొనుగోళ్లు

– సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు

వేములవాడ, మే 19, (ప్రజాజ్యోతి): వేములవాడ మండలం

రుద్రవరం సింగిల్ విండో పరిధిలో రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు తెలిపారు. ఈ సందర్భంగా రుద్రవరం సింగిల్ విండో డైరెక్టర్లకి, ప్రజా ప్రతినిధులకి, ప్రభుత్వ అధికారులకు, ధాన్యం మిల్లు యజమాలకి, లారీ యజమానులకి, రవాణా చేయడానికి సహకరించిన హమాలిలకి రేగులపాటి కృష్ణదేవరావు కృతజ్ఞాతలు తెలిపారు.

నిర్విఘ్నంగా మై వేములవాడ ట్రస్ట్ సేవలు

– అన్నార్తులు, పేదలకు అన్నదానం

వేములవాడ, మే 19, (ప్రజాజ్యోతి): మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. ఆదివారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు ట్రస్ట్ సభ్యులు అన్నదానం చేశారు. అన్నదాతలుగా నేరెళ్ళ ప్రసన్న సందీప్ (పండు) దంపతులు, చిలుక కావ్య దేవదాస్ దంపతులు, శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతుల సహకారంతో అన్నదాన సేవలు నిర్వహించడం జరిగిందని ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పసూల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, మే 19, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు వేకువజామునే ఆలయానికి చేరుకొని, రాజన్నకు ఎంతో ప్రీతిదాయకమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు. అనంతరం క్యూలైన్లలో వేచివుండి స్వామివారిని దర్శించుకున్నారు. తమ మొక్కుబడుల కింద స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. తమ గండాలు తొలగిపోవాలని గండా ధీపంలో నూనె పోసి స్వామి వారిని వేడుకున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించారు.

సుందరయ్య 39వ వర్ధంతి సభ

పేదలకు భూమి పంచిన చరిత్ర కమ్యూనిస్టులది

పెనుబల్లి, మే 19 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండలం వియం బంజర కేంద్రంలోని సిపిఎం కార్యాలయం నందు సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు ఆధ్వర్యంలో పెనుబల్లి మండల అధ్యక్షులు గాయం తిరుపతిరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర

రాజేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా చలమాల విఠల్రావు మాట్లాడుతూ పెనుబల్లి మండలంలో 5000 ఎకరాలకు పోడు భూములకు పట్టాలు ఇప్పించిన ఘనత సిపిఎం పార్టీ దేనని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు అన్నారు. నైజాం నవాబ్ కి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటాన్ని సాగించి వేలాది గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాన్ని నెలకొల్పిన చరిత్ర సుందరయ్యది అన్నారు. పెనుబల్లి మండలం లో 15 గ్రామాల్లో ప్రజలను సమీకరించి పోడు చేయించి పట్టాలిప్పించిన ఘనత ఎర్రజెండా దిదన్నారు. ప్రజలకు వైద్యం విద్యా అందించాల్సిన పాలకులు పట్టించుకోకపోవడం వలన పేదలు మరింత సంక్షోభంలో పడి కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పేదల అభ్యుదయ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్న వ్యక్తి కామ్రేడ్ సుందరయ్య అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు వంగా గిరిజాపతి, తాండ్ర రాజేశ్వరరావు, చలమాల నరసింహారావు, చిరంజీవి, కండే సత్యం, నాగమణి, రామచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి సభ

చర్ల, మే 19, ప్రజాజ్యోతి :
చర్ల మండల కేంద్రంలో కామ్రేడ్ బి. ఎస్. రామయ్య భవన్లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు అధ్యక్షతన జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి సభలో సిపిఎం సీనియర్ నాయకులు ఉయిక

రామకృష్ణ జండా ఆవిష్కరణ చేశారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో తెలంగాణ సాయుధ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఆవిర్భవ నాయకులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య . ప్రజాసేవ ఊపిరిగా, ప్రజల కోసం పోరాటం చేసిన నాయకుడని సిపిఎం సిద్ధాంతం ప్రజలు తీసుకెళ్లిన వ్యక్తిని, పిల్లలు పుడితే ప్రజాసేవ చేయలేరని, పిల్లలను కనకుండా ప్రజాసేవకే తమ జీవితాన్ని అంకితమిచ్చిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. సిపిఎం పార్టీ పట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పూర్తి మద్దతుగా తెలియజేస్తున్నామని అన్నారు. బిజెపి ఆర్థిక విధానవలన దేశాన్ని సర్వనాశనం చేశారని, కులమత వర్గాల పేరుతో ప్రజలలో విద్వేషాలు రెచ్చగొట్టి ,అల్లర్లు సృష్టిస్తున్నారని తెలియజేశారు. బిజెపి పాలనలో సంపన్న వర్గాలకే న్యాయం జరిగిందని, బీద వర్గాలనుమరింత బీద వర్గాలుగా తయారు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.బ్రహ్మచారి, మండల కమిటీ సభ్యులు కారం నరేష్, పొడుపుగంటి సమ్మక్క, బందెల చంటి, దొడ్డి హరినాగ వర్మ, తాటి నాగలక్ష్మి, మాజీ సర్పంచ్ ఉయికా రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ సోంధి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

- రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కేటీఆర్ ప్రచారం
- సేవ చేయాలని వచ్చిన రాకేష్ రెడ్డి ని ఆశీర్వదించాలి
-బీఆర్ఎస్ ఎంపీ నామ నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి మే 19 ప్రజా జ్యోతి.
ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, నిర్వహించనున్న ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని లోక్ సభలో పార్టీ నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో పార్టీ కార్యకర్తలను, నాయకులను, పట్టభద్రులను కోరారు. ఉదయం 10 గంటలకు ఇల్లందు నియోజకవర్గంలో పర్యటించి, సింగరేణి జేకే గ్రౌండ్స్ లో జరిగే పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు కొత్తగూడెం క్లబ్ లో జరిగే నియోజకవర్గ పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొని, పట్టభద్రుల నుద్దేశించి మాట్లాడతారని చెప్పారు. తర్వాత సాయంత్రం 4 గంటలకు ఖమ్మం ఎస్బిఐటి కాలేజ్ లో జరిగే ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొని, దిశా నిర్దేశం చేస్తారని నామ నాగేశ్వరరావు తెలిపారు. బ్యాలెట్ పేపర్ లోని మూడో నెంబర్ క్రమ సంఖ్య లో రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని నామ గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఉన్నత విద్యా వంతుడు రాకేష్ రెడ్డి అన్నారు. సేవ చేయాలనే ఉన్నత ఆశయంతో రాజకీయాల్లో కి వచ్చిన రాకేష్ రెడ్డిని ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. యువతలో, విద్యావంతుల్లో మంచి పట్టు ఉండడంతో కేసీఆర్ రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారని చెప్పారు. ప్రజా సేవ కోసం ఎంతో ఉన్నత లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన్ని గెలిపించి, చట్ట సభల్లో కొట్లాడే అవకాశం కల్పించాలని కోరారు. ఎంతో కష్ట పడి చదువుకుని పైకి వచ్చిన ఆయనకి పేదింటి కష్టాలు తెలుసన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు, అన్ని రంగాల్లో ని పట్టభద్రుల సమస్యలు తెలుసని నామ పేర్కొన్నారు.

సొంత పార్టీలోనే తీవ్ర అవమానాలు, వర్గపోరు

మదన్ లాల్ ను సస్పెండ్ చేయాలి

గిరిబాబు నియామకం సమంజసమే: ఎంపీపీ మాలోత్ శకుంతల

కారేపల్లి, మే19, ప్రజా జ్యోతి:
వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే భానోత్ మదన్ లాల్ వైఖరితో బిఆర్ఎస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని సింగరేణి మండలం ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ అన్నారు. ఆదివారం సింగరేణి మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభివృద్ధి చెందాలంటే మదన్లాల్ ను సస్పెండ్ చేయడం ఒకటే మార్గం అని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే మాపై కావాలని కక్షగట్టి ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.
ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిగా నియమితులైన లాకావత్ గిరిబాబు నియామకం సరైనదేనని, గతంలో ఇతర పార్టీలలో పనిచేసిన అనేకమంది బిఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ కోసం కృషి చేశారని అదే పంథాలో లాకావత్ గిరిబాబు సైతం బిఆర్ఎస్ అభివృద్ధి కోసం కృషి చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. లాకావత్ గిరిబాబును గుర్తించిన బిఆర్ఎస్ అధిష్టానం ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిగా నియమించింది అన్నారు. ఈ విషయంలో అనవసరంగా మదన్లాల్ వర్గీయులు రాద్ధాంతం చేస్తూ ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ పై విష ప్రచారం చేయడం తగదన్నారు. సమస్య ఉంటే పార్టీలో అంతర్గతంగా చర్చించుకోవాలని, అవసరమైతే అధినాయకత్వానికి ఫిర్యాదు చేసుకోవాల్సింది పోయి నిత్యం తన వర్గీయులతో సామాజిక మాధ్యమాల్లో జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ రావు పై తప్పుడు ప్రచార నిర్వహిస్తూ పార్టీ పరువును దిగజార్చుతున్నారన్నారు. వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మదన్లాల్ వైఖరితో మొదటి నుంచి పార్టీకి తీవ్ర నష్ట వాటిల్లుతుందన్నారు. 2014లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దయతో శాసనసభ్యుడిగా గెలిచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వెన్నుపోటు పొడిచి బిఆర్ఎస్ లో చేరారు అన్నారు. ఆ తర్వాత పార్టీ టికెట్ ఇచ్చిన ప్రజా వ్యతిరేకతతో ఓడిపోయారని, మరల 2023 ఎన్నికలలో తప్పుడు నివేదికలతో రాముల నాయక్ కు రావాల్సిన టికెట్ను మదన్లాల్ పొందారన్నారు. అయినా పార్టీ, రాములు నాయక్ ఆదేశాలతో నిస్వార్థంగా మదన్ లాల్ గెలుపు కోసం పనిచేసినా, తీవ్రమైన అవమానాలు ఎదుర్కొన్నామని ప్రతిసారి ఇదే విధమైన పద్ధతిని అవలంబిస్తూ ఇబ్బందులకు గురిచేశారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తన వర్గాన్ని సృష్టించుకుని పార్టీని నాశనం చేసే దిశగానే పనిచేస్తున్నాడన్నారు. ఎంపీ ఎన్నికలలో అభ్యర్థి నామా నాగేశ్వరరావును తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడని, డబ్బులు సైతం నిరుపయోగం చేశారని దీనికి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయి అన్నారు. రాములు నాయక్ ఇండిపెండెంట్గా గెలిచి

బిఆర్ఎస్ లో చేరిన ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలలో పార్టీ ఆదేశాలతో మదన్ లాల్ వ్యక్తులకే పదవులు, ప్రజా ప్రతినిధులుగా పోటీ చేసేందుకు టికెట్లు సైతం ఇచ్చారన్నారు. అయినా కావాలని సొంత పార్టీ వ్యక్తులపై తన అనుచరులతో విష ప్రచారం నిర్వహిస్తూ నిరంతరం మానసిక ఇబ్బందులు గురిచేస్తున్నాడన్నారు. ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికలలో సింగరేణి మండలంలో జరిగిన పరిణామాలపై నామ నాగేశ్వరరావు ఆఫీసులోనే చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఇలాంటి పద్ధతితోనే ప్రజలు ఓడించారని ఇదేవిధంగా ఉంటే పార్టీ సైతం పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకొని అందర్నీ కలుపుకొని పార్టీ అభివృద్ధి దిశగా పనిచేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, మాజీ సర్పంచులు మాలోత్ కిషోర్, ఆంగోత్ మత్రు, బానోత్ కుమార్, ఉద్యమకారుడు జూపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల కోసం పోరాడిన వ్యక్తిని గెలిపించండి

ఇల్లందు, మే 19, ప్రజాజ్యోతి:
కాకతీయ యూనివర్సిటీలో వైస్ ఛాన్సర్ చేసిన అవినీతి అక్రమాలపై తాను రాజీలేని పోరాటం చేశానని, పట్టభద్రులు గుర్తించి ఈనెల 27న

జరిగనున్న ఖమ్మం -వరంగల్ -నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థి బక్క జడ్సన్ కోరారు. ఆదివారం ఆయన ఇల్లందులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలపై ఎన్నో పోరాటాలు చేస్తూ నిరుద్యోగుల సమస్యల పట్ల అనేక కార్యక్రమాలను నిరసనలకు చేస్తూ ప్రభుత్వ కుంభకోణాలపై రెండు పండలకు పైగా కేసులు నమోదు చేయించి ఎన్నో ఫిర్యాదులు చేసి ప్రజాస్వామ్య యుతంగా ప్రశ్నించే గొంతుకగా పోరాడానని గుర్తు చేశారు. కాకతీయ యూనివర్సిటీ అనేది రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఒక తలమాణికంలా ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీలో కేయు విసి అవినీతి అక్రమాలపై యూనివర్సిటీలో పలు విభాగాలలో జరిగిన అక్రమాలపై

రాష్ట్ర గవర్నర్ కు, వివిధ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేస్తే నాటి నుండి పట్టించుకోకుండా ఈ ఎన్నికలలో కేవలం ప్రభుత్వం ఒక నాటకీయంగా కేయూ పీసీపై చర్యలకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆదేశాలు జారీ చేయడం విద్యావంతులు, యువకులు, గ్రాడ్యుయేట్స్ అందరూ గమనించాలని కోరారు. ఇలాంటి అన్యాయాలను అరికట్టాలంటే నాలాంటి ప్రశ్నించే గొంతుక మండలిలో గ్రాడ్యుయేట్స్ తరఫున ఉండడానికి అందరి సహాయ సహకారాలు అవసరమని పేర్కొన్నారు. పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ

భద్రాచలం, 19 మే, ప్రజాజ్యోతి:
సమస్త మానవాళి కోసం తన జీవితాంతం పనిచేసిన పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి అని భద్రాచలం సిపిఐ ఎం నియోజవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారంనాడు భద్రాచలం పట్టణంలోని బండారు

చంద్రరావు భవనంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభకి మచ్చ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీని స్థాపించిన యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. ప్రజాసేవకి కుటుంబాలు అవరోధంగా నిలిచే అవకాశం ఉందని పిల్లలను కూడా కనకుండా తన జీవితాన్ని పార్టీకి అంకితం చేసిన మహా నేత సుందరయ్య అని అభిప్రాయపడ్డారు. రాజకీయంగా వస్తున్న ఆటుపోటులను తట్టుకొని పార్టీని నిలబెట్టటమే సుందరయ్య కి ఇచ్చే నిజమైన నివాళి అని రోజురోజుకీ పెరిగిపోతున్న కార్పొరేటీకరణ ప్రభావం కొంతమంది నాయకులపై పడి పార్టీని వీడిన కమ్యూనిస్టు పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని ప్రజా పోరాటాలకు పదులు పెట్టి పార్టీని పునర్మించుకుంటామని మచ్చ ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నీటి అవకాశాలను కావలసిన ప్రాజెక్టులను పుచ్చలపల్లి సుందరయ్య రూపొందించారని ఆ విషయాన్ని అసెంబ్లీ వేదికగా వైయస్ రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారని శరత్ బాబు గుర్తు చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య వంటి మహనీయుడు నిర్మించిన పార్టీలో పనిచేయటం కార్యకర్తలకు గొప్ప అవకాశం అని అమరవీరుల స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించగా కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి నకిరేకంటి నాగరాజు కుంజా శ్రీనివాసరావు చుక్క మాధవరావు డేగల మాధవరావు రామకృష్ణ దాడిశెట్టి సతీష్ బాబు కనక శ్రీ నాగలక్ష్మి నారాయణ మురళీకృష్ణ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చేతల్లో చూపిస్తా...!

-మాటలు చెప్పడం నాకు తెలీదు
-మీ ఇంటి పెద్ద కొడుకుగా ఉండి...
మీ కష్ట సుఖాలను పంచుకుంటా..!
- రాజకీయ పార్టీలకతీతంగా లబ్ధి చేకూరుస్తా
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే నా లక్ష్యం
- ప్రజల చెంతకే.. మీ శీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి
- ఖమ్మం రూరల్ మండలంలో విస్తృత పర్యటన

ఖమ్మం రూరల్ మే 19 ప్రజా జ్యోతి.
ప్రతి ఇంటి పెద్ద కొడుకుగా తాను ఉంటానని.. మాటలు చెప్పడం కాదని.. అభివృద్ధి అంటే ఏంటో చేతల్లో చేసి చూపుతానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి, పల్లెగూడెం, పోలేపల్లి, గోళ్ళపాడు, తీర్థాల , మద్దివారి గూడెం, పోలిశెట్టి గూడెం తదితర గ్రామాల్లో మీ చెంతకే శీనన్న కార్యక్రమం పేరుతో పర్యటించారు. తొలుత రెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి దేవాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో పర్యటించారు.
మంత్రి దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన సమస్యల్లో కొన్ని..
లి రెడ్డిపల్లి..: గుట్టపై ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి.
లి కొత్తగా కరెంట్ స్తంభాలు వేయాలి.
లి కాలనీలో సీసీ రోడ్లు పోయాలి.
- పల్లెగూడెం: బుడగ జంగాలకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలి.
- డ్రెయినేజీ సమస్య లేకుండా చూడాలి.
- పోలేపల్లి, గోళ్లపాడు..: వీధుల్లో సీసీ రోడ్లు పోయాలి.
- పక్కా ఇల్లు లేని వారికి.. ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలి.
నేనెప్పుడూ ప్రజలతోనే ఉంటా..
తాను ప్రజల మనిషినని.. ఎప్పుడూ జనంతోనే మమేకమవుతూ ఉంటానని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. వరుసగా అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు రావడం వల్ల అన్ని గ్రామాల పర్యటన చేపట్టడం ఆలస్యమైందని అన్నారు. కోడ్ ముగిశాక పల్లెల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. అర్హులందరికీ

సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని తెలిపారు. పార్టీలకతీతంగా పేదలకు లబ్ధి కలిగేలా చూస్తామని అన్నారు. ప్రజల దీవెనలతోనే పాలేరు ఎమ్మెల్యే గా గెలిచానని, రాష్ట్ర మంత్రి అయ్యానని అన్నారు. శీనన్నా అని పిలిస్తే నేనున్నా అంటూ.. అండగా నిలుస్తానని అభయమిచ్చారు. తన దృష్టికి తీసుకువచ్చిన ప్రజా సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కల్లెం వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, రామ్మూర్తి నాయక్, శ్రీనివాస రావు, భుజంగ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కూర్మా రావు, మద్ది కిషోర్ రెడ్డి, విజయ్ రెడ్డి, సురేష్ నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల.

కారేపల్లి, మే19, ప్రజా జ్యోతి :
వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఆదివారం సింగరేణి మండల పార్టీ కార్యాలయంలో విలేకరులతో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మండలంలో సుమారు 1343 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని వీరందరూ తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపించాలన్నారు. నేడు ప్రధానంగా సమాజంలో ఉన్న నిరుద్యోగ సమస్యలు శాసనమండలిలో

వినిపించేందుకు తీన్మార్ మల్లన్న గెలుపు అనివార్యమన్నారు. వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాలతో ఇప్పటికే మండల వ్యాప్తంగా పట్టభద్రులను కలిసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, బృందాల వారీగా పట్టభద్రుల ఓట్లను రాబట్టేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు సురేందర్ మనియార్, భానోత్ హిరాలాల్, అడ్డగోడ ఐలయ్య, కడియాల సుధాకర్, తాజుద్దీన్, ధారావత్ వినోద్ నాయక్, పోలగాని శ్రీనివాసరావు, మేదరి టోనీ, గుగులోతు బీముడు, పాటి నరసయ్య, సట్టు వీరభద్రం, చాంద్ పాషా, గుగులోతు పద్మ, షేక్ షఫీ, ఎండి యాకూబ్ అలీ, గుగులోత్ మంగ్యా నాయక్, మజీద్ పాషా, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి

ఎర్రుపాలెం, మే19, ప్రజాజ్యోతి :
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు కామ్రేడ్ స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి. నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. తెలంగాణ ప్రజల పోరాటం దాని పాఠాలు,

విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడు. మండల కేంద్రమైన ఎర్రుపాలెంలో కామ్రేడ్ స్వర్గీయ రామిశెట్టి పుల్లయ్య భవనంలో సుందరయ్య చిత్ర పటానికి సిపిఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పార్టీ నాయకుల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిధిలోని భీమవరం గ్రామంలో గల సిపిఎం పార్టీ కార్యాలయంలో సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్ష నాయకునిగా శాసన సభ్యునిగా చట్ట సభలలో ప్రజా సమస్యల పట్ల లోతైన చర్చ జరిపి చట్ట సభలను వర్గ పోరాటాలకు ఏ రీతిగా ఉపయోగించు కోవాలో చూపిన నాయకులు సుందరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సగుర్తి సంజీవరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, దూదిగం బసవయ్య, శ్యామలరావు,సుబ్బారెడ్డి,గొల్ల పూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు,తదితరులు పాల్గొన్నారు.

సోమ్లా నాయక్‌కు మంత్రి తుమ్మల పరామర్శ

ఖమ్మం ప్రతినిధి మే 19 ప్రజాజ్యోతి.
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు బాణోతు సోమ్లా నాయక్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. సోమ్లా నాయక్ శనివారం అనారోగ్యం నికి గురై ఆయన హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హుటాహుటిన ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు.

తుమ్మల నాగేశ్వరరావు వైద్యులతో మాట్లాడి సోమ్లా నాయక్ ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మెరుగైన వైద్య సేవలు అందించాలని తుమ్మల నాగేశ్వరరావు వైద్యులకు సూచించారు. మేము అండగా ఉంటామని సోమ్లా నాయక్ కుటుంబసభ్యులకు భరోసానిచ్చారు.

గొప్ప వాగ్గేయ కారుడు తాళ్లపాక అన్నమాచార్యులు

పోలీస్ హౌసింగ్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా

హైదరాబాద్, మే 19 (ప్రజా జ్యోతి) : శ్రీశ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు గొప్ప వాగ్గేయ కారుడని సుమారు 30 వేల కీర్తనలు ఆలపించాడని, వెంకటేశ్వర స్వామితో మాట్లాడిన మహనీయుడు అన్నమాచార్యులు అని పోలీస్ హౌసింగ్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా తెలిపారు. ఈ

మేరకు ఆదివారం రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అన్నమాచార్యులు 616వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీశ్రీశ్రీ అన్నమయ్య నృత్యహేళ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బుల్లితెర నటులు నరేష్ ను మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దామోదర్ గుప్తా మాట్లాడుతూ అన్నమాచార్య 616వ జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం ఎంతో అభినందనీయమని అన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ ఏబీసీ ఫౌండేషన్ చైర్మన్ రమణారావును అభినందించారు. అతిథుల చేతుల మీదగా అభినవ నర్తకి, గాన శిఖరం, నాట్య కౌస్తుభ అవార్డులను నాట్య గురువులకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో లయన్ లలితా రావు, ప్రముఖ నృత్య గురువు డాక్టర్ పసుమర్తి శేషుబాబు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, సినీ నటుడు అనిల్ ఆనంద్, మా అసోసియేషన్ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ పద్మిని తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణ రంగానికి గడ్డుకాలం

ప్రభుత్వం తీరుతో కోలుకోని నిర్మాణరంగం

సామాన్యులకు దూరంగా ప్రభుత్వ నిర్ణయాలు

న్యూఢిల్లీ,మే19: కేంద్రం జిఎస్టీపై తీసుకుంటున్న కఠిన చర్యల కారణంగా నిర్మాణరంగం పూర్తిగా సంక్షోభంలో పడింది. సామాన్యులు అసలు ఇల్లు కొనాలన్న ఆలోచనలో లేరు. ప్రభుత్వాలు కట్టించే ఇంటి కోసం ఎదురు చూస్తున్నారు.

తెలంగాణలో కెసిఆర్ హయాంలో డబుల్ ఇళ్లకు డిమాండ్ పెరిగింది. నిర్మాణరంగానికి అత్యంత కీలకమైన సిమెంటు, స్టీల్, పెయింట్లను మాత్రం విలాస వస్తువుల జాబితాలో ఉంచడం వల్ల నిర్మాణ రంగం కుదేలయ్యింది. సామాన్యులు ఇంటిని కట్టుకునే అవకాశం లేకుండా చేశారు. అలాగే ఇప్పుడు తెలంగాణలో భూములు ధరలు పెంచడం, రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు కూడా మరింత భారం కాబోతున్నది. ధరాఘాతం కారణంగా కొనుగోలు శక్తి నశించింది. అందువల్ల పేదలు తమకు కూడా ఓ ఇల్లు కావాలసి సర్కార్ వైపు చూస్తున్నారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లకోసం ఆశపడుతున్నారు. సొంత జాగా ఉన్న వారికి ఐదులక్షల సాయం ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి దానిని పెంచుతారేమో అన్న ఆశలో ప్రజలు ఉన్నారు. ఎపిలోనూ జగనన్న కాలనీలతో హడావిడి జరిగింది. గృహనిర్మాణ రంగానికి పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇస్తే తప్ప సామాన్యుల ఇంటికల నెరవేరదని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. సిమెంట్, స్టీలు, గృహసంబంధ వస్తువులపై జిఎస్టీ 18 శాతం జిఎస్టీ కారణంగా వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. హైదరాబాద్ లాంటి నగరంలో కోటి లేనిదే ఓ డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ రావడం లేదు. పేదలు, మధ్యతరగతి వారికి గృహ నిర్మాణం భారం అయ్యిందన్న ఆందోళనలను జిఎస్టీ మండలి పక్కన పెట్టింది. పన్ను అధికమయితే నల్లబజారు బెడద కూడా పెరుగుతుందని వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. భవన నిర్మాణ రంగ వస్తువులపై తలకు మించిన పన్ను వేయడం వల్ల దాని భారం నేరుగా ప్రజలపై పడుతుంది. ఇల్లు కొనుక్కోవాలన్న తపనలో ఉన్న వారికి మరింత భారం అవుతోంది. పన్ను చెల్లింపు విధానాన్ని మరింత సరళతరం చేయాలని, జీఎస్టీ నెట్‌వర్క్‌లో ఉన్న ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నా పట్టించుకోకుండా పెడ ధోరణిలోనే ముందుకు సాగడం కారణంగా విపరీత పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. పెట్రోలు, డీజిల్, సహజవాయువు, విమాన ఇంధనం, ముడి చమురును కూడా జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ప్రజలతో పాటు పార్టీలు కూడా కోరుతున్నారు. పెట్రోలియం ఉత్పత్తులను, ఆల్కహాల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేక విధానం ఉండాలని అభిప్రాయడుతున్నారు. ప్రస్తుతం ప్రతి నెలా మూడు రకాల రిటర్నులు సమర్పించే బదులు, మూడు నెలలకు ఒకసారి సమర్పిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. అయితే గృహనిర్మాణం పై పన్నులు తగ్గించకపోవడం సరికాదు. దీనిపై తక్షణం పునరాలోచన చేయాలి. దీనిపై ఆదాయాన్ని ఆశించడంతో గృహనిర్మాణ రంగం కుదేలు అవుతోంది. ఇకపోతే చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై భారం మోపకూడదని, అసంఘటిత రంగాన్ని తొక్కిపెట్టకూడదని పలువురు పేర్కొంటున్నారు. నిర్మాణరంగంతో పాటు, అనుబంధ రంగాల్లో 5శాతం పన్ను మాత్రమే ఉంటే సామాన్యులకు మేలుకలుగుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే ఇప్పటికైనా ఇలాంటి వస్తువులపై పన్ను భారం తగ్గించకుంటే దేశంలో గృహనిర్మాణ రంగం కేవంల పెద్దలకు మాత్రమే ప్రత్యేకమని చెప్పుకోవాల్సి వస్తుంది. జీఎస్టీ మండలి చేసిన సిఫార్సులు మన పౌరులకు మరింత మేలు చేస్తాయన్న వాదననుంచి కేంద్రం బయట పడాలి. జీఎస్టీని బలోపేతం చేస్తాయి. కేంద్రం అహంకారాన్ని విడిచిపెట్టి తప్పు దిద్దుకోవాలని, దేశ ప్రజలు చెబుతున్న విషయాన్ని వినాలి. ప్రభుత్వం చిన్న మధ్య తరహా వ్యాపారాల వెన్ను విరిచిందని, లక్షలాది ఉద్యోగాలను పోగొట్టిందని తాజా గణాంకాలు చెబుతున్నాయి. సర్వమంత్రం అయిన జిఎస్టీ ఓ రకంగా ప్రజల నిత్య జీవితాల్లో చీకట్లు నింపుతోందని ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

ఆలోచింపజేసే సందేశాత్మక చిత్రం వెన్నెల

రవీంద్రభారతిలో ప్రివ్యూ వేడుక

హైదరాబాద్

సమాజానికి, యువతరానికి మంచి సందేశం ఇచ్చే మైక్రో చిత్రమని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కార్యదర్శి మామిడాల హరికృష్ణ అన్నారు. రవీంద్రభారతిలో మైక్రో ఫిల్మ్ వెన్నెల ఎ ట్రూ స్టోరీ ప్రివ్యూ జరిగింది. ఈ వేడుకలో మామిడి హరికృష్ణతో పాటు, యూత్ ఫర్ యాంటీకరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, ఫిల్మ్ హీరో విజయ్ శంకర్, సీనియర్ యాక్టర్ సంధ్య జనక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మామిడి హరికృష్ణ మాట్లాడుతూ ఇది మంచి మెసెజ్ ఇచ్చే అందమైన ప్రేమకథా చిత్రం అందరూ ఆదరించాలన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ శివ నాగరాజ్ ఎప్పుడు కొత్తగా ఆలోచిస్తూ కొత్తగా లఘు చిత్రాలను తీస్తున్నారు. సినిమారంగంలో ఉన్నత స్థాయికి వెళ్లాలని అన్నారు. సీనియర్ యాక్టర్ సంధ్య జనక్ మాట్లాడుతూ సినిమా అందరూ ఆలోచించే విధంగా ఉందన్నారు. హీరో విజయ్ శంకర్ మాట్లాడుతూ ఒక మంచి స్టోరీ ఇప్పటి యువతకు మంచి మెసెజ్ ఇచ్చే సినిమా అన్నారు. డైరెక్టర్ శివనాగరాజు మాట్లాడుతూ ఈ మైక్రో ఫిల్మ్ తొందర్లో ఫిక్సల్ ఆర్ట్స్ యూట్యూబ్ ఛానల్ లో రిలీజ్ అవుతుంది. ఒక మంచి సందేశాత్మక చిత్రం అందరు చూసి మీ అభిప్రాయాన్ని తెలియ చేయండి అన్నారు. ఈ కార్యక్రమంలో

వెన్నెల టీం సభ్యులు యాక్టర్ శ్రీఅనూష, ఎడిటర్ కేతన్ కంచర్ల, లిరిక్ రైటర్ శ్రీనాథ్ మహేంద్ర, డిజిటల్ ప్రమోటర్ త్రినాథ్ రెడ్డి, కేశవ హాజరయ్యారు. డిజిటల్ పార్టనర్స్ గా తెలుగు హంట్ ఛానల్ వ్యవహరిస్తుంది.

హనుమాన్ నగర్ రోడ్డు పనులు ప్రారంభించాలని స్థానికుల ఆందోళన

మౌలాలి, మే 19, (ప్రజా జ్యోతి):

మౌలాలి డివిజన్ పరిధిలోని హను మాన్ నగర్ మెయిన్ రోడ్డు నిర్మాణ పనులను వెంట నే ప్రారంభించాలని కోరు తూ

ఆదివారం హనుమా న్ నగర్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడు తూ..చిన్నపాటి వర్షం వస్తేనే రోడ్డు అంతా నీళ్లు నిండి పోయి చెరువును తలపిస్తోందన్నారు. దీం తో స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింద ని వాపోయారు. హను మాన్ నగర్ అంటేనే పేద,మధ్య తరగతి ప్రజ లు అత్యధికంగా నివసిం చే పెద్ద స్లమ్ ఏరియా అన్నారు. హనుమాన్ నగర్ నుంచి ఆర్టీసీ కాలనీ వరకూ, అలాగే ఆర్టీసీ కాలనీ నుంచి షఫీ నగర్, తిరుమల నగర్ వరకూ గత ఏడాది రోడ్డు పనుల కు శంకుస్థాపన చేసి వెళ్ళారని తెలిపారు. ఎమ్మెల్యే, కార్పొరేటర్ వచ్చి పోటీలు పడి కొబ్బరి కాయలు కొట్టిన వెంటనే కాంట్రాక్టర్,ఈ రోడ్డును తవ్వి పోసి అర్ధాంతరంగా వదలి

వేశాడని తెలిపారు. రోడ్డు వేయకుండా అలాగే వద లి వేయడంతో కాలనీ వాసులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కరువైం దని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆర్టీసీ బస్సు సౌకర్యం కరువైందని, తమ కాలనీ నుంచి ఒక కిలోమీటర్ దూరం నడిచి వెళితే గాని, ఆర్టీసీ బస్సు దొరకని పరిస్థితి నెల కొం దని ఆవేదన వ్యక్తం చేశా రు. రోడ్డు వేయక పోవడం తో ఆటో వాళ్ళు కూడా కాలనీ లోపలికి రావట్లేద ని వాపోయారు. కేవలం ఎన్నికలప్పుడు ఓట్ల కోసం నాయకులు తమ వద్దకు వస్తుంటారు తప్పి తే, కాలనీ సమస్యలు ఎవ్వరూ పట్టించుకోవ ట్లేదని వారు వాపోయా రు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కాలనీలో రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారం భించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో హను మాన్ నగర్ వెల్ఫేర్ అసో సియేషన్ సెక్రటరీ రాజు, సురేష్, న్యూ ఫోరమ్ ఫర్ బెటర్ మల్కాజిగిరి ఆర్గ నైజింగ్ సెక్రటరీ వేణు, సతీష్, మధు, గణేష్, శ్రావణ్ , క్రాంతి, బాలాజీ, నరేష్ తదితరులు పాల్గొ న్నారు

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

– సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలి

– సిఐటియు డిమాండ్

భద్రాచలం, 19 మే ,ప్రజాజ్యోతి :

గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 18 వేల రూపాయల కనీస వేతనాన్ని అమలు చేయాలని, ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్%డ% వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బ్రహ్మచారి మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ కార్మికులు ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకు నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మద్దతునిచ్చి,తాము అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వం గత సమ్మె సందర్భంగా ప్రభుత్వ అధికారులు పంచాయతీ రాజ్ కమిషనర్ ఇచ్చిన హామీల అమలుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కొత్త ప్రభుత్వానికి ముఖ్యమంత్రి గారితో సహా మంత్రులు ఎమ్మెల్యేలకు పంచాయతీ సెక్రెటరీ మొదలుకొని పంచాయతీరాజ్ కమిషనర్ వరకు వినతి పత్రాలు అందజేశామని సిఐటియు పేర్కొన్నది. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది.

సమ్మె కాలపు ఒప్పందాల అమలు చేయడంతో పాటు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పంచాయతీలో ఆదాయాన్నగుణంగా కార్మికుల వేతనాలు పెంచేందుకు వెసులుబాటు ఉందని, అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని భద్రాచలం పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు డిమాండ్ చేసింది.

పంచాయతీ కార్మికులకు వేతనాల చెల్లింపు ప్రక్రియను రాష్ట్ర

ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని సిఐటియు పేర్కొన్నది. ఇప్పటివరకు పార్లమెంట్ ఎన్నికల్లో నిమగ్నమైన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు కార్మిక సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది. లేనియెడల పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నది. ఈ జనరల్ బాడీ సమావేశానికి తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు కాపుల రవికుమార్ అధ్యక్షత వహించగా సిఐటియు పట్టణ నాయకులు గడ్డం స్వామి పి సంతోష్ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు చెన్నకేశవులు అనసూర్య విజయ తదితరులు పాల్గొన్నారు.

వడ్లకు రూ.500ల బోనస్ ఇవ్వాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల రాష్ట్ర రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో విపలమైన ప్రభుత్వం%ొ% పండించిన వడ్లను సైతం సకాలంలో కొనుగోలు చేయకుండా తీవ్ర జాప్యం చేస్తుండటంతో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిద్రాహారాలు మాని పడిగాపులు కాస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదారు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావారణ శాఖ ముందస్తు సమాచారమిచ్చినప్పటికీ ప్రభుత్వం మాత్రం కల్లాల వద్ద వడ్ల కొనుగోలును వేగవంతం చేయకపోవడంతోపాటు కొనుగోలు కేంద్రాలవద్ద వడ్లు తడవకుండా కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దుర్మార్గం. దీంతో ప్రతిరోజు వానకు పదే పదే వడ్లు తడిసిపోవడం, తిరిగి వాటిని అరబెట్టేందుకు రైతులు తిండితిప్పలు మాని అష్ట కష్టాలు పడాల్సిన రావడం అత్యంత బాధాకరం. కొన్ని చోట్లు అన్ని ఇబ్బందులను అధిగమిస్తూ అన్నదాతలు వడ్లను ఆరబెట్టినప్పటికీ సకాలంలో వాటిని కొని, వారికి విముక్తి కలిగించే నాథుడే కరువయ్యారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఆదేశించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆదేశాలకు అనుగుణంగా జరుగుతున్న దాఖలాలే లేకపోవడం విచారకరం. తాలు, తరుగు, తేమ పేరుతో క్వింటాలుకు 5 నుండి 10 కిలోలు కోత పెడుతూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు. ఇచ్చిన హామి ప్రకారం కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా క్వింటాలుకు రూ.200 నుండి రూ.500 ల వరకు రైతులు నష్టపోతున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను గమనిస్తే, సీఎం ఆదేశాలు ప్రకటనలకే పరిమితమయ్యాయని తెలిసిపోయింది.. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్నా%ొ% కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం పేపర్ పై రాసిచ్చిన

హామీలను పట్టించుకున్న పాపాన పోలేదు. కాంగ్రెస్ గెలిచాక, కల్లాలకు రెండో పంట వచ్చినా%ొ% క్వింటాలుకు రూ.500ల బోనస్ హామీకి దిక్కు లేదు. బోనస్ ఇవ్వకపోగా సన్న వడ్లకే రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఇటీవల వార్తలు రావడం, దొడ్డు రకం వడ్లనే పండించిన అత్యధిక శాతం రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. దీనిపై రైతాంగానికి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో వడ్ల కొనుగోలు సగానికిపైగా పూర్తయినట్లు మా దృష్టికి వచ్చింది. కొనుగోలు చేసిన వడ్లకు సైతం సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు చేసిన అప్పులు తీర్చలేక ఇబ్బంది పడుతున్నారు. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న సమస్యల్ని దృష్టిలో పెట్టుకుని వడ్లు కొనుగోలు చేసిన వెంటనే డబ్బులు చెల్లించాలని కోరుతున్నాం. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలి. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లను కొనుగోలు చేసి కనీస మద్దతు ధర చెల్లించాలని, తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధరకు వడ్ల కోనుగోలు చేయాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. మరో ముఖ్యమైన అంశమేమిటంటే యాసంగిలో అకాల వర్షాలతో ప్రతిఏటా రైతులు నష్టపోతూనే ఉన్నా నష్ట పరిహారం అందించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమయ్యాయి. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో యాసంగి సీజన్ లో కురిసిన అకాల వర్షాలతో వరి, మొక్కజొన్న, మామిడి పంట నష్టం జరిగినా నేటికీ పరిహారం అందనేలేదు. ఒక్కో రైతు సగటున ఎకరానికి రూ.20 వేల పెట్టుబడి పెట్టారు. కౌలు రైతులపై అదనంగా మరో రూ.10 వేల భారం పడింది. వీరందరికీ కనీసం పంటల బీమా పథకాన్ని కూడా వర్తింపజేయడం లేదు. ప్రభుత్వ సాయం అందక, చేసిన అప్పులు తీరక జిల్లా రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉంది.

వారి దుస్థితిని సహృదయంతో అర్థం చేసుకుని యుద్ధ ప్రాతిపదికన నష్ట పరిహారం అందించాలని బీజేపీ పక్షాన కోరుతున్నాం. అట్లాగే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోగా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఒక్కో ఎకరాకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి సుమారు 6 నెలలైనా రైతు భరోసా కింద రైతుకు సాయం అందలేదు. రూ.2 లక్షల రుణమాఫీ కాలేదు. పండించిన పంటకు డబ్బులు రాక, ప్రభుత్వం నుండి సాయం అందక, చేసిన అప్పులు తీరక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. దీనికితోడు వానాకాలం సీజన్ ప్రారంభం కాబోతోంది. వ్యవసాయానికి పెట్టుబడి లేక, బ్యాంకుల నుండి కొత్త అప్పులు పుట్టక రైతులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారు. ఈ తరుణంలో రేపు(సోమవారం) జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడంతోపాటు వారికి ఉపశమనం కలిగేలా నిర్ణయాలు తీసుకుని యుద్ధ ప్రాతిపదికన వాటిని అమలు చేయాలి. ముఖ్యంగా రాబోయే నాలుగైదు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో కల్లాల వద్ద ఉన్న వడ్లను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేలా అధికారులకు ఆదేశాలిచ్చి రైతులను ఆదుకోవాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

నింగిలోకి మొదటి భారతీయ అంతరిక్ష యాత్రికుడు

మొదటిపేజీ తరువాయి..

రాబోయే సంవత్సరాల్లో %చీూూూ% సహకారంతో మానవులను చంద్రునిపైకి పంపాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా.. బ్లూ ఆరిజిన్ న్యూ షెపర్డ్ -25 మిషన్‌లోని ఆరుగురు సిబ్బందిలో భారతీయ సంతతికి చెందిన గోపీచంద్ తోటకూర ఉన్నారు. ఎన్ఎస్-25 మిషన్‌కు గోపీచంద్ సహా మొత్తం ఆరుగురిని ఎంపిక చేశారు. వెంచర్ క్యాపిలిస్ట్ మాసన్ ఏంజెల్, ఫ్రాన్స్ ఔత్సాహిక పారిశ్రామికవేత్త సిల్వైన్ చిరోన్, అమెరికా టెక్ వ్యాపారి కెన్నెత్ ఎల్ హెస్, సాహసయాత్రికుడు కరోల్ షాలర్, అమెరికా వైమానికదళ మాజీ కెప్టెన్ ఎడ్ డ్వైట్ ఎన్ఎస్-25లో ప్రయాణించనున్నారు. డ్వైట్ 1961లో అంతరిక్షయానానికి ఎంపికైన తొలి నల్లజాతి వ్యోమగామి. కానీ, వివిధ కారణాల వల్ల ఆయనకు రోదసీలోకి వెళ్లే అవకాశం మాత్రం రాలేదు.

జన్మించిన గోపీచంద్ తోటకూర అమెరికాలో ఆరోనాటికల్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. తర్వాత ఆయన కమర్షియల్ జెట్ పైలట్‌గా పని చేశారు. బుష్ ప్లేన్లు, ఏరోబాటిక్ ప్లేన్లు, సీప్లేన్లు, గ్లైడర్లు, హాట్ ఎయిర్ బెలూన్లకు కూడా పైలట్‌గా వ్యవహరించారు. అట్లాంటాలో ప్రిజెర్వ్ లైఫ్ కార్ప్ అనే ఒక వెల్‌నెస్ సెంటర్‌కు గోపీచంద్ సహ వ్యవస్థాపకుడిగా ఉన్నారు. కాగా, ఇంతకుముందు పలువురు భారతీయ మూలాలు ఉన్న వ్యక్తులు అంతరిక్షయానం చేసినప్పటికీ వారంతా అమెరికా పౌరులు. గోపీచంద్ మాత్రం ఇప్పటికీ భారతీయ పౌరుడే. ఆయన వద్ద భారత పాస్‌పోర్టే ఉంది. కాగా.. బ్లూ ఆరిజిన్ న్యూ షెపర్డ్ సెప్టెంబరు 2022లో రాకెట్ దుర్ఘటన అనంతరం రెండేళ్లకు తర్వాత మొదటి సారి ఆదివారం ఆకాశాన్ని తాకింది. న్యూ

షెపర్డ్ రాకెట్.. క్యాప్సూల్ వెస్ట్ టెక్సాస్‌లోని ఒక ప్రైవేట్ ర్యాంచ్‌లో బ్లూ ఆరిజిన్ సౌకర్యాల నుంచి ఉదయం 9:36 (స్థానిక సమయం) గంటలకు బయలుదేరినట్లు %జచీీ% నివేదించింది. %చీూ%-25 అని పిలువబడే మిషన్ ప్రత్యక్ష ప్రసారం బ్లూ ఆరిజిన్ వెబ్‌సైట్‌లో ఉదయం 8:12 గంటలకు (స్థానిక సమయం) ప్రారంభమైంది. ప్రయోగంలో భాగంగా గమ్యస్థానం చేరాక.. రాకెట్ సిబ్బంది క్యాప్సూల్ నుంచి విడిపోయింది. వాతావరణం యొక్క సరిహద్దును దాటి 105.7 కిలోమీటర్లకు చేరుకుంది. అందులోని క్యాప్సూల్, గమ్‌డ్రాప్ ఆకారపు పాడ్ సిబ్బందిని మోసుకుని భూమికి తీసుకొచ్చింది. వారంతా సురక్షితంగా వచ్చారు. వారు పారాచూట్ సాయంతో భూమినికి చేరుకున్నారు. అంతకు ముందు అంతరిక్షంలో గురుత్వాకర్షణ లేకపోవడాన్ని వాళ్లు గమనించారు. సిబ్బంది తమ సీటు బెల్ట్‌లను విప్పి కొన్ని నిమిషాల పాటు పాడ్ చుట్టూ తేలాలని చూశారు. అంతరిక్షంలో కొత్త అనుభూతిని పొందారు.

దేశంలో నేడు ఐదో దశ పోలింగ్..

మొదటిపేజీ తరువాయి..

వారిలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, స్మృతి ఇరానీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, చిరాగ్ పాశ్వాన్, రాజీవ్ ప్రతాప్ రూడీ, రోహిణి ఆచార్య,

ఒమర్ అబ్దుల్లా, పీయూష్ గోయల్ వంటి దిగ్గజాలు ఉన్నారు. ఇప్పటివరకు జరిగిన 4 దశల పోలింగ్ తో 379 లోక్ సభ స్థానాలకు పోలింగ్ పూర్తయింది. ఐదో దశతో మొత్తం 428 స్థానాలకు ఎన్నికలు పూర్తవుతాయి. కాగా.. ఐదో దశ లోక్‌సభ ఎన్నికల్లో ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాలకు సోమవారం పోలింగ్ జరగనుంది. ఈ నెల 25న ఆరో దశ, జూన్ 1న ఏడో విడత పోలింగ్ తో దేశంలో పోలింగ్ ప్రక్రియ ముగుస్తుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపడతారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967